ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

https://prajakalam.com
RNI No.TELTEL/2010/33275

# ప్రజా కలం

PRAJA KALAM Telugu Daily
తెలుగు దినపత్రిక

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
Classifieds
&
Public Notice
Advertising
5 Lines Rs.250 only
క్లాసిఫైడ్స్
సంప్రదించండి
9010972526

మంగళవారం | 05-03- 2024 | సంపుటి: 14 , సంచిక: 333, నిజామాబాద్ పేజీలు: 12, వెల: 3/- | ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆

Circulated to Hyderabad,Ranagareddy,Nizamabad, Warangal, Mulugu, Shadnagar, Yadadri, Nalgonda, karimnagar, khammam, Medak, Sangareddy, Siddipet, Medchal, Jagityal,Vemulawada



# ఝూట్.. లూట్..

## రెండు పార్టీలు ఒక్కటే: ప్రధాని మోదీ

- బీఆర్ఎస్ పోయి కాంగ్రెస్ వచ్చింది.. ఏ మార్పు రాలే
- కాళేశ్వరం అవినీతిపై విచారణ ఏదీ?
- కుటుంబ పార్టీలకు బీజేపీ చేస్తున్న అభివృద్ధి నచ్చదు
- హైదరాబాద్ మ్యూజియానికి రాంజీగోండు పేరు పెడ్తం
- ఆదివాసీలను గౌరవించే ప్రభుత్వం మాది
- ఆదిలాబాద్ సభలో ప్రధాని నరేంద్ర మోదీ

**ఆదిలాబాద్, మార్చి 4 (ప్రజాకలం ప్రతినిధి):** కుటుంబ పార్టీల్లో ఉండేది రెండేనని అవి ఝూట్( అబద్దాలు చెప్పడం), లూట్(దోచుకోవడం) అని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ రెండు ఒక్కటేనని చెప్పారు. ఇవాళ ఆదిలాబాద్‌లో బీజేపీ తలపెట్టిన విజయ సంకల్ప సభకు ముఖ్య అతిథిగా మోడీ హాజరయ్యారు. నా కుటుంబ సభ్యులందరికి నమస్కారం అంటూ మోడీ తెలుగులో ప్రసంగం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ.. బీఆర్ఎస్ సర్కారు పోయి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని, అది తప్ప ఏ మార్పూ రాలేదని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందన్న కాంగ్రెస్ సర్కారు ఇప్పుడేం చేస్తోందని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో మీరు తిన్నారు అంటే మీరు తిన్నారు అనుకుంటున్నారని అన్నారు. కాళేశ్వరం అవినీతిపై విచారణ జరిపిస్తామని ఎన్నికలకు ముందు చెప్పిన కాంగ్రెస్ పార్టీ ఇంత వరకూ ఆ పనిచేయలేదని అన్నారు. బీజేపీతోనే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి సాధ్యమన్నారు. కుటుంబ పార్టీలను నమ్ముకోవద్దని సూచించారు. బీజేపీ రాకముందు ఆదివాసీ మహిళ భారత రాష్ట్రపతి అవుతోందని ఎవరైనా ఊహించారా..? అని ప్రశ్నించారు. ఆదివాసీ మహిళను రాష్ట్రపతిని చేసిన ఘనత బీజేపీకే దక్కుతుందన్నారు. హైదరాబాద్ మ్యూజియానికి రాంజీగోండు పేరు పెట్టి గౌరవిస్తామని చెప్పారు.



తరువాయి 2వ పేజీలో...

## కేంద్రంతో మా ప్రభుత్వం వైరుధ్యం పెట్టుకోదు

### సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్ : ఆదిలాబాద్ లో పలు అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమానికి ధాని మోదీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, గవర్నర్ తమిళిసై సౌందర రాజన్, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రధాని మోదీని శాలువాతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సత్కరించారు. సీఎం రేవంత్ మాట్లాడుతూ భివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి, ప్రాజెక్టులను జాతికి అంకితం చేసేందుకు ఇక్కడికి వచ్చిన ప్రధాని మోదీకి అఖండ స్వాగతం పలుకుతున్నాం. విభజన హామీ మేరకు




ఎన్టీపీసీ నాలుగు వేల మెగావాట్లు ఉత్పత్తి చేయాల్సి ఉంటే.. గత ప్రభుత్వం ధోరణితో కేవలం 1600 మెగావాట్లు మాత్రమే ఉత్పత్తి జరుగుతోంది. మిగిలిన 2400 మెగావాట్ల ఉత్పత్తికి రాష్ట్ర

2లో

# నిరుద్యోగ యువతకు స్ఫూర్తి...భరోసా

- విధ్వంసమైన తెలంగాణ పునర్నిర్మాణానికి అంతా సహకరించాలి..
- బలిదానాలు చేసుకున్న వారి ఆకాంక్షలు నెరవేర్చుతున్నాం...
- 119 నియోజకవర్గాల్లో మోడల్ గురుకులాల ఏర్పాటుకు యోచన
- గత ప్రభుత్వం పేదలు బర్రెలు, గొర్రెలు కాసుకోవాలనుకుంటే మేం ఉద్యోగాలు ఇస్తున్నాం..
- 5,192 ఉద్యోగ నియామక పత్రాల అందజేతలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**హైదరాబాద్ మార్చి 04 ప్రజాకలం ప్రతినిధి :** ఉద్యోగ నియామక పత్రాలు అందించే కార్యక్రమం ప్రచారం కోసం కాదని, లక్షలాది మంది నిరుద్యోగులకు విశ్వాసం, నమ్మకం కల్పించడానికి చేపడుతున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమం నిరుద్యోగ యవతకు స్ఫూర్తిని ఇచ్చేందుకు, ఆత్మహత్యలు చేసుకుంటున్న నిరుద్యోగ యువకులకు ఒక భరోసా ఇచ్చేందుకు చేపడుతున్నామని ఆయన పునరుద్ఘాటించారు. మా ప్రభుత్వం వచ్చింది.. మాకు ఉద్యోగాలు వస్తాయనే నమ్మకం నిరుద్యోగులకు కల్పించడానికి నియామక పత్రాలు అందజేసే కార్యక్రమం చేపడుతున్నామన్నారు. నూతనంగా నియమితులైన 543 డిగ్రీ కాలేజీ లెక్చరర్లు, 1,463 జూనియర్ కళాశాలల లెక్చరర్లు, 2,632 టీజీటీ ఉపాధ్యాయులు, 479 మంది కానిస్టేబుల్స్, 75 మంది వైద్య సిబ్బందికి హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఎల్‌బీ స్టేడియం చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోతుందని, ఇదే ఎల్బీ స్టేడియంలో 2004లో నాడు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసి రైతులకు ఉచిత కరెంటు, రైతులపై ఉన్న అక్రమ కేసులు, విద్యుత్ బకాయిలు రద్దు చేస్తూ మొదటి సంతకం చేసి మన ప్రాంతంలో రైతును రాజును చేసేందుకు పునాది వేసిందని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. 2023, డిసెంబరు 7 తేదీన కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, అగ్ర నాయకులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ సమక్షంలో మరోసారి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం బాధ్యతలు స్వీకరించిందని, అభయ హస్తం పేరిట ఆరు గ్యారెంటీల అమలుకు తాను సంతకం చేశానని ముఖ్యమంత్రి తెలిపారు. మూడు నెలల కాలంలోనే ఈ స్టేడియంలోనే 30 వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించే సంతకాలు పెట్టామన్నారు. తెలంగాణ ఉద్యమంలో యువత ముందుండి పోరాడిందని, కొందరు ఆత్మబలిదానాలు చేసుకొని అమరులై తెలంగాణ సాధించారని, తమ ఆత్మ బలిదానాలతో తమ భవిష్యత్ తరాలకు ఉద్యోగాలు వస్తాయని అమరులు నమ్మారని ముఖ్యమంత్రి అన్నారు. ఆ బలిదానాలతో సాధించిన తెలంగాణలో నాటి ప్రభుత్వం అమరుల స్ఫూర్తికి అనుగుణంగా పని చేయాల్సింది పోయి, వాళ్ల లాభార్జన, వారి ధనదాహం తీర్చుకోవడానికే పని చేశారని విమర్శించారు. ఫాంహౌస్ మత్తులో ఉండిన గత పాలకులు లక్షలాది యువకుల ఆకాంక్షలను నెరవేర్చడంలో విఫలమయ్యారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామాల్లో తల్లిదండ్రులు రూపాయి రూపాయి కూడబెట్టి, ఉపాధిహామీ పనులకు వెళ్లి తమ బిడ్డలను అశోక్ నగర్‌లోనో, దిల్‌సుఖ్ నగర్‌లోనో కోచింగ్ సెంటర్లకు పంపితే గత ప్రభుత్వ హయాంలో ఎప్పుడు నోటిఫికేషన్ వస్తుందో తెలియదని, ప్రశ్నాపత్రాలు జిరాక్స్ సెంటర్లలో దొరికేవని, ప్రశ్నాపత్రాల దిద్దడం సరిగా ఉండేది కాదన్నారు. దీంతో విసిగిపోయిన నిరుద్యోగ యువత ముందుకు వచ్చి తండ్రి, కొడుకు, అల్లుడు, కుమార్తెల ఉద్యోగాలు ఊడగొట్టడంతోనే తాము అధికారంలోకి వచ్చామని, తెలంగాణ ఉద్యమ ఆకాంక్షల మేరకు నియామకాలు చేపడుతున్నామని ముఖ్యమంత్రి తెలిపారు.

**నేను ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకున్నా....**

విద్యపై పెట్టే ఖర్చు ఖర్చు కాదని, భవిష్యత్ తరాల నిర్మాణానికి ఉపయోగపడే ఇంధనమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ప్రస్తుత నియమితులైన ఉపాధ్యాయులు

తరువాయి 2వ పేజీలో...

## మేడారం హుండీల లెక్కింపు..

## ఐదు రోజుల్లో 11 కోట్ల 25 లక్షల 70 వేలు

**హనుమకొండ మార్చి 04 ప్రజాకలం ప్రతినిది** మేడారం జాతర హుండీల లెక్కింపు ఐదో రోజు పూర్తియింది. సోమవారం (మార్చి 4) ఐదో రోజు లెక్కింపు లో భాగంగా 76 హుండీలను లెక్కించారు అధికారులు. ఐదోరోజు 9లక్షల 67 వేల ఆదాయం వచ్చింది. నగదును బ్యాంకులో డిపాజిట్ చేశారు దేవాదాయ శాఖ అధికారులు. మేడారం జాతరలో రికార్డు స్థాయిలో భక్తుల నుంచి కానుకల రూపంలో ఆదాయం వచ్చింది. ఇప్పటివరకు జరిగిన లెక్కింపులో 11 కోట్ల 25 లక్షల 70 వేల ఆదాయం వచ్చింది. మేడారం మహాజాతర హుండీల లెక్కింపు చివరి దశకు చేరుకుంది. మహాజాతర కోసం ఏర్పాటు చేసిన 540 హుండీల్లో ఇప్పటివరకు 481 హుండీలు లెక్కించారు. లెక్కించేందుకు మరో 59 హుండీలు మాత్రమే ఉన్నాయి. మరో రెండు రోజుల్లో హుండీల లెక్కింపు పూర్తి కానుందని అధికారులు చెప్పారు.

- తుది దశకు చేరుకున్న మేడారం హుండీల లెక్కింపు
- ఐదో రోజు కరెన్సీ కానుకలు రూ. 9లక్షల 67వేలు
- సోమవారం 76 హుండీలను లెక్కించిన అధికారులు
- మొత్తం హుండీలు 540.. ఇప్పటివరకు లెక్కించినవి 480



## లోక్ సభ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ మనుగడే

# ప్రశ్నార్థకం




- తెలుగు రాష్ట్రాల రాజకీయాలపై ప్రశాంత్ కిషోర్ సంచలన వ్యాఖ్యలు
- రాష్ట్రంలో ప్రత్యామ్నాయంగా బీజేపీ బలపడుతోంది
- ఆంధ్రాలో వైసీపీ ఓటమి ఖాయం - జగన్.. కేసీఆర్ ను ఫాలో అవుతున్రు
- ది న్యూ ఇండియన్ ఎక్స్ ప్రెస్ 'హైదరాబాద్ డైలాగ్స్'డిబేట్ లో స్ట్రాటజిస్ట్ పీకే

**హైదరాబాద్, మార్చి 4 (ప్రజాకలం ప్రతినిధి):** పొలిటికల్ స్ట్రాటజిస్ట్ ప్రశాంత్ కిషోర్ తెలంగాణ రాజకీయాలపై సంచలన వ్యాఖ్యలు చేశారు. లోక్ సభ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ ఉనికి కోల్పోతుందని చెప్పారు. తెలంగాణలో బీజేపీ బలపడుతుందని చెప్పారు. తెలంగాణలో బీఆర్ఎస్ ఉనికి లేకుండా పోయే పరిస్థితి వస్తుందని పదే పదే చెప్పడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ది న్యూ ఇండియా ఎక్స్ ప్రెస్ ఆంగ్ల దినపత్రిక నిర్వహించిన 'హైదరాబాద్ డైలాగ్స్'డిబేట్ లో పీకే కీలక విషయాలను షేర్ చేసుకున్నారు. తానే బీఆర్ఎస్ కార్యకర్తను అయ్యి ఉంటే.. పార్టీ ప్రస్తుత పరిస్థితిపై కచ్చితంగా ఆందోళన చెందేవాడినన్నారు. బీజేపీ పుంజుకుంటే బీఆర్ఎస్ ఉనికే ప్రమాదంలో పడిపోతుందని.. ఇప్పుడు అదే జరుగుతోందని అన్నారు. లోక్ సభ ఎన్నికల

2లో

# ఝూట్.. లూట్..

మొదటి పేజీ తరువాయి...

**అబ్ కీ బార్.. చార్ సౌ పార్**

ఈ సారి బీజేపీ నాలుగు వందలకు పైగా సీట్లు సాధిస్తుందని ప్రధాని చెప్పారు. దేశమంతా మోదీ గ్యారెంటీలపైనే చర్చ జరుగుతోందని అన్నారు. 'మీరంతా నా వాళ్లని, నేను మీ వాణ్ణి, మీ ప్రేమను కోరుకుంటున్న వాణ్ణి'అని ప్రధాని అన్నారు. సభలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి, ఎంపి సోయం బాపురావు, ఎమ్మెల్యే పాయల్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

**తెలంగాణ అభివృద్ధికి కేంద్ర సర్కార్ పూర్తిగా సహకరిస్తుంది: ప్రధాని మోదీ**

తెలంగాణ అభివృద్ధికి కేంద్రంలోని బీజేపీ సర్కార్ పూర్తిగా సహకరిస్తుందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఆదిలాబాద్‌లో వర్చువల్ విధానంలో రూ.6 వేల కోట్ల ప్రాజెక్టుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేసిన ఆయన.. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మాట్లాడారు."రాష్ట్రాభివృద్ధికి సీఎం రేవంత్‌కు సంపూర్ణంగా సహకరిస్తాం. తెలంగాణలో గడిచిన పదేళ్లలో రూ.56 వేల కోట్లకుపైగా పనులు ప్రారంభించాం. అభివృద్ధిలో కొత్త అధ్యయనాన్ని లిఖించాం" అని అన్నారు. అంబారీ – ఆదిలాబాద్ – పింపాలకుట్టీ రైల్వే విద్యుద్దీకరణను జాతికి అంకితం చేశారు. మంచిర్యాల జిల్లా రామగుండంలోని ఎన్టీపీసీ రెండో థర్మల్ పవర్ యూనిట్‌ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, గవర్నర్ తమిళి సై, సీఎం రేవంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# కేంద్రంతో మా ప్రభుత్వం వైరుధ్యం పెట్టుకోదు

మొదటి పేజీ తరువాయి...

ప్రభుత్వం తరపున అన్ని అనుమతులు ఇస్తామని అన్నారు. ఈ ప్రాజెక్టుతో తెలంగాణ ప్రాంతంలో వెలుగులు నిండనున్నాయి. రాజకీయాలు ఎన్నికల సమయంలోనే.. అభివృద్ధి విషయంలో కాదు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఘర్షణ వాతావరణం మంచిది కాదు.. సహృద్భావ వాతావరణం ఉండాలి. అందుకే రాష్ట్ర అభివృద్ధి విషయంలో ఎలాంటి భేషజాలు లేకుండా ప్రధాని, కేంద్ర మంత్రులను కలిసాం. స్కై వేల ఏర్పాటు, టెక్స్ టైల్స్ ఏర్పాటు విషయంలో ప్రధాని సానుకూలంగా స్పనందించినందుకు కృతజ్ఞతలని అన్నారు. రాజ్యాంగబద్ధ పదవుల్లో ఉన్నవారి పట్ల మా ప్రభుత్వం గౌరవప్రదంగా వ్యవహరిస్తుంది. హైదరాబాద్ మెట్రో, మూసీ నదీ పరివాహక అభివృద్ధికి సహకరించాలని ప్రధానిని కోరుతున్నా. సెమీ కండక్టర్ ఇండస్ట్రీ ఏర్పాటుకు కేంద్రం సహకరించాలి విజ్ఞప్తి చేస్తున్నా. కేంద్ర ప్రభుత్వంతో మా ప్రభుత్వం వైరుధ్యం పెట్టుకోదు. కేంద్ర రాష్ట్రాల మధ్య సత్సంబంధాలు కొనసాగలన్నదే మా విధానం. రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర సహకారం ఉండాలని ప్రధానిని కోరుతున్నానని అన్నారు.

# నిరుద్యోగ యువతకు స్ఫూర్తి...భరోసా

మొదటి పేజీ తరువాయి...

తెలంగాణకు అఖిల భారత స్థాయి అధికారులైన ఐఏఎస్, ఐపీఎస్, ఐఆర్ ఎస్‌లను, డాక్టర్లు, ఇంజినీర్లను తయారు చేసే బాధ్యతను చేపట్టబోతున్నారని, సర్పంచులు మొదలు ప్రధానమంత్రి వరకు తయారు చేసే బాధ్యత వారిపైనే ఉందన్నారు. తాను కూడా ప్రభుత్వ పాఠశాలల్లోనే చదువుకున్నానని, ఈ రోజు రాష్ట్ర ముఖ్యమంత్రి అయ్యానంటే నాడు ప్రభుత్వ పాఠశాలలో అందించిన విద్యనే కారణమన్నారు. తాను గుంటూరులోనో, గుడివాడలోనో చదువుకోలేదని, గుంటూరులోనో, గుంటూరు మరెక్కడో చదువుకున్న కొందరు తనకు ఇంగ్లిష్ రాదని అవహేళన చేస్తున్నారని ఆయన విమర్శించారు. చైనా, జపాన్, జర్మనీలో వారికి ఇంగ్లిష్ రాదని, కానీ ప్రపంచంతోనే పోటీపడే అభివృద్ధి, ఉత్పత్తులను ఆయా దేశాలు అందిస్తున్నాయని గుర్తు చేశారు. ఇంగ్లిష్ అనేది ఓ భాష, ప్రపంచంలో ఉద్యోగం, ఉపాధి కల్పనకు ఉపయోగపడుతుందని, తమ రోజుల్లో నాడు ఉన్న అవకాశాలను పట్టి అక్కడ నేర్పిన చదువులు నేర్చుకున్నామన్నారు. నేడు ప్రపంచంలో ఉద్యోగ అవకాశాలు వచ్చే ఇంగ్లిషును ఉపాధ్యాయులు నేర్పాలని, మీ దగ్గర చదువుకునే పిల్లలకు ఇంగ్లిష్ రాదని అవహేళన చేసే పరిస్థితి రావద్దని ఆయన సూచించారు. పిల్లలకు మంచి భాషను, భావాన్ని దేశభక్తిని నేర్పాలని, వారే వారే రేపటి పాలకులు అవుతారన్నారు. రాష్ట్రంలో గురుకుల పాఠశాలలు ఇచ్చామని గత పాలకులు చెబుతున్నారని, వాటిలో ఎక్కడైనా మౌలిక వసతులు కల్పించారా అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. అందుకే మోడల్ గురుకుల పాఠశాల తీసుకురావాలని కొడంగల్ నియోజకవర్గంలో రూ.25 ఎకరాల్లో రూ.150 కోట్లతో ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ గురుకులాన్ని ఏర్పాటు చేస్తున్నామని, 119 శాసనసభ నియోజకవర్గాల్లో అవకాశం ఉన్న చోట ఈ నమూనా క్యాంపస్‌లు ఏర్పాటు చేయాలని భావిస్తున్నామని ఆయన తెలిపారు. పేద విద్యార్థులందరికి విద్యను అందించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన చేస్తోందన్నారు. ప్రతి కిలోమీటర్‌కు సింగిల్ టీచర్ పాఠశాల, ప్రతి మూడు కిలోమీటర్లకు ప్రాథమిక పాఠశాల, ప్రతి అయిదు కిలోమీటర్లకు ప్రాథమికొన్నత పాఠశాల, ప్రతి పది కిలోమీటర్లకు ఒక హైస్కూల్, ప్రతి మండల కేంద్రంలో జూనియర్ కాలేజీ, ప్రతి నియోజకవర్గంలో డిగ్రీ కళాశాల, ప్రతి రెవెన్యూ డివిజన్‌లో ఇంజినీరింగ్ కళాశాల, ప్రతి జిల్లాలో మెడికల్ కళాశాల ఉండాలనే విద్యా విధానం ప్రకారం 2004 నుంచి 2014 వరకు నాటి కాంగ్రెస్ ప్రభుత్వం పని చేసిందని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. గత పదేళ్లలో గత ప్రభుత్వం ఒక్క డీఎస్సీ మాత్రమే వేసిందని, 2004 నుంచి 2014 వరకు కాంగ్రెస్ ప్రభుత్వం నాలుగు డీఎస్సీలు వేసి లక్ష ఉపాధ్యాయ నియామకాలు చేపట్టి పేద పిల్లలకు విద్యను అందించిందని ముఖ్యమంత్రి అన్నారు.

గత ప్రభుత్వం రేషనలైజేషన్ పేరిట 6 వేల పాఠశాలలను మూతవేసి దళితులు, గిరిజనులు, వెనుకబడి న ప్రాంతాల్లోని పిల్లలకు విద్యను దూరం చేసి బర్రెలు కాసుకునే వారు బర్రెలు కాసుకోవాలె, గొర్రెలు పెంచుకునే వారు గొర్రెలు కాసుకోవాలె, చేపలు పట్టుకునే వారు చేపలు పట్టుకోవాలె అనే పథకాలు తీసుకొచ్చిందని ముఖ్యమంత్రి మండిపడ్డారు. మన తాతలు, తండ్రులు గొర్రెలు కాస్తే, బర్రెలు కాస్తే, చెప్పులు కుడితే మన పిల్లలు అవే పనులు చేయాలా అని ఆయన ప్రశ్నించారు. ఈ ప్రభుత్వంలో వారు భాగస్వాములు కావద్దా..? వారు గొర్రెలు, బర్రెలు కాసుకోవాలా అని ప్రశ్నించారు. గత ముఖ్యమంత్రి మనవడు పెంచుకున్న కుక్క చనిపోతే వెటర్నరీ డాక్టర్‌పై కేసు పెట్టి లోపల వేశారని, మరి ఉద్యోగాలు రాక వందలాది మంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటుంటే వారిని (నాటి పాలకులను) ఉరి వేయాలా వద్దా అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. వారి పెంపుడు కుక్కకున్న విలువ పేదల ప్రాణాలకు లేదా అన్నారు. ఫ్యూడల్ విధానం మారాలి... పేదవాడికి విద్య చేరాలి.. విద్య ఒక్కటే మన జీవితాల్లో వెలుగు నింపుతుందని, చదువుతోనే మనం ఏ స్థాయికైనా ఎదగవచ్చని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రేవంతన్న అంటే వెంటనే పలుకుతున్నానని, ప్రజలు ఇచ్చిన అవకాశంతో ఇక్కడ ఉండి మాట్లాడుతున్నానని, ఇది తన తాతలు ఇచ్చిన ఆస్తి కాదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. గతంలో మంత్రులు ఒక్కనాడైనా కలిసేవారా..? ఎప్పుడైనా మీరు ముఖ్యమంత్రిని చూశారా..? కలిశారా అని ఆయన ప్రశ్నించారు.

**లక్షలాది మందికి విశ్వాసం కల్పించేందుకే....**

ఉపాధ్యాయ వృత్తిని ఎన్నుకోవడం అంటే సామాజిక బాధ్యతను తీసుకోవడమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ కోసం బలిదానాలు చేసుకున్న వారి ఆకాంక్షలను నెరవేర్చాలన్నారు. ఈ ఉద్యోగ నియామక పత్రాలు ఎటువంటి పొరపాట్లు లేకుండా అందేందుకు అధికారులు అహర్నిశలు కృషి చేశారని ముఖ్యమంత్రి కొనియాడారు. కొత్తగా ఉద్యోగ నియామక పత్రాలు పొందే కుటుంబాల్లోని ఆనందం రాష్ట్రంలోని నాలుగు కోట్ల మంది ప్రజలు భాగస్వాములు అయ్యేలా ఎల్‌బీ స్టేడియంలో ఈ కార్యక్రమం చేపట్టామని ముఖ్యమంత్రి అన్నారు. ఈ కార్యక్రమం నిరుద్యోగ యవతకు స్ఫూర్తి కావాలని, ఆత్మహత్యలు చేసుకుంటున్న నిరుద్యోగ యువకులకు ఒక భరోసా ఇవ్వాలని, మా ప్రభుత్వం వచ్చింది.. మాకు ఉద్యోగాలు వస్తాయనే నమ్మకం నిరుద్యోగులకు కల్పించడానికి నియామక పత్రాలు అందజేసే కార్యక్రమం చేపడుతున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ప్రక్షాళన చేశామన్నారు. 563 గ్రూప్–1 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇచ్చామని, మెగా డీఎస్సీ ద్వారా 11,604 ఉపాధ్యాయ భర్తీలు చేపట్టబోతున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు.

లి ఆలోచన చేయండి.. ఆశీర్వదించండి..

రకరకాల వారు రకరకాల మాటాలు చెబుతున్నారని, అంతా ఆలోచన చేయాలని, ఈ ప్రభుత్వం మీకోసం ప్రయత్నం చేస్తుందా లేదా..? ఈ ప్రభుత్వం పేదల ఆలోచనలు పంచుకుంటుందా..? లేదా.? ప్రజలను కలుస్తుందా ? లేదా..? ప్రజల వద్దకే పరిపాలను తెచ్చామా ? లేదా..? గడీల్లో బందీ అయిన ప్రభుత్వాన్ని గడీలు బద్దలు కొట్టి గ్రామాల్లోకి తెచ్చామా..? లేదా అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఈ మూడు నెలలను పరిపాలనను అంచనా చేసి భవిష్యత్‌లో తీర్పు ఇవ్వాలని, రేపు జరగబోయే ఏ ఎన్నికలైనా, తమ పరిపాలన మీద, తమ నిర్ణయాల మీద, తాము చేస్తున్న నియామకాల మీదనే తీర్పు ఇవ్వాలని ఆయన కోరారు. అంతా ఆలోచన చేయాలని, ఇక్కడ విన్నది గ్రామాలకు వెళ్లి చర్చించాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. తమ ప్రభుత్వం, తన మంత్రివర్గ సహచరులు పేదలకు అండగా నిలబడాలనే ఆలోచనతో పని చేస్తున్నారని, ఇంకా చేయాలనే తపన తమకు ఉందని, అందరి ప్రోత్సాహం, పెద్దల ఆశీర్వాదం, యువ మిత్రుల సహకారం తమకు ఉండాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. రాబోయే 35 ఏళ్లలో ఈ దేశ సంపదను తీర్చిదిద్దే అవకాశం ఉపాధ్యాయుల చేతుల్లోనే ఉందని, ఒక మంచి సంపదను సృష్టించాలని కోరారు. ఇవాళ యువత చాలాచోట్ల డ్రగ్స్, గంజాయి, వ్యసనాల వైపు పోతోందని, విలువలతో కూడిన జీవితాన్ని ఎలా సాగించాలో విద్యాబుద్ధులతో పాటు సామాజిక బాధ్యతను ఉపాధ్యాయులే నేర్పాలని ముఖ్యమంత్రి సూచించారు. డ్రగ్స్ అనే మాట వినపడవద్దని, తెలంగాణ తులసీవనంలో గంజాయి మొక్కలు ఉండవద్దని వాటిని కూకటి వేళ్లతో పీకివేయాలని పోలీసులకు ఆదేశాలు ఇచ్చామని ముఖ్యమంత్రి అన్నారు. వ్యసనాలు, గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌పై పిల్లలకు ఉపాధ్యాయులు నేర్పించాలని ముఖ్యమంత్రి అన్నారు. 6,546 ఉద్యోగ నియామక పత్రాలు ఇవ్వాలనుకున్నామని, ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్‌తో కొన్ని నియామక పత్రాలు ఆగాయని, 5,192 ఉద్యోగ నియామకాలు చేపడుతున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. మిగతా వారికి కోడ్ పూర్తికాగానే వారి ఇళ్లకు నియామక పత్రాలు పంపుతామని ముఖ్యమంత్రి వెల్లడించారు. విధ్వంసమైన తెలంగాణ పునర్నిర్మాణంలో అందరి సహకారం ఉండాలని ముఖ్యమంత్రి అన్నారు.

## లోక్ సభ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ మనుగడే

# ప్రశ్నార్థకం




మొదటి పేజీ తరువాయి...

తర్వాత బీఆర్ఎస్ ఉనికి కష్టమేనంటూ స్టేట్ మెంట్ ఇచ్చారు. త్వరలో సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో.. తెలుగు రాష్ట్ర రాజకీయాలపై పీకే చేసిన కామెంట్లు పొలిటికల్ సర్కాల్స్ లో పెద్ద దుమారమే రేపుతున్నాయి. తెలంగాణ ఉద్యమం కోసం ఏర్పడి, పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ రాష్ట్రంలో ఉనికి లేకుండా పోయే పరిస్థితి వస్తుందని పీకే చెప్పడం ప్రకంపనలు సృష్టిస్తోంది. కాంగ్రెస్, బీజేపీ నేతలు కూడా.. లోక్ సభ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ కనుమరుగైపోతుందని పదే పదే ప్రస్తావించటం, ప్రస్తుతం పీకే కూడా అదే చెప్పడంతో గులాబీ శ్రేణుల్లో గుబులు రేపుతోంది.

**జగన్ కేసీఆర్ ను ఫాలో అవుతున్రు**

ఏపీలో వైసీపీ అధికారం కోల్పోతుందని పీకే చెప్పారు. ఆ పార్టీకి ఈ ఎన్నికల్లో ఘోర పరాభవం ఎదురుకానుందని అన్నారు. ఏపీ ప్రజలు ఉచిత పథకాల కన్నా అభివృద్ధికి పట్టం కడతారని పీకే జోస్యం చెప్పారు. బీఆర్ఎస్ అధినేత చంద్రశేఖర్ రావును, జగన్ ఫాలో అవుతున్నారని.. తెలంగాణలో కేసీఆర్ కి ఎదురైన పరాభవమే ఆంధ్రలో జగన్ కూ ఎదురవుతుందని చెప్పారు. ఉచిత పథకాల ద్వారా ప్రజలకు డబ్బు పంచి ఎన్నికల్లో గెలుస్తామనుకోవడం మూర్ఖత్వమని అన్నారు. ఈ ఎన్నికల్లో టీడీపీ–జనసేన కూటమి విజయం సాధించే అవకాశాలున్నాయన్నారు. గత ఎన్నికల్లో ప్రశాంత్ కిషోర్ వైయస్ఆర్సీపీ పార్టీ గెలుపు కోసం పనిచేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతంఆయన టీంఆబాధ్యతలనుంచి దూరంగా ఉంది. మరో కొన్ని రోజుల్లో ఎన్నిక లు జరగనుండగా జగన్‌పై ప్రశాంత్ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం చర్చనీయాంశంగా మారింది.

**కారు దిగుతున్రు..**

పీకే అంచనా.. పార్టీ పరిస్థితి ఇందుకు దగ్గరగా ఉందనే చర్చ కొనసాగుతోంది. పక్షం రోజుల వ్యవధిలో ముగ్గురు సిట్టింగ్ ఎంపీలు కారు దిగడమే ఇందుకు నిదర్శనమన్న విశ్లేషణలు కొనసాగుతున్నాయి. పెద్దపల్లి ఎంపీ వెంకటేశ్ నేతకాని కాంగ్రెస్ లో చేరగా..నాగర్ కర్నూల్, జహీరాబాద్ ఎంపీలు పోతుగంటి రాములు, బీబీ పాటిల్ కాషాయ కండువా కప్పుకొన్నారు. పాటిల్ బీజేపీలో చేరిన మరుసటి రోజే ఆయనకు అధినాయకత్వం బీజేపీ జహీరాబాద్ టికెట్ కేటాయించడం విశేషం. దీనికి తోడు చాలా మంది నేతలు బీజేపీతో టచ్ లోకి వెళ్తుండటం గమనార్హం. వరంగల్ జిల్లాకు చెందిన మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేశ్ కూడా, జానపద గాయకుడు మిట్టపల్లి సురేందర్ బీజేపీలో చేరనున్నారని తెలుస్తోంది. ఇంకా ఎవరెరూ ఆ పార్టీలో చేరతారనేది చర్చనీయాంశంగా మారింది.

# రైతుల వ్యతిరేక పార్టీ బిజెపి పార్టీని మోడీ ని గద్దిదింపండి

**- పేదల నివాస ప్రాంతాలకు ప్రత్యేక నిధులు కేటాయించాలి**
**- ఎంసిపిఐ యు రాష్ట్ర కమిటీ సభ్యురాలు వంగల రాగసుధ**




నర్సంపేట ప్రజాకలం ప్రతినిది : వినాశనకర విధానాలతో దేశీయ సంపదను కార్పొరేట్ శక్తుల కట్టబెడుతూ ఉత్పత్తిలో కీలకమైన రైతులపై ఉక్కు పాదాన్ని మోపుతూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం పాలు చేస్తున్నారని ఎంసిపిఐ(యు) రాష్ట్ర కమిటీ సభ్యులు వంగల రాగసుధ అన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ప్రజల్లో చైతన్యం తేవడానికి ఉద్యమాలను ఉదృతం చేయాలని పిలుపునిచ్చారు. సోమవారం భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ (ఐక్య) నర్సంపేట ముఖ్య కార్యకర్తల సమావేశం కామ్రేడ్ కుక్కల యాకయ్య అధ్యక్షతన స్థానిక నర్సంపేట ఓంకార్ భవన్ లో షామావేశం నిర్వహించారు. ఈ షామావేశం ముఖ్యఅతిథిగా విచ్చేసిన వంగల రాగసుధ మాట్లాడుతూ స్వదేశీ నినాదం పేరుతో అధికారంలోకి వచ్చిన బిజెపి మోడీ ప్రభుత్వం ఆచరణలో విదేశీ కార్పోరేట్ శక్తుల అనుకూల విధానాలతో దేశ సంపదను లూటీ చేస్తున్నదని ఈ క్రమంలో రైతు కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకువచ్చి ప్రశ్నించి పోరాడే హక్కులు లేకుండా నిర్బంధాన్ని ప్రయోగిస్తున్నదని చారిత్రాత్మక రైతు ఉద్యమానికి ఇచ్చిన హామీలను అమలు చేయకపోగా పోరాడే రైతులపై కాల్పులను జరిపి రైతు హత్యలకు పాల్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం పాలు చేసే విధంగా మత రాజ్యంగా మార్చేందుకు శతవిధాల ప్రయత్నిస్తున్నారని ఇలాంటి పరిస్థితుల్లో దేశ ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ప్రజా సమస్యల పరిష్కారంకై రాజకీయాలకతీతంగా ఉద్యమాలను నెలకొల్పాలని పిలుపునిచ్చారు. నర్సంపేట పట్టణం అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించి వెనుకబడిన వాడలను డెవలప్ చేయాలని గత ప్రభుత్వంలో మాదిరిగా మాటలకే పరిమితం కాకుండా ప్రత్యేక కేంద్రీకరణతో నర్సంపేట ప్రజల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేకపోతే ప్రజా పోరాటాలను ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో పార్టీ పట్టణ నాయకులు ఈర్ల రాజు పిట్టల యాకయ్య శామంతుల రతన్ కసుబాల సతీష్ బెజ్జంకి రాజేష్ గడ్డం కొమ్మలు శ్రీనివాస్ జ్యోతి ప్రభాకర్ ముత్తయ్య రాజు అయిలయ్య తదితరులు పాల్గొన్నారు.

# అదుపుతప్పిన ప్రైవేటు స్కూల్ బస్సు

**ప్రమాదం నుండి బయటపడ్డ విద్యార్థులు - అదుపు తప్పి పక్కకు దూసుకెళ్లిన ప్రైవేటు పాఠశాల బస్సు...**

**విద్యార్థులకు తప్పిన పెను ప్రమాదం... - పిల్లల ఫీజులు వసూళ్ల మీద ఉన్న శ్రద్ధ పిల్లల ప్రాణాల మీద శ్రద్ధ పెట్టరు స్కూల్ యజమానులు..**

చెన్నారావుపేట మండలం ప్రజాకలం ప్రతినిది : స్కూలు పిల్లలు చదువు ముగించుకుని తిరిగి స్కూల్ బస్సులో ఇంటికి వెళ్ళే క్రమంలో బస్ స్టీరింగ్ రాడ్ విరగడంతో ప్రైవేటు పాఠశాల బస్సు అదుపు తప్పి పక్కకు దూసుకు వెళ్లిన సంఘటన మండలంలోని జల్లి గ్రామ శివారులో సోమవారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం... మండలంలోని తిమ్మరాయిని పహాడ్ గ్రామంలోని సెయింట్ థెరిస్సా పాఠశాలకు చెందిన బస్సు డ్రైవర్ కిరణ్ 57 మంది విద్యార్థులను ఎక్కించుకొని జల్లి గ్రామానికి వస్తున్నాడు. జల్లి గ్రామం వద్దకు రాగానే బస్సు స్టీరింగ్ రాడ్ విరిగి పక్కకు దూసుకుపోయింది. బస్సులో ప్రయాణిస్తున్న విద్యార్థులకు ఎలాంటి ప్రమాదం జరగలేదు. విషయాన్ని తెలుసుకున్న చెన్నారావుపేట ఎస్ఐ గూడ అరుణ్ కుమార్ సంఘటన స్థలానికి వెళ్లి ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు. అలాగే పూర్తిస్థాయిలో విచారిస్తున్నామని ఆయన తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి ప్రమాదం చోటు చేసుకోకపోవడంతో తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకున్నారు.



# పాకిస్థాన్ అనుకూల నినాదాల కేసు.. ముగ్గురి అరెస్టు

బెంగళూరు: కర్ణాటక విధాన సౌధ వద్ద కొందరు పాకిస్థాన్ అనుకూల నినాదాలు చేయడం కలకలం రేపిన విషయం తెలిసిందే. ఈ వ్యవహారంలో ముగ్గురిని అరెస్టు చేసినట్లు పోలీసులు వెల్లడించారు. ఫోరెన్సిక్ నివేదిక ఆధారంగా ఈ చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. రాజ్యసభ ఎంపీగా నాసిర్ హుస్సేన్ విజయం సాధించిన అనంతరం ఆయన అనుచరులు 'పాకిస్థాన్ జిందాబాద్' అంటూ నినాదాలు చేశారని వచ్చిన ఫిర్యాదుపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ముగ్గురు నిందితుల్లో ఒకరు బెంగళూరులోని ఆర్‌టీ నగర్‌కు చెందిన వ్యక్తి కాగా.. మరొకరు హవేరి జిల్లా, మూడో వ్యక్తి దిల్లీకి చెందినవాడిగా పోలీసులు గుర్తించారు. వీరిలో హవేరికి చెందిన వ్యక్తి.. మిర్చీ వ్యాపారి అని సమాచారం. అయితే, ఫోరెన్సిక్ నివేదికను ప్రైవేటు వ్యక్తి రూపొందించడం, అది బహిర్గతం కావడం ఇప్పుడు వివాదాస్పదంగా మారింది. దీనిపై రాష్ట్ర హోంమంత్రి జి.పరమేశ్వర్ స్పందిస్తూ.. ఎవరి అనుమతితో దాన్ని బహిర్గతం చేశారనే విషయంపై ఆరా తీస్తామన్నారు. సంబంధిత నినాదాలు చేసినవారిని తక్షణమే అరెస్టు చేయాలని అంతకుముందు విపక్ష భాజపా పట్టుబట్టింది.

## టిజిటి ఇంగ్లీష్ కి ఎంపికైన
# మధిర నివాసి బాజోజు శృతి

మధిర మార్చి 4 ( ప్రజా కలం న్యూస్) మధిర నివాసి బాజోజు జ్ఞానేశ్వర చారి



స్కూల్ అసిస్టెంట్ బయో సైన్స్ జడ్పిహెచ్ఎస్ కలకోట, సతీమణి శ్రీమతి బాజోజు శృతి ఇటీవల జరిగిన నియామక పరీక్షల్లో నెగ్గి టి.జి.టి ఇంగ్లీషు ఉపాధ్యాయినిగా ఎంపికైంది. శృతి డిగ్రీ చదువుతూ ఉన్నప్పుడే వివాహమైనప్పటికీ భర్త జ్ఞానేశ్వర చారి,తండ్రి చిలకమర్రి రామకృష్ణ ఆర్.ఎం.యస్ ఉద్యోగి, ప్రోత్సాహం మేరకు ఎం.ఎ. ఇంగ్లీష్,బి.ఎడ్,టెట్ లలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ప్రభుత్వ ఉద్యోగానికి ఎంపికయింది.వీరికి ఇద్దరు పిల్లలు కౌటిల్య,అద్వైత.ఒక ప్రక్క కుటుంబాన్ని,పిల్లల్ని సంరక్షిస్తూ ప్రభుత్వ ఉద్యోగానికి ఎంపిక కావడం పట్ల మధిర ఎంఈఓ.వై.ప్రభాకర్ రావు,ఉపాధ్యాయులు బూసా.కోటేశ్వర రావు,సిహెచ్. వి.రవి,ఎండి.రఫీ మరియు ఇతర ఉపాధ్యాయులు,స్నేహితులు శుభాకాంక్షలు తెలియజేశారు.అంతేకాకుండా జూనియర్ కాలేజీ లెక్చరర్ పరీక్షలకు హాజరై ఫలితాల కోసం ఎదురుచూస్తుంది

## ఖమ్మం ఎంపీ అభ్యర్థిగా నామ నాగేశ్వరావు
## నియామకం పట్ల హర్షం వ్యక్తం చేసిన పగిడిపల్లి వినోద్

మధిర మార్చి 4( ప్రజా కలం న్యూస్ ) తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి వర్యులు



టిఆర్ఎస్ పార్టీ అదినాయకులు కే సి ఆర్ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఖమ్మం ఎంపీ అభ్యర్థిగా టిఆర్ఎస్ పార్టీ తరుపున నామ నాగేశ్వరావు గారికి మరో సారి అవకాశం కల్పించి టికెట్ కేటాయించిన టిఆర్ఎస్ పార్టీ అధినేత కే సి ఆర్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసిన భారత జాగృతి మధిర నియోజకవర్గ నాయకులు పగిడిపల్లి వినోద్ . ఈ సందర్భంగా నామా గారికి ప్రత్యేక శుభాకాంక్షలు అభినందనలు తెలియజేసి రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక మెజారిటీ తో విజయం సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు

# సుబాబుల్ తోటకు నిప్పు

### సమాచారంతో స్పందించిన ఫైర్ సిబ్బంది
### నష్టం భారీగానే ఉంటుందని అంచనా

మధిర మర్చి4 (ప్రజాకలం న్యూస్ ) మధిర మండల పరిధిలోని దెందుకూరు గ్రామానికి చెందిన తీర్థాల సత్యనారాయణ వాసి రెడ్డి సీతాపతి, కొంగర రంగయ్య,



వాసిరెడ్డి శ్రీనివాస్ రావు అనే రైతులకు దిన సుమారు 20 ఎకరాల సుబాబులు తోట అగ్ని ప్రమాదానికి గురైంది అగ్ని ప్రమాద సమాచారాన్ని తెలుసుకున్న ఫైర్ అధికారులు వెంటనే స్పందించి ఫైర్ ఇంజన్ ద్వారా సంఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తీసుకొచ్చి మరింత నష్టం జరగకుండా నివారించారు తోటకు మంటలు ఎలా అంటుకున్నాయో అనే విషయం తెలియాల్సి ఉండగా మంటలకు పెద్ద ఎత్తున పంటకు నష్టం జరిగిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నుండి రైతులకు పంట నష్ట పరిహారాన్ని అందించి ఆదు కోవలసిందిగా బాధిత రైతులు కోరుతున్నారు

## గౌడ సోదరుల ఆత్మీయ సమ్మేళన
## కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



మెట్ పల్లి, మార్చి 4 (ప్రజాకలం ప్రతినిధి) : ఉమ్మడి కరీంనగర్ జిల్లా గౌడ సంఘం ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిర్వహించే గౌడ సోదరుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ సంబంధిత కార్యక్రమా వాల్ పోస్టర్లను సోమవారం పట్టణంలో ఆవిష్కరించారు. కరీంనగర్ లో జరిగే కార్యక్రమ పోస్టర్లను రాష్ట్ర గౌడ సంఘ నాయకులు పూదరి నర్సాగౌడ్ ఆధ్వర్యంలో గౌడ సోదరులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పూదరి నర్సగౌడ్ మాట్లాడుతూ మన కోరుట్ల నియోజకవర్గంలోని మెట్ పల్లి, కోరుట్ల పట్టణ మండల ప్రతి గౌడ కుల బాంధవులు కరీంనగర్ లో జరిగే మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కు సన్మానం అలాగే మన గౌడ సోదరుల ఆత్మీయ సమ్మెల కార్యక్రమానికి హాజరుకావాలని గౌడ కుల బాంధవులకు విజ్ఞప్తి చేస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌడ సంఘ నాయకులు పూదరి నర్సాగౌడ్, పడాల నారాయణ గౌడ్, చెర్లపల్లి చిన్న అంజగౌడ్, జోగినపల్లి రాజేశ్వర్, కుంట నారాయణ, పుల్ల చిన్నయ్య గౌడ్, దేవదాసు, సత్యనారాయణ గౌడ్, ఉత్కం వెంకట్ గౌడ్, నారాయణ గౌడ్, చెర్లపల్లి ఆనంద గౌడ్, ఉత్కం వెంకటేశ్వర్లు తదితర గౌడ నాయకులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన సేవ కేంద్రాలు ఏర్పాటు

మెట్ పల్లి, మార్చి 4 (ప్రజాకలం ప్రతినిధి) : రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం సోమవారం రోజు ప్రజాపాలన సేవా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని మున్సిపల్ కమిషనర్ టి మోహన్ తెలిపారు. మున్సిపల్ కమిషనర్ టి మోహన్ మాట్లాడుతూ ఆరవ వార్డు అంబేద్కర్ సంఘ భవనంలో, పదో వార్డ్ రెడ్ క్రాస్ బిల్డింగ్ లో ,15వ వార్డు మున్సిపల్ కార్యాలయంలో ప్రజా పాలన సేవ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్నవారు మీకు ప్రభుత్వం నుంచి వచ్చే లబ్ధి రానిచో ఏవైనా తప్పులు ఉన్నచో సరిదిద్దుకోగలరని తెలిపినారు ఈ కార్యక్రమంలో ఆర్ఐ అక్షయ్ ఇన్చార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ గుర్రం రత్నాకర్ నవీన్ ముజీబ్ తదితరులు పాల్గొన్నారు




## రాష్ట్ర ప్రజలకు ముందుగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ
# శుభాకాంక్షలు తెలిపిన మల్లు నందినివిక్రమార్క



మధిర మార్చి 4( ప్రజాకలం న్యూస్ ) : ఖమ్మం కృష్ణ పంక్షన్ హాల్ నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సత్య సంకల్ప సేవా సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డిప్యూటి సీఎం మల్లు భట్టి విక్రమార్క గారి సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు

### మల్లు నందినివిక్రమార్క ని ఘనంగా సన్మానించిన సత్య సంకల్ప సేవా సంస్థ సభ్యులు

నందినివిక్రమార్క గారిని శాలువా తో సన్మానించి మేమొంటో అందించిన సత్య సంకల్ప సేవా సంస్థ సభ్యులు ఈసందర్భంగా నందినివిక్రమార్క మాట్లాడుతూ ప్రతి ఇంట్లో మహిళలు లేనిది రోజు గడువుదు మహిళలను అమ్మ వారి రూపాలుగా భావించి గౌరవింపబడినప్పడే సమాజం బాగుంటుంది అని మహిళా శక్తి సామర్థ్యాలు తోనే ప్రపంచం ముందుకు వెళుతుందని తరాల నుండి మహిళలు తమ పై రుద్దబడిన అనేక ఆంక్షలు, వివక్షత,దోపిడీలకు వ్యతిరేఖంగా పోరాడుతూ,అవరోధాలను అధిగమిస్తూ రాజకీయ సామాజిక సాంస్కృతిక ఆర్థిక రంగాలలో సాధించిన విజయాలను ఉత్సహభరితంగా,స్ఫూర్తి దాయకంగా మననం చేసుకుంటూ సమానత్వ సాధనలో మరింత పురోగమించడానికి ప్రతి ఏటా మార్చ్ 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకుంటాము అని అంతర్జాతీయ మహిళా దినోత్సవం సంబరాల్లో పాల్గొనడం సంతోషకరం అని అన్నారు అనంతరం వివిధ రంగాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మహిళలకు మెమొంటోలు అందించారు ఈ కార్యక్రమంలో వివిధ హెూదాల్లో ఉన్న కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ప్రజాప్రతినిధులు అనుబంధ సంఘాలు నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

# నిరుద్యోగుల కోసం ప్రభుత్వ కోచింగ్ సెంటర్లు

### అంబేద్కర్నాలెడ్జ్ సెంటర్ల పేరిట సర్కారే నిర్వహిస్తుంది - 119 నియోజకవర్గాల్లోఏర్పాటు చేస్తాం
### భవన నిర్మాణాలకు నిధులు మంజూరు చేశాం - డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



మధిర మార్చి 4(ప్రజాకలం న్యూస్) : పోటీ పరీక్షలకు సిద్ధం కావడానిక నిరుద్యోగుల కోసం ప్రభుత్వమే కోచింగ్ సెంటర్లు నిర్వహిస్తుందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండల పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన ఆయన భీమవరంలో మాట్లాడారు. పేద, మధ్య తరగతి నిరుద్యోగ యువతీ యువకులు హైదరాబాద్ వచ్చి లక్షలు వెచ్చించి కోచింగ్తీసుకోలేరని, వారి కోసం రాష్ట్రంలోని119 నియోజకవర్గాల్లో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ నాలెడ్జ్ కేంద్రాలకు ఏర్పాటు చేస్తామని చెప్పారు ఈ సెంటర్ల భవన నిర్మాణాల కోసం నిధులు కూడా మంజూరు చేశామని కొద్ది రోజుల్లోనే శంకుస్థాపన చేయనున్నామని ప్రకటించారు. హైదరాబాద్ నడిబొడ్డున ఉన్న జ్యోతిరావు పూలే ప్రజాభవన్లో అద్భుతమైన స్టూడియో నిర్మించి నిష్ణాతులైన ఫ్యాకల్టీతో ఆన్ లైన్ కోచింగ్ ఇస్తామని చెప్పారు. కోచింగ్ కు సంబంధించి టైం టేబుల్ ముందుగానే ప్రకటించి దాని ప్రకారం క్లాసులు నిర్వహిస్తామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న ఉద్యోగాలన్నీ భర్తీ చేస్తామని మాట ఇచ్చినట్టుగానే మూడు నెలల్లో 25 వేల ఉద్యోగాలను భర్తీ చేశామని చెప్పారు.రాష్ట్ర ఆర్థిక ఇబ్బందులను అధిగమించి మార్చి ఒకటో తేదీన 6,50,262 మందికి వేతనాలిచ్చామన్నారు. 2019 ఆగస్టు నుంచి మొదలుపెడితే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడే వరకు ఏ ఉద్యోగికి ఒకటో తేదీన జీతాలు అందుకోలేదన్నారు. ఈఎంఐ చెల్లింపులు, ఇతర ఖర్చులకు డబ్బులు లేక ఆర్థిక ఇబ్బందులు పడకూడదన్న ఉద్దేశంతో ప్రభుత్వానికి కష్టమవుతున్నా ఒకటో తేదీనే వేతనాలు ఇస్తున్నామన్నారు. ఉద్యోగులు కూడా ప్రభుత్వ ఉద్దేశాన్ని అర్థం చేసుకొని సర్కారు ప్రవేశపెట్టిన పథకాలు ఆరు గ్యారెంటీల హామీల అమలులో బాధ్యతాయుతంగా పని చేయాలని కోరారు. మధిర నియోజకవర్గంలో మాట్లాడుతూ రాష్ట్రంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల భవనాల నిర్మాణాలకు ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. ఎస్సీ, ఎస్టీ ,బీసీ గురుకుల పాఠశాలలు ఒకే చోట నిర్మిస్తామన్నారు. కామన్ ప్లే గ్రౌండ్, ల్యాబ్స్ తదితర సౌకర్యాలు కల్పించడంతో పాటు మినీ ఎడ్యుకేషన్ హబ్బా డెవలప్ చేయబోతున్నామని వివరించారు

## వేయి స్తంభాల ఆలయంలో
# మహాశివరాత్రి పోస్టర్ ఆవిష్కరణ

### - భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తాం
### - వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

హనుమకొండ మార్చి 4 ప్రజాకలం ప్రతినిధి : హనుమకొండలోని చారిత్మాకమైన రుద్రేశ్వర వెయ్యి స్తంభాల దేవాలయంలో ఈనెల 8న మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఏర్పాటు చేసే కార్యక్రమాల పోస్టర్ ను వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఆలయ ప్రధాన అర్చకులు గంగు ఉపేందర్ శర్మ తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎంతో చారిత్రాత్మకమైన వేయి స్తంభాల దేవాలయంలోని రుద్వేశ్వర స్వామికి మహాశివరాత్రి రోజున భక్తులు దర్శించుకునేందుకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు ప్రభుత్వం తరఫున చేస్తామని అన్నారు. ఆలయ ప్రధాన అర్చకులు గంగు ఉపేందర్ శర్మ మాట్లాడుతూ మహాశివరాత్రి వేడుకలను అత్యంత వైభవంగా వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య నిర్వహిస్తామని తెలిపారు. మహాశివరాత్రి రోజు శివ కళ్యాణం, లింగోద్భావ కాలంన మహాన్యాసపూర్వక రుద్రాభిషేకం, శ్రీ రుద్రేశ్వరి రుద్రేశ్వర స్వామి వారి కళ్యాణం



కార్యక్రమాలు నిర్వహించడంతోపాటు భక్తులు స్వామివారిని దర్శించుకుని ఎలా ప్రత్యేక ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఈ మహా పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయ ఆవరణంలో సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. శివరాత్రి రోజున శివుని దర్శనం చేసుకొని శివుని అనుగ్రహానికి పాత్రులు కావాలని భక్తులను ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ ఏసీపీ కొత్త దేవేందర్ రెడ్డి, సిఐ సతీష్, కార్పొరేటర్ తోట వెంకన్న, ఆలయ ఈవో వెంకన్న, ధర్మకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మార్చి 6న జాబ్ మేళా నిర్వహణ

### - జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతిరావు

పెద్దపల్లి,మార్చి 04:(ప్రజా కలం ప్రతినిధి)జిల్లాలోని నిరుద్యోగ యువతీ,యువకులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలు కల్పించుటకు ఈ నెల 6న బుధవారం రోజున ఉదయం 11 గంటలకు పెద్దపల్లి బస్టాండ్ దగ్గర గల ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ (ఐ.టి. ఐ.)లో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతిరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.18 నుండి 35 సంవత్సరాల వయస్సు గల నిరుద్యోగ యువతీ,యువకులు హైదరాబాదులోని అపోలో ఫార్మసీలో ఫార్మసిస్ట్,ట్రైని ఫార్మాసిస్ట్,ఫార్మసీ ట్రైని,ఫార్మసీ అసిస్టెంట్,రిటైల్,ట్రైని అసోసియేట్,ప్రోడక్ట్ అడ్వైజర్ ఉద్యోగాల కొరకు డి-ఫార్మసీ,బి-ఫార్మసీ,ఎం-ఫార్మసీ,డిగ్రీ,బిబిఎం.,ఇంటర్,పదవ తరగతి అర్హతలు గల వారు సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలతో,పూర్తి సమాచారంతో జాబ్ మేళా కు హాజరు కావాలని,ఎంపిక కాబడిన వారికి నెలకు వేతనము ఉద్యోగ స్థాయిని బట్టి ఉంటుందని తెలిపారు.ఇతర వివరాలకు 8985336947, 9502642441,9885824326 ఫోన్ నంబర్ లలో సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి ఆ ప్రకటనలో తెలిపారు.

# మధిర శివాలయం వద్ద ఏర్పాట్లు పరిశీలన



మదిర మార్చి 4 (ప్రజా కలం న్యూస్ ) ఈనెల 8న జరగనున్న మహాశివరాత్రి సందర్భంగా మాజీ ఛైర్మెన్ పాటిబండ్ల సత్యంబాబు తో కలిసి ఏర్పాట్లను పరిశీలించిన మధిర సర్కిల్ ఇన్స్పెక్టర్ డి మధు టౌన్ ఎస్ఐ నారా బోయిన సంధ్య భక్తులు రాక సందర్భంగా అవసరమైన వసతులపై పలు చూసిన పోలీసు అధికారులు కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు నిడమానూరు వంశీకృష్ణ, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అద్దంకి రవికుమార్, మాగం ప్రసాద్, పట్టణ మైనార్టీ అధ్యక్షులు సోషల్ మీడియా కన్వీనర్ షేక్ జహంగీర్ రహీం బాహటం శ్రీనివాసరాజు వనజ తదితరులు

# విదేశాల్లో ఉన్నత విద్యను చదివే యువతకు సహకారం




మెట్ పల్లి, మార్చి 4 (ప్రజాకలం ప్రతినిధి) : ఉన్నత చదువుల కోసం విదేశాలకు వచ్చే విద్యార్థుల కోసం తమవంతు సహకారాన్ని అందిస్తామని ఈ ప్లానెట్ ఇంటర్నేషనల్ సంస్థ డైరెక్టర్ కట్కం రాజన్ కుమార్, ఈ ప్లానెట్ ఇంటర్నేషనల్ సంస్థ హెడ్ కట్కం నవీన్ కుమార్ లు అన్నారు. సోమవారం మెట్ పల్లి పట్టణంలో ఆర్యవైశ్య సంఘం మెట్ పల్లి, ఆస్ట్రేలియా నిర్వాహకుల ఆధ్వర్యంలో సమిట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అంశాలను వివరించారు. విదేశాల్లో చదువుల కోసం, ఉద్యోగుల కోసం వచ్చే విద్యార్థులకు, యువతకు తమ సంస్థ ద్వారా ఉచితంగా సలహాలు సూచనలు అందిస్తామని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కాగా కార్యక్రమం అనంతరం ఆర్యవైశ్య పట్టణ సంఘ అధ్యక్షుడు మైలారపు రాంబాబును నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శి మైలారపు లింబాద్రి, మెట్ పల్లి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మైలారపు రాంబాబు, మెట్ పల్లి ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షులు మహాజన్ నర్సింలు, నాయకులు దొంతుల రాజ్ కుమార్, కోట సుమన్, సీనియర్ సిటిజన్ అధ్యక్షులు మంత్రి అంజయ్య, ఊటూరి ప్రదీప్ దేవరశెట్టి మహేష్, కట్క%శీ% రాజేష్, కొత్త సుధీర్ తదితరులతో పాటు మెట్ పల్లి ఆర్యవైశ్య సంఘ ప్రముఖులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి

### - స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ
### - సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్న అదనపు కలెక్టర్ లు జే.అరుణశ్రీ, జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్



పెద్దపల్లి,మార్చి 04:(ప్రజా కలం ప్రతినిధి)ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ అన్నారు.సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ,అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ ప్రజల అర్జీలను స్వీకరించారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ మాట్లాడుతూ,ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యత నిచ్చి ప్రజలు ఇచ్చిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి సమస్యలను సకాలంలో పరిష్కరించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.ఎలిగేడు మండలం దూళికట్ట గ్రామ పంచాయతీ సర్పంచ్ జి.కావేరి మన ఊరు మన బడి కార్యక్రమం క్రింద చేపట్టిన పనులకు ఉన్న పెండింగ్ బిల్లులు ఎంబి రికార్డులు నమోదు చేసి త్వరగా చెల్లించేలా చర్యలు తీసుకోవాలని దరఖాస్తు చేసుకోగా,జిల్లా విద్యాశాఖ అధికారికి,నీటిపారుదల శాఖకు రాస్తూ వెంటనే ఎంబి రికార్డుల్లో నమోదు చేసి బిల్లులు రూపొందించాలని అదనపు కలెక్టర్ సూచించారు.రామగిరి మండలం చందనా పూర్ గ్రామ పంచాయతీకి చెందిన కే.ఓదేలు సింగరేణి కంపెనీ చందనాపూర్ లోని ఎస్.సి. కాలనీని ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ లిస్ట్ లో తనకు జరిగిన అన్యాయాన్ని సరిదిద్ది న్యాయం చేసి నష్టపరిహారాన్ని ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా మంథని రెవెన్యూ డివిజన్ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్ లు పెన్నుల పంపిణీ

కాల్వ శ్రీరాంపూర్,మార్చి04(ప్రజా కలం ప్రతినిధి) మండలంలోని మొట్లపల్లి గ్రామంలో పదవ తరగతి విద్యార్థిని,విద్యార్థులకు సోమవారం మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షుడు బొడ్డుపెల్లి సాయి కిరణ్ ఎగ్జామ్ ప్యాడ్స్,పెన్నులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి సాయి కిరణ్ మాట్లాడుతూ త్వరలో జరగబోయే పదవ తరగతి పరీక్షలకు విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రులకు టీచర్లకు పాఠశాలకు మంచిపేరుతీసుకురావాలన్నారు.బంగారు భవితకు పునాది అయినటువంటి పదవ తరగతి పరీక్షలు బాగా రాయాలని రాబోయే రోజుల్లో మీరు కూడా ఉన్నత స్థాయికి ఎదిగి అనేక సేవా కార్యక్రమాలు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



ప్రజాకలం
మంగళవారం, మార్చి 5, 2024

## సిక్కోలు సింగానికి షాక్ తప్పదా

ఉమ్మడి శ్రీకాకుళం జిల్లాలో ధర్మాన హవాకు ఎదురుండదు. విజయనగరం, విశాఖపట్నం, ఉభయగోదావరి జిల్లాల్లో ఆయనకు బోలెడుమంది అనుచరులు. శ్రీకాకుళం జిల్లాలో ఆయన సిఫార్సు చేసిన అభ్యర్థులే గెలుస్తుంటారు. కాదని సొంతంగా టికెట్ తెచ్చుకుంటే ఇప్పుడు మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు, స్పీకర్ తమ్మినేని సీతారాం మాదిరిగా కష్టాలు పడక తప్పదు. శ్రీకాకుళం జిల్లాలో ధర్మాన కేవలం ఒక ఎమ్మెల్యేగానే ప్రజల తరపున నిలబడి పక్క రాష్ట్రాలు, జిల్లాలు నుంచి వచ్చి ఇక్కడ భూకబ్జాలు చేస్తామంటే – సహించేదే లేదన్న మాట తాజాగా ధర్మాన నోట వచ్చేది కాదు. దివంగత నేత వైఎస్సార్ ఇలాకాలో కేబినేట్ మంత్రిగా కూడా చౌదరీలు, రెడ్డిలను ఎదుర్కొనే సత్తా ఉన్న నాయకుడు ధర్మాన అన్న సంగతి వేరేగా చెప్పనవసరంలేదు. జిల్లాని అభివృద్ధి చేసేందుకు వచ్చే వారిలో ఏ రాష్ట్రమైనా, జిల్లాయైనా ఆహ్వానించే సున్నితమైన మనస్తత్వం కలిగిన ధర్మాన కళింగ కోమట్ల చేరికల సమావేశంలో జిల్లాలో భూదందాలకు వచ్చే ఎవరినైనా అపగల శక్తి తనకే ఉందన్నారు. ఆ ప్రసంగాన్ని వక్రీకరించిన మీడియాతోపాటు విపక్షాలు, స్వపక్షాలు కూడా ధర్మాన మాటను మంత్రాంగం చేసి మట్టికరిపించేందుకు ప్లాన్ చేసినట్లు కనిపించాయి. ఆ క్రమంలో కళింగ కోమట్ల ఆస్తులను కబ్జాలు చేసేందుకు వచ్చిన వారు ఎంతటి బలశాలియైనా ధర్మాన ప్రసాదరావు అనే నాయకుడు అడ్డుకుంటాడని విడమరిచి చెప్పేందుకు ఏ కళింగ కోమటి నాయకుడు ఎందుకు నేటి వరకూ ముందుకు వచ్చి మీడియా కూతలు, రాతలను ఖండించలేకపోయాయో ధర్మాన వెంట తిరిగే కోవర్టులకే తెలుసు. ఇటువంటి శ్రీకాకుళం అసెంబ్లీ నియోజకవర్గం తాజా రాజకీయాల్లో 2019 సార్వత్రిక ఎన్నికల కంటే కళింగ కోమట్ల వాపును 2024లో బలుపుగా చూపిస్తున్న వైనం రాజకీయ విశ్లేషకులను సైతం ఆశ్చర్యపరు స్తోంది. అతితక్కువ ప్రభావితమైన కళింగ కోమట్ల ఓటు బ్యాంకుతో బాహు'బలి'గా మారిన కళింగ కోమట్లతో నెరిపే రాజకీయాలు ధర్మాన చతురతకే మచ్చె మటలు పట్టించేలా మారడానికి ఆయన వెనుకనే ఉండే కోవర్టు కోమట్ల వ్యవహారశైలి ఎన్నికల నేపథ్యంలో అత్యుత్సాహంతో అటుకెక్కి కూర్చోనడం పరిపాటే. కానీ, మరీ ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వడంతో శ్రీకాకుళం వైసీపీ జయాపజయాలను తామే నిర్దేశించగలమన్న ధీమాకు ధర్మాన ఎందుకు చెక్ చెప్పకుండా తన రాజదండనకు పనిచెప్పకుండా వ్యవహ రిస్తున్నారో అంతుచిక్కని ప్రశ్న. గెలుపు ఓటములు ధర్మానను కుంగదీసే పరిణామాలు కావన్నవి జగమెరిగిన సత్యం. అంతటి దృఢమైన నాయకత్వాన్ని కళింగకోమట్లు పరోక్షంగా శాసించేందుకు ఎన్నికల వేళ రచించే వ్యూహం బెడిసికొట్టకతప్పదన్న సంగతి బహిరంగ రహస్యమే. ఇదిలా ఉంటే, ఉమ్మడి శ్రీకాకుళం జిల్లాలో పది అసెంబ్లీ స్థానాల్లో ధర్మాన ఎన్నికల ప్రచార రథ చక్రాలు కదిలితేఅక్కడ అభ్యర్థులను ఆయన సూచించినవారికిఅది నం బి. ఫారాలు ఇవ్వగలిగితే విజయం వైపు పయనం సాగేదన్న సంగతులు రాజకీయ విశ్లేషకులు చాలా బలంగా వివ రిస్తున్నారు. అయితే, జగన్రెడ్డి సర్వేలు–ఆయన ఏకస్వామ్య విధానంతో 2024 సార్వత్రిక ఎన్నికల అభ్యర్థుల చిట్టాలో చివరివరకు అపజయాలు చవిచూడాల్సిందే మరి. అంతటి అపజయాల అభ్యర్థుల రాజకీయ భవిష్యత్తుకు బొత్స సత్యనారాయణ, చిన్న శ్రీను వంటి పక్క జిల్లా నాయకులు భరోసా అంటూ జగన్రెడ్డి చెప్పే మాటల్లో చేతలు ఏ మేరకు ఉంటాయన్నది ఇప్పటికే అర్థమైపోయింది. నియోజకవర్గాల్లో వైసీపీలో రాజుకుంటున్న కుంపట్లు ఎగిసిపడే మంటల్లా మారినా ఇంకా సర్దుబాటు చేస్తామని, సాధ్యమైనంతవరకూ విభేధాలకు వకల్తాలు పుచ్చుకున్న బొత్స గత కొంతకాలంగా బోర్లపడి లేస్తున్నారు. అలాగే, చిన్న శ్రీను పార్టీలోని లుకలుకలన్నీ సర్దుబాటు చేస్తానంటూ ఇటీవల పాత పట్నంలో చేపట్టిన సమావేశంలో అసమ్మతి సంగతి నేను చూసుకుంటానంటూ వైసీపీ ఉత్తరాంధ్ర రీజనల్ కోర్టినేటర్ మజ్జి శ్రీనివాస్ (చిన్న శ్రీను) చెప్పడం, అందుకు మద్దతుగా జిల్లా వైసీపీ అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్ ఇటువంటి చిన్నపాటి అసమ్మతి – కుమ్ములాటలు సీఎం జగన్ దృష్టికి వెళ్ళలేదని, వెళ్ళిన మరుక్షణం ఉపేక్షిం చరంటూ చేసే హెచ్చరికలను ద్వితీయశ్రేణినాయకులు ఏ మాత్రం పట్టించుకునే పాపానికి పోలేదు. భయపెడితే భయపడే రాజకీయాలు సిక్కోల్ కార్యకర్తల రక్తంలో ఉండదన్నది అంతకు ముందే చాలా నియోజకవర్గాల తగాదాల్లో రుజువైపోయింది. అందుకు తార్కాణమే పలాస అసెంబ్లీ స్థానంలోమంత్రి సీదిరి సిత్రాలకు అక్కడ కేడర్ ససేమిరా అంటూ ఎదురుతిరగడమే. బోర్లా పడి లేస్తున్న పక్కజిల్లా నేతలు బొత్స, చిన్న శ్రీను శ్రీకాకుళం రాజకీయాలపై సవారీ చేద్దామంటే వినే రకం ఇక్కడనేతలకు లేదన్నది ఇప్పుడిప్పుడే అధినాయకత్వానికి తెలుస్తోంది. మార్పు కావాలని కోరుకునే తరుణంలో జగన్రెడ్డి విజయసోపానం సక్సెస్ అయ్యిందే తప్ప ఆయన పార్టీ లోగో, అతనిరాజకీయ ఎత్తుగడలు కానేకాదంటూ రాజకీయ పరిశీలకులుతేల్చేశారు. స్థానిక నాయకత్వానికే 20 శాతం ఓటు బ్యాంకుఉంటోందని అందులో ధర్మాన వంటి నాయకత్వ లక్షణాలు, ఆయన రాజకీయ ఎత్తుగడలు, అసెంబ్లీ స్థానాల్లో విజయం సాధించేలా అభ్యర్థుల ఎంపిక లాంటి నిర్ణయాలపై ధర్మాన మార్కు ఉంటే – సిక్కోల్లో వైసీపీ జయాపజయాలు లెక్కలే వేరుగా మారేది. ఇప్పుడు శ్రీకాకుళం జిల్లాలో కేవలం రెండు అసెంబ్లీ స్థానాలే విజయానికి అంచుల్లో ఉంటాయన్నదే తాజా సర్వేలు చెప్పే కథనాలు. పక్క జిల్లా నేతలైన బొత్స, చిన్నశ్రీను విజయనగరం జిల్లా రాజకీయాలనే సక్రమంగా ఏకతాటిపై నడపలేని శక్తిహీనులు ధర్మాన అడ్డాలో తమ రాజకీయ చాతుర్యాన్ని ప్రద ర్శిస్తే ఫలితాలు ఎలా ఉంటాయో మరి కొద్దిరోజుల తర్వాత తేల నున్నది. అప్పుడు తెటతెల్ల మయ్యే వాస్తవాలు ధర్మాన నాయకత్వ లక్ష ణాల్లో వాపు కాదని, బలుపేనన్న నిజం రుజువయ్యే రోజులు దగ్గరలోనే ఉందని చెప్ప డంలో అతిశయోక్తి లేదు

# గృహజ్యోతి పథకం నిరుపేదలకు అండ

## జగిత్యాలలో ప్రారంభించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి




జగిత్యాల మార్చి4 (ప్రజాకలం జిల్లా ప్రతినిధి):

గృహజ్యోతి పథకం అర్హులైన నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తుందని ధర్మపురి నియోజకవర్గ శాసన సభ్యులు, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ , మాజీమంత్రి, కాంగ్రెసు సీనియర్ నాయకులు కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి లు అన్నారు. సోమవారం జగిత్యాల పట్టణంలోని బుడుగజంగాల కాలనీలో ఉచిత విద్యుత్ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించి జీరో బిల్లులనులక్ష్మణ్ కుమార్, జీవన్ రెడ్డి లు జిల్లా కలెక్టర్ తో కలిసి లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారంటి పథకాలను దశల వారీగా ప్రారంభించి అర్హులైన నిరుపేద కుటుంబాలకు మంజూరు చేస్తూ ఆదుకోవడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లోనే మహిళలకు ఉచిత బస్ సౌకర్యం, రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకాన్ని పది లక్షలకు పెంచడం జరిగిందని వివరించారు. 200 యూనిట్ల లోపు వినియోగిస్తున్న నిరుపేద కుటుంబాలకు ఉచిత విద్యుత్ అందిస్తూ ఆ డబ్బును ప్రభుత్వమే చెల్లించడం జరుగుతుందని తెలిపారు. రానున్న కాలంలో ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన పేదలకు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. బుడగ జంగాల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని ఈ సందర్భంగా పేర్కొన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతీ ఆడబిడ్డకు ఏదో ఒక సంక్షేమ పథకం అందించడం జరుగుతున్నదన్నారు. గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం గత రెండు మాసాల నుండి విద్యుత్ ఎక్కువగా వినియోగం జరుగుతున్నదని తెలిపారు. వ్యవసాయ రంగానికి అంతరాయం కలుగకుండా విద్యుత్ ను సరఫరా చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రవేశ పెడుతున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలపై కూలంకషంగా అధికారులు, మంత్రి మండలితో చర్చించి నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. 200 యూనిట్ల కన్నా ఎక్కువ విద్యుత్ వినియోగం జరిగినట్లయితే జీరో బిల్లు రాదని తప్పనిసరిగా బిల్లులు చెల్లించవలసి వస్తుందని, పొదుపుగా విద్యుత్ వినియోగం చేసుకోవాలని సూచించారు. 500 రూ.లకే ఉచిత గ్యాస్ సిలిండర్ సరఫరా చేయడం జరుగుతుందని, ఒక్కో కుటుంబానికి సంవత్సరానికి 6 వేల రూపాయలు చెల్లించడం అదే విధంగా విద్యుత్ వినియోగంలో సంవత్సరానికి 12 వేల రూపాయలు వెరసి మొత్తం కుటుంబానికి 18 వేల రూపాయలు లబ్ది చేకూరుతున్నదని అన్నారు. సమ్మక్క సారలమ్మ జాతరకు వెళ్లి వచ్చిన సుమారు 80 లక్షల మంది మహిళలు ఆర్టిసిలో ఉచిత ప్రయాణం కల్పించిన ఘనత రాష్ట్ర ప్రభుత్వందేనని జీవన్ రెడ్డి అభివర్ణించారు. గృహ లక్ష్మి కార్యక్రమం కింద ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు 6 లక్షల చొప్పున త్వరలో చెల్లించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా మాట్లాడుతూ ప్రజా పాలన కార్యక్రమం కింద దరఖాస్తు చేసుకొని వారు జిల్లా వ్యాప్తంగా మండల పరిషత్, మున్సిపల్ కార్యాలయాలలో ఏర్పాటు చేసిన 36 సేవ కేంద్రాలలో తెల్ల రేషన్ కార్డ్ కలిగి ఉన్నవారు దరఖాస్తు చేసుకోవచ్చని, రేషన్ కార్డు లేని వారికి త్వరలో కొత్త కార్డుల జారీకి ప్రభుత్వ ఆదేశాల ప్రకారం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్నప్పటికీ సాంకేతిక కారణాల వల్ల లబ్ది చేకూరని వారు ఆయా కేంద్రాలకు వెళ్లి డాక్యుమెంట్లు సమర్పించాలని సూచించారు. ఉచితంగా వచ్చే విద్యుత్, గ్యాస్ సిలిండర్లను పొదుపుగా వాడుకోవాలని కలెక్టర్ అన్నారు. గృహ జ్యోతి కార్యక్రమం కింద అర్హులైన లబ్దిదారులకు 5 లక్షల రూపాయలు ఇళ్ళ నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం జరుగుతుందని, ఎస్సీ, ఎస్టీ లబ్దిదారులకు మరో లక్ష రూపాయలు అదనంగా చెల్లించడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం మహిళల కోసం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకొని కార్యక్రమాలను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి, జగిత్యాల ఆర్డిఒ మధుసూధన్, విద్యుత్ శాఖ ఎస్.ఈ., కాలనీ వాసులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## జి.ఎస్.ఐ శిక్షణా సంస్థ ప్రధాన కార్యాలయంలో 174వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు



బండ్లగూడ–నాగోల్ మార్చి4 (ప్రజాకలం జిల్లా ప్రతినిధి):

భారతీయ భూవైజ్ఞానిక సర్వే శిక్షణా సంస్థ (జి.యస్.ఐ.టి.ఐ.) బండ్లగూడ (నాగోల్), హైదరాబాద్ కార్యాలయంలో సంస్థ యొక్క 174వ స్థాపన దినోత్సవాన్ని ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు, అధ్యాపకులు, కార్యాలయ సిబ్బంది మరియు ట్రైనీ ఆఫీసర్ పాల్గొన్నారు. డా. మాథ్యూ జోసెఫ్, డిప్యూటీ డైరెక్టర్ జనరల్ & హెడ్ దేశ నిర్మాణానికి జి.ఎస్.ఐ యొక్క సహకారం గురించి వివరించారు మరియు సంస్థను ముందుకు తీసుకెళ్లిన మునుపటి భూ శాస్త్రజ్ఞులు అందించిన సహకారాన్ని గుర్తు చేసుకున్నారు. ప్రస్తుత డిమాండ్లు మరియు సవాళ్లను ఎదుర్కోవడానికి ఖనిజ పరిశోధన రంగంలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం ప్రస్తుత ఆవశ్యకమని కూడా ఆయన నొక్కి చెప్పారు. వ్యవస్థాపక దినోత్సవం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. గతాన్ని గుర్తుంచుకోవడానికి, వర్తమానం గురించి ఆలోచించడానికి మరియు భవిష్యత్తును ప్రకాశవంతం చేయడానికి ఈ కార్యక్రమాన్ని ఉపయోగించుకోవాలని పేర్కొన్నారు. వ్యవస్థాపక దినోత్సవ వేడుకల్లో భాగంగా హైదరాబాద్లోని భాష్యం పాఠశాల విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు జి.యస్.ఐ.టి.ఐ. రాక్ గార్డెన్ (రాతి తోట) మరియు మ్యూజియాన్ని సందర్శించారు. డాక్టర్ మాథ్యూ జోసెఫ్, డిప్యూటీ డైరెక్టర్ జనరల్ & హెడ్ విద్యార్థులతో సంభాషించారు మరియు జి.యస్.ఐ. చరిత్ర మరియు కార్యకలాపాలను వివరించారు. జి.యస్.ఐ. శిక్షణా సంస్థ అధ్యాపకులు విద్యార్థులతో సంభాషించారు. విద్యార్థులు డ్రిల్లింగ్ రిగ్ సైట్ ని కూడా సందర్శించారు. రాక్ గార్డెన్ (రాతి తోట) వజ్రం మూలం అయినటువంటి కింబర్లైట్ శిల నమూనాలు విద్యార్థులకు ప్రధాన ఆకర్షణ గా వారు చూసారు. అధ్యాపకులు తమ పని అనుభవాలను పంచుకున్నారు మరియు జియాలజీ సబ్జెక్ట్ గురించి మరింత తెలుసుకోవడానికి విద్యార్థులను ప్రోత్సహించారు. అధ్యాపకులు జి.యస్.ఐ. లోని వివిధ మిషన్ల కింద లక్ష్యాలు మరియు కార్యకలాపాలను గురించి విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు ఎర్త్ సైన్స్ రంగంలో భవిష్యత్ కెరీర్ అవకాశాల గురించి తెలుసుకున్నందుకు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఆఫీసర్ ట్రైనీల సాంస్కృతిక కార్యక్రమాలతో రోజంతా వేడుకలు ముగిశాయి. ఈ కార్యక్రమాన్ని టెక్నికల్ కోఆర్డినేషన్ డైరెక్టర్ శ్రీ S. P. భూటియా సమన్వయం చేసారు అని డాక్టర్. మల్లేష్ గంజి, ప్రజా సంబంధాల అధికారి, తెలియజేశారు.

## కామారెడ్డి రైల్వే స్టేషన్ నుండి అయోధ్యకు తరలి వెళ్ళిన ఎల్లారెడ్డి రామభక్తులు



ఎల్లారెడ్డి మార్చ్ 04 ప్రజా కలం ప్రతినిధి : హిందువుల ఆరాధ్య దైవమైన అయోధ్య బాల రాముడి దర్శనానికి సోమవారం ఎల్లారెడ్డి మండలం నుండి ఆయా గ్రామాలకు చెందిన పలువురు రామభక్తులు కామారెడ్డి రైల్వే స్టేషన్ నుండి రైలు ద్వారా బయలుదేరి వెళ్లారు.

ఈ సందర్భంగా వారికి ఎల్లారెడ్డి బిజెపి నాయకులు అభినందనలు తెలిపి వీడుకోలు పలికారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయోధ్య బాలరాముడిని సుమారు 500 ఏళ్ల తర్వాత దర్శించుకునేందుకు వెళ్లడం ఆనందంగా ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో పలువురు బిజెపి నాయకులు, కార్యకర్తలు, ఆయా గ్రామాలకు చెందిన రామభక్తులు

## కేంద్ర ప్రభుత్వ పథకాలను యువత ప్రజల్లోకి తీసుకువెళ్లాలి

### - బీజేవైఎం మండల ఉపాధ్యక్షులు సాయికిరణ్ యాదవ్



ఎల్లారెడ్డి మార్చి 04 ప్రజాకలం ప్రతినిధి : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను యువత ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఎల్లారెడ్డి మండల బీజేవైఎం ఉపాధ్యక్షులు సాయికిరణ్ యాదవ్ అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన యువతకు కేంద్ర ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను బీజేవైఎం కార్యకర్తలు వివరించాలన్నారు. మోడీ పాలనను గ్రామాలలో విస్తృతంగా ప్రచారం చేపట్టాలన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ పరిపాలన ప్రపంచ దేశాలు స్వాగతిస్తున్నాయని, మూడోసారి ప్రధానిగా నరేంద్ర మోడీ ఉండాలని దేశ ప్రజలు విశ్వసిస్తున్నారని, రానున్న పార్లమెంటు ఎన్నికల్లో తెలంగాణ లో జహీరాబాద్ పార్లమెంట్ తో పాటు మిగిలిన 16 స్థానాలు గెలుపొందడమే లక్ష్యంగా పనిచేయాలి కోరారు.

## ఈనెల 6న జడ్పీజిహెచ్ఎస్ 69వ వార్షికోత్సవ వేడుకలు

### - హాజరుకానున్న ఎమ్మెల్యే మదన్మోహన్ రావు

### - ఎల్లారెడ్డి మండల విద్యాధికారి ఏవీఎం వెంకటేశం

ఎల్లారెడ్డి మార్చ్ 04 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల 69వ వార్షికోత్సవ వేడుకలను ఈనెల 6వ తేదీన పట్టణంలోని బాలాగౌడ్ ఫంక్షన్ హాల్ లో సాయంత్రం 5 గంటలకు నిర్వహిస్తున్నట్లు మండల విద్యాధికారి ఏవీఎం వెంకటేశం తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే కి మదన్మోహన్ రావు హాజరవుతున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులు 60 సంవత్సరాలకు పైబడిన వారు, పాఠశాలలో చదివి ఉన్నత ఉద్యోగం గానీ ఉన్నత చదువులు గాని చదివినవారిని, పాఠశాలలో పనిచేసి ఉద్యోగ విరమణ చెందిన ఉపాధ్యాయులను సన్మానించనున్నట్లు ఆయన తెలిపారు. పూర్తి వివరాలకు 9440214917 ఫోన్ నెంబర్లు సంప్రదించాలని ఆయన కోరారు.

## పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ ను... రికవరీ చేసి బాధితుడికి అందజేసిన ఎస్ఐ మహేష్




ఎల్లారెడ్డి మార్చ్ 04 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి మండలంలోని లక్ష్మాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో గల కొట్టాల్ గ్రామానికి చెందిన ఆలకుంట లక్ష్మయ్య పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ ను సిఈఐఆర్ పోర్టల్ ద్వారా కనుగొని రికవరీ చేసి అతడికి సోమవారం అందించినట్లు స్థానిక ఎస్సై బొజ్జ మహేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్ష్మయ్య తన వివో V2147 అనే మోడల్ గల మొబైల్ ఫోన్ ను జనవరి 6వ తేదీన ఎల్లారెడ్డి పట్టణంలో పోగొట్టుకున్నాడని తెలిపారు. అనంతరం అతడు పోలీస్ స్టేషన్లో ఆధార్ కార్డు, ఐఎంఈఐ నెంబర్, మొబైల్ ఫోన్ మోడల్, నెంబర్ తదితర వివరాలతో ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా విచారణ చేసి మొబైల్ ను ఈ నెల 4వ తేదీన ట్రేస్ చేసి రికవరీ చేయడం జరిగిందన్నారు.

అనంతరం దానిని బాధితుడిని పోలీస్ స్టేషన్ కు పిలిపించి అందించామని ఆయన తెలిపారు. తాను పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ ను రికవరీ చేసి అందించిన ఎస్ఐ మహేష్, పోలీసులకు బాధితుడు లక్ష్మయ్య కృతజ్ఞతలు తెలిపారు.

## విశ్వశాంతి పాఠశాలలో జాతీయ భద్రతా దినోత్సవ వేడుకలు



రాయికల్,మార్చి 04(ప్రజాకలం ప్రతినిధి) రాయికల్ పట్టణంలోని స్థానిక విశ్వశాంతి పాఠశాలలో జాతీయ భద్రతా దినోత్సవాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తహశీల్దార్ యంఏ.ఖయ్యూం,స్వాతంత్ర్య సమర యోధుడు శతాధిక వయో వృద్ధుడు జైన్ ఉల్ ఉద్దీన్ మరియు మండల ప్రెస్ క్లబ్ జేఏసీ అధ్యక్షులు వాసరి రవి హాజరు అయ్యారు. ఈ సందర్భంగా తహశీల్దార్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రస్తుత యువత చెడు మాదక ద్రవ్యాలకు అలవాటు కాకుండా తమ జీవితంలో ఉన్నత మైన లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని వాటిని సాధించే దిశగా కష్టపడాలి అని తెలియజేశారు.అనంతరం జైన్ ఉల్ ఉద్దీన్ స్వాతంత్ర్య ఉద్యమంలో తన అనుభవాలను విద్యార్థులతో పంచుకున్నారు.కార్యక్రమం లో పాఠశాల చైర్మన్ మచ్చ గంగాధర్ విద్యార్థులను ఉద్దేశించి దేవుడు ఇచ్చిన ఈ జీవితాన్ని సేఫ్టీ మరియు హైజెనిక్ మెజర్స్ కూడా పాటిస్తూ అలాగే స్టడీస్ లో రాణిస్తూ భవిష్యత్తుని ఉన్నతంగా మలుచుకోవాల్సిందిగా ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ లు మచ్చ లలిత,విద్యాన్వేష్ ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## టోల్ ఫ్రీ హెల్ప్ లైన్ నెంబర్స్ పై అవగాహన



రాయికల్,మార్చి 04(ప్రజాకలం ప్రతినిధి) రాయికల్ మండలంలోని ఇటిక్యాల గ్రామంలో 5వ అంగన్వాడి కేంద్రం లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా వారం రోజులు షెడ్యూల్లో భాగంగా సోమవారం రోజు తల్లులకు మహిళా సాధికారత గురించి మరియు మహిళలకు సంబంధించిన టోల్ ఫ్రీ నెంబర్స్ గురించి వివిధ రకాల హెల్ప్ లైన్ల గురించి అవగాహన కల్పించారు.అనంతరం అంగన్వాడి టీచర్ ఏలేటి సుజాత అందరికీ హెల్ప్ లైన్ల నెంబర్ ల గురించి వివరంగా చెప్పారు.అంబులెన్స్ 108, గర్భిణీ బాలింతల సేవల కోసం 102, దివ్యాంగుల హెల్ప్ లైన్ నెంబర్15532, చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098, పోలీస్ హెల్ప్ లైన్ నెంబర్ 100, వయోవృద్ధుల హెల్ప్ లైన్ నెంబర్ 14567, ఉమన్ హెల్ప్ లైన్ నెంబర్ 181, సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930, నెంబర్ల పైన అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్త సుమలత, గర్భిణీలు, బాలింతలు, పిల్లల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## జాంబవ చక్రవర్తి చరిత్ర బావి తరాలకు అందిద్దాం

పెద్దపల్లి,మార్చి04:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) జాంబవ చక్రవర్తి చరిత్ర భావి తరాలకు అందిద్దామని ఆల్ ఇండియా ఎస్సీ,ఎస్టీ రైల్వే ఎంప్లాయిస్ రామగుండం బ్రాంచ్



కార్యదర్శి దొమ్మటి సది తెలిపారు.పెద్దపల్లి మండలం రాఘవపూర్ లో మాదిగ శక్తి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న జాంబవ చక్రవర్తి విగ్రహా స్థలాన్ని సోమవారం ఆయన సందర్శించారు.ఈ సందర్భంగా సది మాట్లాడుతూ పూర్వం దక్కలి వారు మాదిగ జాతి చరిత్రను తెలియజేస్తూ మాదిగల వద్ద అర్థించేవారని అన్నారు.జంబూ ద్వీపాన్ని జాంబవ చక్రవర్తి పరిపాలించాడని అలాంటి మహనీయుని విగ్రహాన్ని మాదిగ శక్తి ఆధ్వర్యంలో ప్రతిష్టించాలనుకోవడం గొప్ప శుభపరిమాణం అన్నారు.జాంబవ చక్రవర్తి చరిత్రను మాదిగలకు తెలియజేయాలని కృషి చేస్తున్న మాదిగ శక్తి వ్యవస్థాపకులు బొంకూరి సురేందర్ సన్నీ,జిల్లా కన్వీనర్ కల్లెపల్లి రవిలను అభినందించారు.ఆయన వెంట మాదిగ శక్తి జిల్లా కన్వీనర్ కల్లెపల్లి రవి,అందుగులపల్లి ముదిరాజ్ సంఘం నాయకులు దామ సది,గౌడ సంఘం అధ్యక్షులు ఆరే కుమార్ గౌడ్,దామ నవీన్ ముదిరాజ్,మాదిగ శక్తి నాయకులు కల్లెపల్లి కిషోర్,కుమ్మరి శ్రీశైలం,చిన్న సదయ్య,కుమ్మరి సందీప్, మోదంపల్లి చిన్న అంజయ్య,తదితరులు పాల్గొన్నారు.

## భర్త చేతిలో భార్య హతం

పెద్దపల్లి,మార్చి 04:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) భర్త చేతిలో భార్య దారుణ హత్యకు గురైన ఘటన పెద్దపల్లి జిల్లా పెద్దపల్లి మండలం రంఘాపూర్ గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రంగాపూర్ గ్రామానికి చెందిన కలబోయిన కౌసల్య(45)ను ఆమె భర్త కొమురయ్య సోమవారం నుదుటిపై గొడ్డలితో కొట్టడంతో ఆమె తలకు బలమైన గాయంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు.కొమురయ్య సింగరేణి లో ఉద్యోగం చేస్తున్నాడు.గోదావరిఖని నుంచి రంగాపూర్ గ్రామానికి ఇళ్లు బదలాయించే విషయమై గత కొద్ది రోజులుగా వీరి మధ్య వివాదం తలేత్తిందని,ఈ వివాదం కాస్త హత్యకు దారితీసినట్లు పోలీసులు వెల్లడించారు.బసంతనగర్ ఎస్సై సంఘటన స్థలానికి వెళ్లి వివరాలు సేకరించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.



## సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యం...!

### ఉచిత విద్యుత్తు పథకం ఆవిష్కరణ - కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్

రాయికల్,మార్చి 04(ప్రజాకలం ప్రతినిధి) కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ ల అమల్లో భాగంగా ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించడమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్ అన్నారు. గృహజ్యోతి పథకంలో భాగంగా రాయికల్ పట్టణంలో అంగడి బజార్,11వ వార్డులో 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ పథకాన్ని సోమవారం లబ్ధిదారులు,విద్యుత్తు అధికారుల తో కలిసి ప్రారంభించి లబ్ధిదారులకు జీరో బిల్లు అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతినెల 200 యూనిట్ల లోపు విద్యుత్తు వాడే పేద ,మధ్యతరగతి వినియోదారులు విద్యుత్ బిల్లులు చెల్లించే అవసరం లేకుండా ఈ పథకం ప్రారంభించినట్లు తెలిపారు. రాయికల్ పట్టణ పరిధిలో ఉచిత విద్యుత్తు పొందేందుకు ప్రజా పాలన దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులైన 2777 లబ్ధిదారులను ఎంపిక చేసినట్లు తెలిపారు.ఉచిత విద్యుత్తు పథకం పొందేందుకు దరఖాస్తులలో సవరణకు, నూతన



దరఖాస్తులకు పట్టణ ప్రజలు మున్సిపల్ కార్యాలయం,మండల ప్రజలు ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటుచేసిన ప్రజా పాలన కౌంటర్లలో దరఖాస్తులను సమర్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో విద్యుత్తు ఏఈ అర్జున్,జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కొయ్యేడి మహిపాల్, నాయకులు ఎద్దండి దివాకర్,పడిగెల రవీందర్, బత్తిని భూమయ్య,కడకుంట్ల నరేష్,సింగని రమేష్,షంషీర్,మోబిన్,అశోక్,దిలీప్, గంగాధర్,మురళి గౌడ్,గోపాల్, నాగరాజు, రాజీవ్,మసూద్,రాజేష్,శివ,మల్లేష్,రాంకి, మహిళలు విద్యుత్తు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపుల్లో చైతన్యం రావాలి

### రూ. 5వేల కోట్లతో కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి -రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య పటేల్



పెద్దపల్లి,మార్చి 04:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) తెలంగాణ రాష్ట్రంలో అధిక జనాభాగా ఉన్న మున్నూరు కాపులకు ప్రభుత్వం తరపున ఎలాంటి సహాయ సహకారాలు అందడం లేదని రాష్ట్ర మున్నూరు కాపు సంఘాల నాయ కులు అభిప్రాయపడ్డారు.రాష్ట్ర ప్రభుత్వం మున్నూరు కాపు ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని వారు డిమాండ్చే శారు.పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండా దేవయ్య పటేల్ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో,ఉద్యమంలో మున్నూరు కాపులు కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు.గత పదేండ్లుగా మున్నూరు కాపు ఫైనాన్స్ కార్పొరేషన్ కోసం ఉద్యమం చేస్తున్నామని స్పష్టం చేశారు.కాంగ్రెస్ సర్కార్ తమ మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా రూ.5000 కోట్లతో మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల కన్న ముందే మున్నూరు కాపు ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని మున్నూరు కాపు సంఘాల పక్షాన కోరుతున్నట్లు వెల్లడించారు.కార్పొరేషన్ ఏర్పాటులో మున్నూరు కాపు రాష్ట్ర సంఘాలనాయ కులకు అవకాశం కల్పించాలని విన్నవించారు.మున్నూరు కాపు బాల బాలికల కోసం ప్రతి జిల్లా కేంద్రంలో హాస్టళ్లు ఏర్పా టు చేయాలని డిమాండ్ చేశారు.కాపులను రాజకీయాల్లో ఎదగకుండా అణచి వేస్తున్నారని ఎమ్మెల్యేలుగా గెలిచినా ఇప్పటివరకు ఒక్క మంత్రి పదవి కూడా ఏ ప్రభుత్వం ఇవ్వలేదని గుర్తు చేశారు. ఆంధ్ర రాష్ట్రంలో కాపుల కోసం ఆ రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసిందన్నారు.మున్నూరు కాపుల హక్కుల సాధనకై అందరు పార్టీలకు అతీతంగా ఉంటూ కుల ఐక్యతను చాటి చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షుడు మల్క రామస్వామి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు,మాజీ మున్సిపల్ చైర్మన్ ఎల్ రాజయ్య,సీనియర్ నాయకులు మాజీ జడ్పీటీసీ ఈర్ల కొమురయ్య,వాణి,జిల్లా కార్యదర్శి తూముల శ్రీనివాస్,కాపు అభివృద్ధి ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు ఎడ్ల రవి,రాష్ట్ర యువత అధ్యక్షుడు బండి సంజీవ్,రాష్ట్ర యువత కన్వీనర్ చింత పండు మహేందర్,ఆకుల స్వామి వివేక్ పటేల్,రాష్ట్ర కార్యదర్శి ఆకుల బాలకృష్ణ,గ్రేటర్ యూత్ అధ్యక్షులు దేశెట్టి శివ పటేల్,మంథని నియోజకవర్గం కోఆర్డినేటర్ ఆకుల కిరణ్,పుప్పాల దేవేందర్, మాదాసు శంకర్,వునుకొండ తిరుపతి,పూదరి కిషన్,దాసరి రాజేశం,మొగిలి సతీష్,గాండ్ల రవి,ఓదెల రాజు,తోట రమేష్,గురిజాల లచ్చన్న,రాజన్న,గాండ్ల వెంకన్న,గాండ్ల నర్సింగ్,చింతపండు స్వామి,కందునూరి అంజయ్య,కందుల అశోక్,గాండ్ల వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.అంతకు ముందు మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజమల్లు మృతిపట్ల సంతాపం వ్యక్తం చేశారు.

## అట్టహాసంగా గాయత్రి విద్యా నికేతన్ ఆనందోత్సవ్

### - పాఠశాల అనేది సత్ప్రవర్తన కలిగిన భావి భారత పౌరులను సమాజానికి అందించే ఒక వ్యవస్థ - ఎమ్మెల్యే విజయరమణ రావు

పెద్దపల్లి,మార్చి 04:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో గాయత్రి విద్యా నికేతన్ -2024 ఆనందోత్సవ్ వార్షికోత్సవ వేడుకలను గాయత్రి విద్యా సంస్థల యాజమాన్యం అట్టహాసంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు,బలగం చిత్ర నటుడు కేతిరి సుదాకర్ రెడ్డి, నాదమునుల రామారావు లతో కలిసి గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్,కరస్పాండెంట్ రజనీ దేవి,ప్రిన్సిపాల్ విజయ్ జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ఆరంభించారు.అనతరం ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడు తూ పాఠశాల అనేది సత్ప్రవర్తన కలిగిన భావి భారత పౌరులను సమాజానికి అందించే ఒక వ్యవస్థ అని అన్నారు.2008లో ఈ గాయత్రి స్కూల్ ని స్థాపించి, అంచెలంచెలుగా ఎదిగి ఎందరో విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించడంతో పాటు,నేటి ఆధునిక సమాజంలోని పోటీ ని తట్టుకునేలా వారిని ప్రోత్సహిస్తూ,కేవలం చదువు ఒక్కటే కాకుండా క్రీడలు తదితర ఇతర రంగాలలో కూడా ప్రావీణ్యత సాధించేలా చేసి రాష్ట్ర,జాతీయస్థాయి పోటీలలో పాల్గొనేలా చేయడం అనేది గొప్ప విషయం అన్నారు.వార్షికోత్సవ వేడుకలను ఇంత అద్భుతంగా నిర్వహిస్తున్న గాయత్రి విద్యానికేతన్ యాజమాన్యాన్ని అభినందించి,చిన్నారులు ప్రదర్శిం చిన నృత్యాలను వీక్షించారు.అనంతరం గాయత్రి విద్యా సంస్థల అధినేత అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులను కేవలం చదువు పై మాత్రమే శ్రద్ధ పెట్ట కుండా వారిలో దాగివున్న నైపుణ్యాలకు.మెరుగులు దిద్దే ఆలోచనతో వారికి డ్రాయింగ్,స్పెల్ బీ,కరాటే,జాతీయ స్థాయి ఒలింపియాడ్ పోటీలలో పాల్గొనేలా వారికి శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ఇన్స్పైర్ అవార్డుల్లో మా పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థినులు



వైష్ణవి,సాత్వికలు ఎంపిక కావడం గర్వ కారణం అన్నారు.పిల్లలకు ఒక నాణ్యమైన విద్యను అందించాలనే ఉద్దేశ్యంతో కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా మన పెద్దపల్లి లో కూడా ఉత్తమమైన విద్యను అందిస్తున్నాని అన్నారు.అనంతరం కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్ పాఠశాల సాధించిన విజయాలను వార్షిక నివేదిక రూపంలో అందరికీ వివరించారు.భారీ వేదిక మీద విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు చూపరులను ఆకర్షించాయి.ముఖ్యంగా భారత దేశ సమగ్రతను తెలిపే యుకెజి విద్యార్థులు ప్రదర్శించిన నృత్యం అందరి మన్ననలు పొందింది.విద్యార్థులు ప్రదర్శించిన కోయ నృత్యం,పల్లె వాతావరణాన్ని ప్రతిబింబిస్తూ రైతుల గొప్పదనం తెలిపే నృత్యం అందరినీ ఆకట్టుకుంది.హై స్కూల్ విద్యార్థులు ప్రదర్శించిన పిరమిడ్స్ అందరినీ కట్టిపడేశాయి.చివరగా కరస్పాం డెంట్ రజనీ శ్రీనివాస్ మాట్లాడుతూ ఆనందోత్సవ్-2024 కార్యక్రమానికి విచ్చేసి విజయవంతం చేసిన అతిథులకు,పోషకులకు,పుర ప్రముఖులకు,విద్యార్థినీ విద్యార్థులకు, ఉపాధ్యాయ బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.

## మహిళలకు అవగాహన

జగిత్యాల మార్చి4 (ప్రజాకలం జిల్లా ప్రతినిధి) అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని జగిత్యాల ఐసిడిఎస్ ఆధ్వర్యంలో మహిళలకు పలు విషయాలపై అవగాహన కల్పించారు జగిత్యాల పట్టణంలోని కృష్ణానగర్ అంగన్వాడీ కేంద్రంలో సోమవారం మహిళలతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సదర్భంగా మహిళ సాధికారత,లింగ వివక్షత, చిన్న పిల్లలపై హింస పై అంగన్వాడీ టీచర్లు అవగాహన కల్పించారు. మహిళల, పిల్లల హక్కులు, చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని సూచించారు. మహిళలు, పిల్లలపై జరిగే అకృత్యాల నివారణకై ప్రత్యేక హెల్ప్ లైన్ నెంబర్లను ఏర్పాటు చేశారని వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉమెన్ హెల్ప్ లైన్ 181, సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ 1930 , చైల్డ్ హెల్ప్ లైన్ కోసం 1098 నెంబర్ లను కేటాయించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు దయావతి,యతీశ్వరి, నీలవేణి, మహిళలు, కిశోర బాలికలు పాల్గొన్నారు.



## పోస్ట్ ఆఫీస్ లో ఆధార్ కేంద్రాన్ని వినియోగించుకోవాలి

### - పోస్టల్ సూపరింటెండెంట్ పసునూరి ప్రభాకర్

పెద్దపల్లి,మార్చి 04:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) ప్రజల సౌకర్యార్థం పెద్దపల్లి పోస్ట్ ఆఫీస్ లో నూతనంగా ఆధార్ సేవా కేంద్రాన్ని ఏర్పాటు చేశారు.సోమవారం ఆధార్ సేవలను పెద్దపల్లి పోస్టల్ సూపరిండెంట్ పి ప్రభాకర్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నూతన ఆధార్ కార్డు,పోటో,మొబైల్ నంబర్,చిరునామా,పుట్టిన



తేదీ మార్పులు,బయోమెట్రిక్ అప్డేట్ ను చేయనున్నట్లు తెలిపారు.ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు సిబ్బంది అందుబాటులో ఉంటారని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమం లో ఏఎస్పీ సునీల్,నరేష్,పోస్ట్ మాస్టర్ కొమరయ్య,వికాస్,స్వామి,సిబ్బంది పాల్గొన్నారు.

## మాదిగ డప్పుల ప్రదర్శన చాటింపు

### - పెద్దపల్లి పార్లమెంట్ టికెట్ మాదిగలకు ఇవ్వాలి
### - ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మామిడిపెల్లి బాపయ్య



పెద్దపల్లి,మార్చి 04:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)
జాతీయ,ప్రాంతీయ పార్టీలు పెద్దపల్లి స్థానాన్ని మాదిగలకు కేటాయించాలని డిమాండ్ చేస్తూ సోమవారం పెద్దపల్లి జెండా చౌరస్తా నుండి బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వరకు మాదిగల డప్పుల మోతతో వివిధ వేషధారణలతో ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మామిడిపెల్లి బాపయ్య మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లి పార్లమెంట్ స్థానాన్ని అన్ని రాజకీయ పార్టీలు స్థానిక మాదిగలకు టికెట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.పెద్దపల్లి పార్లమెంటు పరిధిలో 3 లక్షల 17వేల మాదిగల ఓట్లు ఉన్నాయన్నారు.ఒక్కో నియోజకవర్గంలో ఇరవై అయిదు వేల నుండి నలభై వేల ఓట్లకుపైగా మాదిగ జాతి ఓటర్లు ఉన్నారని గుర్తు చేశారు.స్థానిక మాదిగల పట్ల చిన్నచూపు చూసే రాజకీయ పార్టీల అభ్యర్థులను చిత్తుగా ఓడిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మాదిగ ఐక్యవేదిక కో కన్వీనర్ కోటగిరి పాపయ్య,కాంపెల్లి ప్రభాకర్,పల్లె సదానందం,రామలక్ష్మి,బొంపెల్లి నారాయణ,ఆరేపల్లి రాకేష్,సంకనపల్లి లక్ష్మన్,సందీప్ తోపాటు జిల్లాలోని వివిధ మండలాల నుండి పెద్దసంఖ్యలో డప్పులతో మాదిగలు పాల్గొన్నారు.

## ఇసుకనుఅక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్ లు పట్టివేత...



ఇబ్రహీంపట్నం మార్చి 4 (ప్రజా కలం ప్రతినిధి ) ఇబ్రహీంపట్నం మండలంలోని కోమటికొండపుర్ గ్రామం నుండీ ఇసుకను అక్రమంగా తరలిస్తున్నా రెండు ట్రాక్టర్ లను సోమవారం రోజున సాయంత్రం ఐదు గంటల ప్రాంతంలో కోమటి కొండాపూర్ గ్రామానికి చెందిన నల్ల శ్రీనివాస్ రెడ్డి మరియు ఏనుగు మోహన్ రెడ్డి లు కోమటికొండపూర్ శివారులో గల గోదావరి నుండి అక్రమంగా ఇసుకను తమ ట్రాక్టర్లలో తరలిస్తుండగా పట్టుకొని పోలీస్ స్టేషన్ కి తీసుకొని వచ్చి వారిపై కేసు నమోదు చేయడం జరిగింది అని ఇబ్రహీంపట్నం, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, ఏ అనిల్ తెలిపారు.

## గోదావరి నదిలో పడి యువకుడి మృతి



ములుగు వాజీడు మార్చి 04( ప్రజా కలం ప్రతినిధి ) మండల పరిధిలోని అయ్యవారిపేట గ్రామంలో విషాద సంఘటన జరిగింది. గ్రామంలోని సుంకరి రాజు(19) తండ్రి సుంకరి నాగేంద్రబాబు సోమవారం నాడు అయ్యవారిపేట ఇసుక ర్యాంపు వద్ద లారీల పైన పట్టాలు కప్పడానికి పనికి వెళ్ళాడు. మధ్యాహ్నం సుమారు ఒంటిగంట ప్రాంతంలో అతని స్నేహితులతో కలిసి భోజనం చేసిన తరువాత స్నానం చేయడానికి దగ్గర్లో ఉన్న గోదావరి నది లోకి వెళ్లి ప్రమాదవశాత్తు నీటిలో పడి గల్లంతయ్యాడు. జాలర్లు వలల సహాయంతో వెతుకులాడగా శవం దొరికింది. విగత జీవిగా పడి ఉన్న కుమారుని చూసి తల్లిదండ్రులు గ్రామస్తులు కన్నీరు మున్నీరయ్యారు. ఈ సంఘటనతో గ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు పేరూరు పోలీస్ స్టేషన్ ఎస్సై రమేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

# కంట్రోల్ బియ్యం కంట్రోల్ తప్పిందా..!?

## పేదలబియ్యం..పక్కదారి..! - అధికారుల కనుసన్నల్లోనే అక్రమ వ్యాపారం

### నీరుగారిపోతున్న ప్రభుత్వ లక్ష్యం - సంబంధిత జిల్లా అధికారులు దృష్టి సారించాలంటున్న డివిజన్ ప్రజలు

ప్రజా కలం ప్రత్యేకం..









మెట్ పల్లి, మార్చి 04 (ప్రజాకలం ప్రతినిధి) : పేద ప్రజల ఆహార భద్రత కొరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా పంపిణీ చేస్తున్న కంట్రోల్ బియ్యం డివిజన్ లో కంట్రోల్ తప్పిందా అంటే అవుననిపిస్తుంది . రేషన్ బియ్యం పక్కదారి పడుతున్నాయి. మెట్ పల్లి డివిజన్ పరిధిలోని మల్లాపూర్, ఇబ్రహీంపట్నం, మెట్ పల్లి మండలాల్లో అక్రమ బియ్యం వ్యాపారం జోరుగా సాగుతోంది. ప్రభుత్వం తీసుకున్న రేషన్ బియ్యం ఎక్కువమంది తినడం లేదనేది బహిరంగ రహస్యమే. ప్రభుత్వం అందించే బియ్యం వద్దు అనడం ఎందుకని ప్రతినెల రేషన్ దుకాణానికి వెళ్లి రేషన్ తీసుకుంటున్నారు. దీంతో లబ్ధిదారుల వద్ద రేషన్ బియ్యం పేరుకు పోతున్నాయి. అదే అక్రమార్కులకు వరంగా మారింది. ఇంట్లో పేరుకుపోయిన రేషన్ బియ్యాన్ని లబ్ధిదారులు కొనుగోలుదారులకు కిలో ఇరవై రూపాయల చొప్పున విక్రయిస్తున్నారు.

**రేషన్ బియ్యం కొంటాం...**

ఆయా మండలాల్లో తెల్లవారింది మొదలు బియ్యం ఉన్నాయా, రేషన్ బియ్యం వేము కొంటామంటూ కొంతమంది మోటార్ సైకిల్ పై వచ్చి ప్రతి ఇల్లు తిరుగుతూ బియ్యం సేకరిస్తున్నారు. ఉదయం సేకరించిన బియ్యాన్ని నమ్మకస్తులైన ఒక ఇంట్లో పెట్టి చీకటి పడిన తర్వాత ద్విచక్ర వాహనం, ఆటోలో వారి వారి ప్రాంతాలకు తరలిస్తున్నారు. అలా వివిధ గ్రామాల నుంచి కొనుగోలు చేసిన బియ్యాన్ని బడా వ్యాపారులకు విక్రయిస్తున్నారు. రహస్య ప్రదేశాలలో నిలువ ఉంచిన బియ్యాన్ని అదును చూసి లారిల ద్వారా జిల్లాను దాటిస్తున్నారు.

**మెట్ పల్లి కి చెందిన ఓ వ్యాపారే సూత్రధారి**

మెట్ పల్లి పట్టణానికి చెందిన ఓ అక్రమ బియ్యం వ్యాపారి రేషన్ బియ్యం అక్రమ రవాణాలో సూత్రధారిగా వ్యవహరిస్తున్నట్లు సమాచారం. డివిజన్ లోని మల్లాపూర్, మెట్ పల్లి, ఇబ్రహీంపట్నం మండలాల్లో రేషన్ బియ్యాన్ని సేకరించేందుకు కొన్ని బృందాలను ఏర్పాటు చేసి తమ దందా సాగిస్తున్నట్లు వినికిడి.

**దాడులు అంతంతమాత్రమే...**

పేదల బియ్యం అక్రమ రవాణా కాకుండా చర్యలు తీసుకోవాల్సిన పౌరసరఫరా శాఖ, పోలీసులు, విజిలెన్స్ అధికారులు ఆశించిన స్థాయిలో తనిఖీలు చేయడం లేదు. దీంతో అక్రమ రవాణా సాగుతుంది. అరకోర తనిఖీలతో సరిపెట్టడమే కానీ పూర్తిస్థాయిలో అధికారులు తనిఖీలు చేయడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. తనిఖీల సమయంలో పట్టుబడిన కొందరు అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని తెలిసింది. ఆయా శాఖలో పనిచేస్తున్న కొందరు అధికారులు సిబ్బంది చేతివాటం ప్రదర్శించడంతో వ్యాపారులు రెచ్చిపోతున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. ఏది ఏమైనా ఆయా శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో దృష్టి సారించి పేదల బియ్యం పక్కదారి పట్టకుండా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది మరీ.

# ఉపాధి కల్పన ప్రాధాన్యత అంశంగా ప్రభుత్వం చర్యలు

### - జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ - మహిళలు ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించాలి
### - సీఎస్ఆర్ నిధులతో చేపట్టిన కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్





పెద్దపల్లి,మార్చి04:(ప్రజా కలం ప్రతినిధి)ఉపాధి కల్పన ప్రధాన అంశంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని,అందుబాటులో ఉన్న అన్ని వనరులను వినియోగించు కుంటూ ప్రజలకు మరింత ఉపాధి అవకాశాలు లభించేలా చర్యలు చేపట్టామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.సోమవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో యూనియన్ బ్యాంక్ సిఎస్ఆర్ నిధులతో మహిళా సంఘాలకు చేపట్టిన కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి పాల్గొన్నారు. యూనియన్ బ్యాంక్ సిఎస్ఆర్ నిధులతో జిల్లాలో మహిళా సంఘాలలో కుట్టు మిషన్ శిక్షణ పొందిన నలుగురు మహిళలకు ఒక్కొక్కరికి సుమారు 25 వేల రూపాయల విలువ చేసే హై స్పీడ్ కుట్టు మిషన్ ను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,మహిళలు ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించేందుకు ఉపయోగపడే విధంగా హై స్పీడ్ కుట్టు మిషన్ ను అందిస్తున్నామని,దీని ద్వారా రోజు మరింత వేగంతో పని చేసి ఎక్కువ బట్టలు కుట్టవచ్చని కలెక్టర్ తెలిపారు.మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు సహకారం అందించేందుకు ముందుకు వచ్చిన యూనియన్ బ్యాంక్ ప్రతినిధులను కలెక్టర్ అభినందించారు.కుట్టు మిషన్ల ద్వారా ఒక మహిళ ఆర్థిక స్థితిగతులు మారడంతో పాటు వారి కుటుంబంలో,వారి ఇంట్లో పిల్లల జీవితాలలో సైతం మంచి మార్పులు వస్తాయని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు.జిల్లాలో ఉన్న పారిశ్రామిక వేత్తలు,బ్యాంకర్లు సి.ఎస్.ఆర్ నిధులతో మంచి కార్యక్రమాలు చేపడుతున్నారని, ప్రజలకు ఉపాధి కల్పించడమే ప్రాధాన్యత అంశంగా బ్యాంకర్లు, పారిశ్రామికవేత్తలు సంయుక్తంగా కృషి చేస్తున్నారని కలెక్టర్ తెలిపారు.యువతకు ఉపాధి సాధించేందుకు అవసరమైన నైపుణ్యాలు శిక్షణ అందించేందుకు త్వరలో టాస్క్ సెంటర్ ను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.ప్రతి మండలంలో కుట్టుమిషన్ల శిక్షణ పొందిన మహిళలకే జిల్లాలోని పాఠశాలలో చదివే విద్యార్థుల యూనిఫారం కుట్టే ఆర్డర్ అందిస్తామని అన్నారు.మహిళా ఆర్థిక సాధికారత దిశగా ఈరోజు మొదటి అడుగు వేసామని,దీనిని సద్వినియోగం చేసుకుంటూ మహిళలు జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు. అనంతరం ఆర్.బీ.ఐ.ద్వారా జిల్లాలో ఆర్థిక అక్షరాస్యతపై నిర్వహించిన క్విజ్ పోటీలలో విజేతలుగా నిలిచిన జడ్పీహెచ్ఎస్ పెద్దపల్లి విద్యార్థి తాజ్ బేగ్,జడ్పీహెచ్ఎస్ ధర్మారం విద్యార్థిని జి.సాత్విక,జడ్పీహెచ్ఎస్ రాగినేడు విద్యార్థిని కే.నందిని లను కలెక్టర్ అభినందిస్తూ 2 వేల రూపాయల చెక్కులను అందించారు.ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ డిజిఎం అపర్ణా రెడ్డి,ఎల్.డి.ఎం.వెంకటేష్,జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి రవీందర్,జిల్లా బీసీ అభివృద్ధి అధికారి రంగారెడ్డి,జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు,సభ్యులు,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రగతి హై స్కూల్ లో ఘనంగా స్పోర్ట్స్ మీట్

రాయికల్,మార్చి 04(ప్రజాకలం ప్రతినిధి)హో రాయికల్ పట్టణ కేంద్రంలోని ప్రగతి ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో క్రీడలు ప్రారంభమైనాయి.కబడ్డీ, ఖోఖో,అథ్లెటిక్స్ తదితర క్రీడలను మున్సిపల్ చైర్మన్, ఎమ్మార్వో, జెడ్పిటిసి ప్రారంభించారు.అనంతరం క్రీడాకారులతో పరిచయం నిర్వహించారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఒలంపిక్స్ పతాకాన్ని ఎగురవేసి, క్రీడా జ్యోతిని వెలిగించారు. అనంతరం శాంతి కపోతాలను ఎగురవేసి క్రీడలను



ప్రారంభించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ మోర హన్మండ్లు మాట్లాడుతూ క్రీడల వల్ల శారీరక దృఢత్వ ముతోపాటు,మానసిక ధైర్యం, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని అన్నారు. అనంతరం ఎమ్మార్వో మహమ్మద్ అబ్దుల్ ఖయ్యూం మాట్లాడుతూ విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యతోపాటు,క్రీడలకు ప్రాధాన్యత కల్పిస్తున్న పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. జెడ్పిటిసి జాదవ్ అశ్విని మాట్లాడుతూ క్రీడల వల్ల మానసిక ఉల్లాసం కలుగుతుందని, క్రీడల్లో గెలుపు ఓటములను సమానంగా తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ప్రెస్ జేఏసీ అధ్యక్షుడు వాసరి రవి మాట్లాడుతూ క్రీడల వల్ల పిల్లలలో గెలవాలనే తపన పెరుగుతుందని అన్నారు. అనంతరం క్రీడల్లోని విజేతలకు మెడల్స్ తో పాటు విన్నర్, రన్నర్ ట్రోఫీలను అందజేశారు. విద్యార్థినిలు ప్రదర్శించిన పిరమిడ్స్, సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్,ప్రిన్సిపాల్ బాలె జయశ్రీ శేఖర్,పాఠశాల అకాడమీ డైరెక్టర్ నిఖిల్ కుమార్,రెండవ వార్డు కౌన్సిలర్ కన్నాక మహేందర్,ప్రెస్ జేఏసీ ప్రధాన కార్యదర్శి కడకుంట్ల జగదీశ్వర్,ఉపాధ్యక్షుడు చింతకుంట సాయికుమార్,సంయుక్త కార్యదర్శి గంగాధరి సురేష్,జేఏసీ సభ్యుడు కిరణ్ రావు,గోపాల్ రెడ్డి,పాఠశాల పోషకులు,ఉపాధ్యాయ బృందం,విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బడా వ్యాపారులకు దేశ సంపదను దోచిపెడుతున్న బీజేపీ

### పేదల సంక్షేమమే లక్ష్యం గా కాంగ్రెస్ పనిచేస్తోంది - పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి



జగిత్యాల మార్చి 4 (ప్రజాకలం జిల్లా ప్రతినిధి): సామాన్యులను పట్టించుకోకుండా బడా వ్యాపారులకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దేశ సంపదను దోచిపెడుతుందని కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి విమర్శించారు.

జగిత్యాల జిల్లా కేంద్రంలోని బీట్ బజార్ లో బిఆరెస్ నుండి కాంగ్రెస్ పార్టీలోకి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు . న్యాలం బాబు,వరద శ్రీనివాస్, వరద శ్రీకాంత్, సమిండ్ల చిరంజీవి, ట్రాక్టర్ అసోసియేషన్ సభ్యులు 100 మంది వివిధ పార్టీలో నుండి కాంగ్రెస్ పార్టీలో చేరగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ సామాన్యులకు ఎం చేసిందని ఓటు ఎందుకు వేయాలని ప్రశ్నించారు. దేశంలో క్రూడాయిల్ ధర తగ్గిన పెట్రోల్ రేట్ తగ్గి0చకుండా సామాన్య ,పేద ప్రజల పైన భారం మోపుతున్నది బీజేపీ ప్రభుత్వమని జీవన్ రెడ్డి పేర్కొన్నారు. ప్రతి పేదవారి అకౌంట్లో వేస్తా అన్న 15 లక్షల రూపాయలు ఎంత మంది అకౌంట్ లో వేశారని నిలదీశారు. పెద్ద పెద్ద వ్యాపురులైన ఆదాని, అంబానీలకు వేల కోట్ల రూపాయలు ఎన్ పీఏ అకౌంట్ల ద్వారా మాఫీ చేశారని జీవన్ రెడ్డి ఆరోపించారు. సామాన్య ప్రజలకు, రైతులకు ఒక్క రూపాయి కూడాబీజేపీ రుణమాఫీ చేయలేదని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కూడా ఏం చేసింది, ఏం చేస్తున్నదని ఆలోచించి ఓటు వేయాలన్నారు. పని లేని వేళలో పని కల్పించాలని గొప్ప ఆలోచనతో కాంగ్రెస్ ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని అమలు చేస్తే ఈ ప్రభుత్వం దాని నీరుగార్చే విదంగా చేస్తుందని అన్నారు. రాష్ట్రంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారెంటీ పథకాలు పేద ప్రజలకు అందించడమే లక్షంగా అమలు చేస్తోంది అని అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన తదుపరి మొదట మహిళలకు ఉచిత బస్ సౌకర్యంతో పాటు ఆరోగ్యశ్రీ పథకం 3 లక్షల నుండి 10 లక్షల వరకు పెంపు , 500 రూపాయలకే సిలిండర్ పథకం అమలు చేస్తున్నామన్నారు.గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల ఫ్రీ విద్యుత్ పథకంల పేద ప్రజల అభివృద్ధి ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో కొత్త మోహన్, గిరి నాగభూషణం, గుంటి జగదీశ్వర్, ఆకుల నాగరాజు రజినీకాంత్,తదితరులు పాల్గొన్నారు.



## డిగ్రీ లెక్చరర్ ఉద్యోగం సాధించిన యువతికి ఘన సన్మానం



మెట్ పల్లి, మార్చి 4 (ప్రజాకలం ప్రతినిధి) : ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన ఫలితాల్లో డిగ్రీ లెక్చరర్ ఉద్యోగం సాధించిన పట్టణానికి చెందిన సీహెచ్ సాయి శిల్పను స్థానికులు ఘనంగా సన్మానించారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఫలితాలలో రాష్ట్రస్థాయిలో రెండో ర్యాంకు సాధించి ఉద్యోగం పొందడం పట్ల హార్షం వ్యక్తం చేస్తూ సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు పలువురు పాల్గొన్నారు.

## కోరుట్ల నియోజకవర్గం లో గృహజ్యోతి పథకం ప్రారంభం:





మెట్ పల్లి, మార్చి 4 (ప్రజాకలం ప్రతినిధి) :మెట్టుపల్లి డబల్ బెడ్ రూమ్ అర్బన్ హౌసింగ్ కాలనీ లో గ్రహజ్యోతి పథకాన్ని ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్ లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ పథకం ఉద్దేశం మంచిదేనని దానిని ఉపయోగించుకోవాలని సూచించారు.స్థానిక కౌన్సిలర్ ఫర్జానా బేగం షాకీర్ సిద్ధికి మాట్లాడుతూ ఆరు గ్యారంటీలలో భాగంగా 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అమలు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి మరియు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గారికి కృతజ్ఞతలు తెలిపారు.కోరుట్ల నియోజకవర్గంలో మొత్తం 93065 గృహ సర్వీసులకు గాను 47997 మంది అంటే సుమారు 52 శాతం గృహజ్యోతి పథకం కింద పొందనున్నారని మెట్పల్లి డీఈ తిరుపతి తెలిపారు. ఇంకా నమోదు చేసుకొనని వారు స్థానిక మున్సిపల్ కార్యాలయంలో చేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సుజాత, వైస్ చైర్మన్ చంద్రశేఖర రావు, మెట్టుపల్లి ఏడీఈ మనోహర్, ఏఏవో శంకర్, ఏఈ లు రవి, అమరేందర్, నవీన్, విద్యుత్ సిబ్బంది, స్పాట్ బిల్లర్లు మరియు సుమారు 150 మంది లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఘనంగా కేరళ హైస్కూల్ వార్షికోత్సవం

### పాల్గొన్న ఎంఎల్ఏ ఆది శ్రీనివాస్



రుద్రంగి, మార్చి 05, (ప్రజాకలం ప్రతినిధి) రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి కేరళ ఇంగ్లీష్ హై స్కూల్ 27వ వార్షికోత్సవ వేడుకలు మరియు వీడ్కోలు సమావేశం సోమవారం నిర్వహించారు. ఇట్టి వేడుకలకు ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. విద్యార్థి దశ చాలా ముఖ్యమైనదని స్కూల్లో టీచర్లు చెప్పేది ఇంట్లో తల్లిదండ్రులు చెప్పేది క్రమశిక్షణతో విని చదివినట్లైతే మీ భవిష్యత్తు బాగుంటుందని అన్నారు. మొబైల్ ఫోన్లకు, చెడు అలవాట్లకు విద్యార్థులు దూరంగా ఉంటూ చదువుపై శ్రద్ధ వహించాలని సూచించారు. గత 27 సంవత్సరాలుగా ఎంతోమంది విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూన్న కేరళ స్కూల్ యాజమాన్యనికి ఉపాధ్యాయ బృందానికి వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. రుద్రంగి హై స్కూల్లో చదివిన జ్ఞాపకాలను విద్యార్థులతో పంచుకున్న ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అనంతరం పదవ తరగతి విద్యార్థులు రానున్న పరీక్షల్లో బాగా చదివి మంచి ఉత్తీర్ణత సాధించి గ్రామానికి స్కూల్ కి మంచి గుర్తింపు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ బాబు నంబియర్, ప్రిన్సిపాల్ లతిక, మాజీ సర్పంచ్ తర్రె ప్రభాలత మనోహర్, యూనియన్ బ్యాంక్ మేనేజర్ బాను, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ బుగ్గ రాజరాజేశ్వర స్వామి జాతరను విజయవంతం చేయండి



రుద్రంగి, మార్చి 05,(ప్రజాకలం ప్రతినిధి) రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలకేంద్రంలోని అటవీ ప్రాంతంలో వెలసిన శ్రీ బుగ్గ రాజరాజేశ్వర స్వామి కల్యాణం జాతర మహోత్సవాన్ని విజయవంతం చేయాలని ఆలయ ఉత్సవ కమిటి సభ్యులు కోరారు. ఈ సందర్భముగా స్వామి వారి కళ్యాణ ముహూర్త పత్రికను సోమవారం విడుదల చేసారు. ప్రతి సంవత్సరం మహా శివరాత్రి సందర్భంగా నిర్వహించే శ్రీ బుగ్గ రాజరాజేశ్వర స్వామి జాతర తేదీని వేద పండితులచే నిర్ణయించి ముహూర్త పత్రికను విడుదల చేశారు. 8వ తేదీన స్వామివారి పుణ్యవచనం కల్యాణ మహోత్సవం 9వ తేదీన స్వామివారి అభిషేకం జాతర అన్నదానం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఇట్టి జాతర మహోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని అలాగే ఆలయ అభివృద్ధి కి ప్రతి ఒక్కరు సహకరించాలని ఉత్సవ కమిటీ సభ్యులు కోరారు.




## తెలంగాణకు ₹7,200 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టుల బహుమానం

### శంఖుస్థాపన

**NH-65 పూణే - హైదరాబాద్ (సంగారెడ్డి క్రాస్ రోడ్ - మదీనాగూడ) సెక్షన్ ఆరు వరుసల రహదారి నిర్మాణం**

(పొడవు : 30 కి.మీ. I వ్యయం : ₹1300 కోట్లు)

- అంతర్రాష్ట్ర అనుసంధానం ద్వారా మెరుగైన భద్రత సౌకర్యం మరియు ప్రయాణ సమయం తగ్గుదల.
- ఈ ప్రాంతంలోని IT, పారిశ్రామిక కారిడార్ మరియు IIT వంటి విద్యాసంస్థలకు మెరుగైన కనెక్టివిటీ.

### ప్రారంభోత్సవం & జాతికి అంకితం

**NH-161, కంది - రాంసాన్‌పల్లి సెక్షన్ నాలుగు వరుసల రహదారి నిర్మాణం**

(పొడవు : 40 కి.మీ. I వ్యయం : ₹1540 కోట్లు)

- తెలంగాణ, మహారాష్ట్ర మరియు మధ్యప్రదేశ్ రాష్ట్రాల మధ్య అవాంతరము లేని, సురక్షితమైన మరియు వేగవంతమైన ప్రయాణం.
- నాందేడ్‌లోని పుణ్యక్షేత్రాలకు మెరుగైన కనెక్టివిటీ ద్వారా పర్యాటక మరియు ఉపాధి అవకాశాలు మెరుగుపడుతాయి.
- హైదరాబాద్ –నాందేడ్ మధ్య ప్రయాణ సమయం సుమారు మూడు గంటలు మరియు కర్బన్ ఉద్గారాల తగ్గుదల.

**NH-167 మిర్యాలగూడ - కోదాడ అప్‌గ్రేడేషన్‌తో 2 లేన్ పేవ్డ్ షోల్డర్ రహదారి నిర్మాణం**

(పొడవు : 47 కి.మీ. I వ్యయం : ₹320 కోట్లు)

- ప్రజలకు అవాంతరాలు లేని ప్రయాణం, వ్యవసాయ మరియు ఉత్పాదక ఉత్పత్తులు మొదలైన వాటికి తక్కువ ఖర్చుతో వేగవంతమైన ప్రయాణం.
- ఆంధ్రప్రదేశ్ – తెలంగాణ రాష్ట్రాల మధ్య మెరుగైన అనుసంధానం ద్వారా ఆ ప్రాంత ప్రజల సామాజిక, ఆర్థిక అభివృద్ధి పెరుగుతుంది.

**పౌర విమానయాన పరిశోధన సంస్థ (CARO) కేంద్రం**

(వ్యయం : ₹350 కోట్లు)

- యువతకు ఉపాధి అవకాశాలను సృష్టిస్తూనే విమానయాన రంగంలో స్టార్టప్‌లు మరియు ఆవిష్కరణలను ప్రోత్సహిస్తుంది.
- మేక్-ఇన్-ఇండియా భావన ద్వారా పారిశ్రామిక, విద్య మరియు పరిశోధన సంస్థలకు సహకారం మరియు ప్రోత్సాహం. ఇది AAI ని ప్రపంచంలో స్వీయ ఆధారిత వ్యవస్థగా, సొంత పరిశ్రమగా ఎదగటానికి ప్రోత్సహిస్తుంది.

**పారాదీప్ - హైదరాబాద్ పైప్‌లైన్**

(వ్యయం : ₹3340 కోట్లు)

- పారాదీప్ రిఫైనరీ నుండి విశాఖపట్నం, అచ్యుతాపురం, విజయవాడ (ఆంధ్రప్రదేశ్‌లో) మరియు హైదరాబాద్ సమీపంలోని మల్కాపూర్ వరకు తక్కువ రవాణా ఖర్చుతో పెట్రోలియం ఉత్పత్తులు సరఫరా.
- కర్బన పాదముద్రలో సంవత్సరానికి 66,598 టన్నుల $CO_2$ ఉద్గారాల తగ్గింపు మరియు రవాణా రంగంలో ఖర్చు ఆదా.

**సనత్‌నగర్ - మౌలా అలి మార్గంలో డబ్లింగ్, విద్యుదీకరణతోపాటు ఆరు కొత్త స్టేషన్ల భవనాలు**

(వ్యయం : ₹340 కోట్లు)

- ప్యాసింజర్ రైళ్ల ప్రవేశానికి మార్గం సుగమం.
- నగరం లోని కొత్త ప్రాంత ప్రజలకు మొదటిసారిగా ప్యాసింజర్ రైలు సౌకర్యం.
- ప్రత్యామ్నాయ రైలు మార్గాన్ని అందించడం ద్వారా ప్రయాణీకులు మరియు రైళ్ల రద్దీ తగ్గుతుంది.
- మెరుగైన రవాణా సౌకర్యంతో ప్రజల సామాజిక-ఆర్థిక అభివృద్ధికి దోహదపడుతుంది.

**ఘట్‌కేసర్ - లింగంపల్లి వయా మౌలా అలి - సనత్‌నగర్ ల మధ్య కొత్త MMTS రైలు సర్వీస్ ఫ్లాగ్-ఆఫ్**

- సబర్బన్ విభాగంలో ప్రస్తుతం ఉన్న 90 కి.మీ నుండి 124 కి.మీలకు విస్తరణ.
- నగరం యొక్క తూర్పు మరియు పశ్చిమ ప్రాంతాల మధ్య అనుసంధానం.
- సురక్షిత, వేగవంతమైన మరియు మెరుగైన ఆర్థిక రవాణా అందిస్తుంది.
- విద్యార్థులు, మహిళలు, ఉద్యోగులు చిరు వ్యాపారులు మరియు ప్రయాణీకులకు ప్రయోజకరం.

## నరేంద్ర మోదీ

**భారత ప్రధాన మంత్రి**

వారి అమృత హస్తాల మీదుగా

**మంగళవారం, 05 మార్చి, 2024 | ఉదయం10:30 | పటేల్‌గూడ, సంగారెడ్డి, తెలంగాణ**

వీరి ఘనమైన సమక్షంలో

**డా. తమిళిసై సౌందరరాజన్**
గవర్నర్, తెలంగాణ

**అనుముల రేవంత్ రెడ్డి**
ముఖ్యమంత్రి, తెలంగాణ

**నితిన్ జయరామ్ గడ్కరి**
కేంద్ర రోడ్డు రవాణా మరియు రహదారుల శాఖ మంత్రి

**అశ్విని వైష్ణవ్**
కేంద్ర రైల్వే, కమ్యూనికేషన్ల మరియు ఎలక్ట్రానిక్స్ & ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ శాఖ మంత్రి

**హర్దీప్ సింగ్ పూరి**
కేంద్ర హౌసింగ్ & పట్టణ వ్యవహారాల మరియు పెట్రోలియం & సహజ వాయువు శాఖ మంత్రి

**జి. కిషన్ రెడ్డి**
కేంద్ర సాంస్కృతిక, పర్యాటక మరియు ఈశాన్య ప్రాంతం అభివృద్ధి శాఖ మంత్రి

**జ్యోతిరాదిత్య ఎం. సింధియా**
కేంద్ర పౌర విమానయాన మరియు ఉక్కు శాఖ మంత్రి

**జనరల్ (డా.) వి. కె. సింగ్ (రిటైర్డ్)**
కేంద్ర సహాయ రోడ్డు రవాణా & రహదారులు మరియు పౌర విమానయానం శాఖ మంత్రి

**కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి**
రోడ్లు & భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి, తెలంగాణ ప్రభుత్వం

**ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి**
నీటిపారుదల & CAD, ఆహార & పౌర సరఫరాల శాఖ మంత్రి, తెలంగాణ ప్రభుత్వం

**దామోదర్ రాజనర్సింహ**
వైద్య, ఆరోగ్య & కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి, తెలంగాణ ప్రభుత్వం

**డా. గడ్డం రంజిత్ రెడ్డి**
పార్లమెంటు సభ్యులు (లోక్ సభ)

**బి. బి. పాటిల్**
పార్లమెంటు సభ్యులు (లోక్ సభ)

**బి. లింగయ్య యాదవ్**
పార్లమెంటు సభ్యులు (రాజ్య సభ)

**గూడెం మహిపాల్ రెడ్డి**
శాసన సభ్యులు, పటాన్‌చెరు

((•)) DD న్యూస్ లో ప్రత్యక్ష ప్రసారం వీక్షించండి

CBC 37107/15/0053/2324

# అనంతలో తమ్ముళ్ల చివరి ప్రయత్నాలు

అనంతపురం : ఉమ్మడి అనంతపురం జిల్లా టీడీపీ నేతలకు టికెట్ టెన్షన్ నెలకొంది. ఇప్పటికే ఆ పార్టీ అధినేత చంద్రబాబు జిల్లా వ్యాప్తంగా 70 శాతం మంది అభ్యర్థులను ఖరారు చేశారు. మొత్తం 14 అసెంబ్లీ నియోజకవర్గాలు, 2 పార్లమెంట్ స్థానాలుండగా.. తొలి జాబితాలో 8 నియోజకవర్గాల్లో అభ్యర్థులను ఖరారు చేశారు. దీంతో మిగిలిన నియోజకవర్గాల్లో ఎవరిని ప్రకటిస్తారోనని సర్వత్రా ఆసక్తి నెలకొంది. తెలుగుదేశం, జనసేన కూటమిలో అభ్యర్థులు ఎవరన్నది ఇంకా స్పష్టత లేకపోవడంతోనే మిగిలిన నియోజక వర్గాల్లో అభ్యర్థులను చంద్రబాబు ప్రకటించడం లేదని విస్తృతంగా ప్రచారం జరుగుతోంది. టీడీపీ – జనసేన కూటమి, బీజేపీతో పొత్తు కుదిరితే జిల్లాలో కొన్ని స్థానాల్లో బీజేపీ పోటీ చేసే అవకాశం కూడా ఉంది. దీనికి అనుగుణంగానే జిల్లాలోని కొన్ని నియోజకవర్గాల్లో ఆయా పార్టీలకు సంబంధించిన నేతలు వారి అధినేతల ముందు వారి బయోడేటా ఉంచి తమకి టికెట్లు కేటాయించాలని పట్టుబడుతున్నారు. ఈ క్రమంలోనే రెండో జాబితాపై తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ఇప్పటికే ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా రాప్తాడు, హిందూపురం, పెనుగొండ, తాడిపత్రి, ఉరవకొండ, మడకశిర, రాయదుర్గం, శింగనమల, కళ్యాణదుర్గం నియోజకవర్గం అభ్యర్థులు ఖరారు కాగా.. మిగిలిన నియోజకవర్గాల్లో అభ్యర్థులను ప్రకటించలేదు. అనంత అర్బన్ ఇంఛార్జీగా ఉన్న వైకుంఠం ప్రభాకర్ చౌదరి మొదటి లిస్టులో తన పేరు రాకపోవడంతో తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. ఈ స్థానంపై జనసేన నేతలు కూడా తీవ్ర ఆశలు పెట్టుకున్నారు. ఈ మేరకు జనసేనాని పవన్ పై వారు ఒత్తిడి తెస్తున్నట్లు తెలుస్తోంది. అర్బన్ నియోజకవర్గంలో బలిజ సామాజిక వర్గం ఎక్కువగా ఉండటమే ఇందుకు ప్రధాన కారణంగా కనిపిస్తోంది. గతంలో చంద్రబాబు కదిరి పర్యటనలో మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ను ఆశీర్వదించాలని ప్రజలని ఉద్దేశించి ప్రసంగించారు. దీంతో దాదాపుగా కదిరి టీడీపీ అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే ఆయన ఖరారైనట్లు తేలిపోయింది. అనూహ్యంగా మొదటి జాబితాలో కందికుంట వెంకటప్రసాద్ పేరు లేకపోవడంతో అందర్నీ ఆశ్చర్యానికి గురి చేసింది. ఇప్పటికే అక్కడ వైసీపీ ముస్లిం సామాజిక వర్గానికి చెందిన ఈనయ్ తుల్లను ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించడంతో సామాజిక సమీకరణాల నేపథ్యంలో తెలుగుదేశం కూడా ముస్లిం నేతనే బరిలోకి దించాలని ఆలోచన ఉన్నట్లు తెలుస్తోంది. అటు, గుంతకల్లు నియోజకవర్గం ఇంఛార్జీగా ఉన్న జితేంద్ర గౌడ్ తనకే టికెట్ వస్తుందని ధీమాగా ఉన్న తరుణంలో తొలి జాబితాలో తన పేరు లేకపోవడంతో తీవ్ర నిరాశకు గురయ్యారు. అటు, మంత్రి గుమ్మనూరు జయరాం వైసీపీని వీడుతారన్న ప్రచారం ఊపందుకున్న క్రమంలో ఆయన కూడా టీడీపీ తరఫున ఎమ్మెల్యే టికెట్ ఆశిస్తున్నట్లు సమాచారం.

ఆయన గత కొంతకాలంగా వైసీపీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. దీంతో సర్వత్రా ఆసక్తి నెలకొంది. అటు, బీసీ సామాజికవర్గం ఎక్కువగా ఉన్న గుంతకల్లు నియోజకవర్గంలోనూ అభ్యర్థి ఖరారు విషయంలో ఉత్కంఠ నెలకొంది. ప్రశాంతతకు మారుపేరైన పుట్టపర్తి నియోజకవర్గంలోనూ రాజకీయ వేడి పెరిగింది. నియోజకవర్గంలో అన్ని తానై చూసుకునే మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డికి టికెట్ రాదనే ప్రచారం జరుగుతోంది. తొలి జాబితాలో ఆయన పేరు లేదు. అయితే, వడ్డే సామాజిక వర్గానికి చెందిన మరో నేత కూడా టీడీపీ నుంచి పుట్టపర్తి టికెట్ ఆశిస్తున్న పరిస్థితి కనిపిస్తుంది. పల్లె రఘునాథ్ రెడ్డికే పుట్టపర్తి టికెట్ ఇస్తారా లేక వారి కుటుంబ సభ్యులకు కేటాయిస్తారా.? అనే దానిపై రెండో జాబితాలో స్పష్టత వచ్చే అవకాశం ఉంది. రాష్ట్రంలోనే చర్చనీయాంశంగా ఉన్న ధర్మవరం నియోజకవర్గంలో ఈసారి ఎవరు పోటీలో ఉంటారా అనేది ఉత్కంఠగా మారింది. 2019 ఎన్నికల అనంతరం మాజీ ఎమ్మెల్యే వరదాపురం సూరి టీడీపీని వీడి బీజేపీ కండువా కప్పుకొన్నారు. ఈ నియోజకవర్గానికి పరిటాల శ్రీరామ్ ను ఇంఛార్జీగా చంద్రబాబు నియమించారు. ప్రస్తుతం ఆ టికెట్ ను మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ సైతం ఆశిస్తున్నారు. దీంతో శ్రీరామ్ కు టికెట్ గండం పొంచి ఉందనే ప్రచారం సాగుతోంది. అయితే, గోనుగుంట్ల ఏ పార్టీ నుంచి పోటీ చేస్తారో ఇంకా స్పష్టత లేదు. జనసేన టీడీపీ కూటమితో బీజేపీ పొత్తు కుదిరితే ధర్మవరం టికెట్ ను బీజేపీ తరఫున గోనుగుంట్లకు కేటాయిస్తారనే ప్రచారం జోరందుకుంది. మరోవైపు, టీడీపీ నుంచి కూడా పోటీ చేస్తారనే ప్రచారం సాగుతోంది. ఏది ఏమైనప్పటికీ చంద్రబాబు రెండో జాబితా విడుదల చేసేంతవరకు ఈ నియోజకవర్గాల్లో స్పష్టత వచ్చే అవకాశం కనిపించటం లేదు. నియోజకవర్గాల్లో నేతలు మాత్రం ఎవరికి వారు టికెట్ తమదేనని ధీమా వ్యక్తం చేస్తున్నారు.

# పెందుర్తిలో ట్రాయాంగిల్ ఫైట్ తప్పదా?

విశాఖపట్టణం : ఉమ్మడి విశాఖ జిల్లాలోని మరో నియోజకవర్గం పెందుర్తి. ప్రస్తుతం ఈ నియోజకవర్గంలో 2.11,366 మంది ఓటర్లు ఉన్నారు. వీరుల పురుష ఓటర్లు 1,02,179 మంది కాగా, మహిళా ఓటర్లు 1,09,182 మంది ఉన్నారు. ఇప్పటి వరకు ఈ నియోజకవర్గంలో 13 సార్లు ఎన్నికలు జరగగా, నాలుగు సార్లు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు, నాలుగు సార్లు తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు విజయం సాధించారు. ఒకసారి ప్రజారాజ్యం పార్టీ, మరోసారి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఎక్కడ విజయం సాధించారు. పెందుర్తి నియోజకవర్గంలో తొలిసారిగా 1967 లో ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో స్వతంత్ర పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన జి బుచ్చి అప్పారావు విజయం సాధించారు. తన సమీప ప్రత్యర్థి కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసిన అల్లు దశావతారంపై 5629 ఓట్ల తేడాతో విజయాన్ని దక్కించుకున్నారు. 1972లో జరిగిన ఎన్నికల్లో ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేసిన ఏఎస్ఆర్ ఉప్పలపాటి విజయం సాధించారు. తన సమీప ప్రత్యర్థిగా కాంగ్రెస్ పార్టీ నుంచి బరిలోకి దిగిన బిఏ గొర్రెపాటిపై 7036 ఓట్ల తేడాతో గెలుపొందారు. 1978లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసిన జి అప్పన్న విజయం సాధించారు. తన సమీప ప్రత్యర్థి సిపిఎం నుంచి పోటీ చేసిన ఐ.ఎస్ గంగాధర రెడ్డిపై 10,047 ఓట్ల తేడాతో విజయం దక్కించుకున్నారు. 1980లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసిన డి సత్యనారాయణ తన సమీప కృతజ్ఞతలు ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేసిన పి సింహాచలంపై 5527 ఓట్ల తేడాతో గెలుపొందారు. 1983లో జరిగిన ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ నుంచి పోటీ చేసిన పి అప్పల నరసింహంపై ఇక్కడ విజయం సాధించారు. తన సమీప ప్రత్యర్థి కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసిన డి సత్యనారాయణపై 32,355 ఓట్ల తేడాతో విజయాన్ని దక్కించుకున్నారు. 1985లో జరిగిన ఎన్నికల్లో టిడిపి నుంచి పోటీ చేసిన ఏ రామచంద్రరావు ఇక్కడ విజయాన్ని సాధించారు. తన సమీప ప్రత్యర్థి కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసిన జి గురునాథరావుపై 9209 ఓట్ల తేడాతో విజయాన్ని నమోదు చేశారు. 1989లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసిన జి గురునాధరావు ఇక్కడ విజయం దక్కించుకున్నారు. టిడిపి నుంచి పోటీ చేసిన పి సింహాచలంపై 13,903 ఓట్ల తేడాతో ఆయన విజయం సాధించారు. 1994లో జరిగిన ఎన్నికల్లో సిపిఐ నుంచి పోటీ చేసిన ఎం ఆంజనేయులు గెలుపొందారు. తన సమీప ప్రత్యర్థి కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసిన డి శ్రీనివాస్ పై 30,987 ఓట్ల తేడాతో విజయాన్ని దక్కించుకున్నారు. 1999లో జరిగిన ఎన్నికల్లో టిడిపి నుంచి పోటీ చేసిన పి గణబాబు ఇక్కడ విజయం సాధించారు. తన సమీప ప్రత్యర్థి కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసిన డి శ్రీనివాస్ పై 23,589 ఓట్ల తేడాతో విజయాన్ని నమోదు చేశారు. 2004లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసిన పి గురుమూర్తి రెడ్డి తన సమీప ప్రత్యర్థి టిడిపి నుంచి పోటీ చేసిన జి నాగమణిపై 18,150 ఓట్ల తేడాతో గెలుపొందారు. 2009 ఎన్నికల్లో ప్రజారాజ్యం పార్టీ నుంచి పోటీ చేసిన పి రమేష్ బాబు కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసిన తన సమీప ప్రత్యర్థి గండి బాబ్జి పై 3,272 ఓట్ల తేడాతో గెలుపొందారు. 2014లో జరిగిన ఎన్నికల్లో టిడిపి నుంచి పోటీ చేసిన బండారు సత్యనారాయణమూర్తి తన సమీప ప్రత్యర్థి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసిన గండి బాబ్జి పై 18,648 ఓట్ల తేడాతో విజయాన్ని దక్కించుకున్నారు. 2019లో జరిగిన ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి అభ్యర్థిగా బరిలోకి దిగిన అదీప్ రాజు అన్నపురెడ్డి విజయం సాధించారు. తన సమీప ప్రత్యర్థి టిడిపి నుంచి పోటీ చేసిన బండారు సత్యనారాయణమూర్తి పై 28 860 ఓట్ల తేడాతో విజయాన్ని దక్కించుకున్నారు. వచ్చే ఎన్నికల్లో ఇక్కడ పోటీ చేసేందుకు అధికార, ప్రతిపక్ష పార్టీల నుంచి పలువురు అభ్యర్థులు పోటీపడుతున్నారు. అధికార వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యే అదీప్ రాజ్ మరోసారి పోటీ చేసేందుకు ఆసక్తి చూపిస్తుండగా మరో ఇద్దరు నేతలు కూడా సీటు కోసం ప్రయత్నాలు సాగిస్తున్నారు. తెలుగుదేశం పార్టీ నుంచి మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి మరోసారి ఇక్కడ బరిలోకి దిగేందుకు సిద్ధపడుతున్నారు. జనసేన పార్టీ ఈ సీటును ఆశిస్తోంది. జనసేన పార్టీ నుంచి పంచకర్ల రమేష్ బాబు తీవ్రస్థాయిలో ప్రయత్నాలను సాగిస్తున్నారు. కూటమి అభ్యర్థిగా ఇక్కడ ఎవరు పోటీ చేస్తారన్న దానిపై ఆసక్తి నెలకొంది. చూడాలి 2024 ఎన్నికల్లో ఎక్కడ ఏ పార్టీ జెండా ఎగరబోతుందో.

# ఎన్నికల బరిలోకి... సునీత...?



కడప : వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసు 2019 ఎన్నికల సమయంలో కీలక అంశంగా ఉంది. ఎన్నికల షెడ్యూల్ వచ్చిన తర్వాత నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమయ్యే సమయంలో హత్య జరిగింది. అప్పటికే చీఫ్ సెక్రటరీతో పాటు డీజీపీ, ఇంటలిజెన్స్ చీఫ్‌లను కూడా ఈసీ బదిలీ చేసింది. కడప ఎస్పీని కూడా మార్చేశారు. దీంతో ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు నిస్సహాయుడయ్యారు. తర్వాత ఓడిపోయారు. సీఎం జగన్ అధికారంలోకి వచ్చారు. వివేకా హత్య కేసులో చంద్రబాబుపైనే వైసీపీ ఆరోపణలు చేసింది ఈ ఎన్నికల్లోనూ అదే అంశం హాట్ టాపిక్ అవుతోంది. ఇప్పటి వరకూ నిందితుల్ని పట్టుకోలేకపోవడతో పాటు సీబీఐ విచారణకు ఆదేశించినా పురోగతి లేకపోవడంతో.. ప్రజామద్దతు, ప్రజా తీర్పు కావాలని.. ప్రజల ముందుకు వెళ్లేందుకు వివేకా కుమార్తె సునీత సిద్ధమయ్యారు. తన తండ్రి వివేకానందరెడ్డిని చంపేసి తాను రాక ముందే అంత్యక్రియలు చేయాలనుకున్న వారిని వదిలి పెట్టేది లేదని షర్మిల అంటున్నారు. ఎన్ని ఒత్తిళ్లకు గురైనా ఆమె నితంతర పోరాటం చేస్తున్నారు. న్యాయస్థానంలోనూ ఆమెకు ఊరట లభించలేదు. అవినాష్ రెడ్డి బెయిల్ రద్దు పిటిషన్ పై సుప్రీంకోర్టులో వాదనలు కూడా జరగడం లేదు. ఇదే సమయంలో మరోసారి ఎన్నికలు ముంచుకొచ్చేశారు. ఈ సమయంలో ఢిల్లీలో ప్రెస్ మీట్ పెట్టిన సునీతా రెడ్డి సోదరుడు జగన్ పై కూడా అనుమానాలు వ్యక్తం చేశారు. జగన్ మోహన్ రెడ్డిని కూడా సీబీఐ ప్రశ్నించాలని కోరుతున్నారు. అంతే కాదు జగన్ మోహన్ రెడ్డి పార్టీకి ఓటేయవద్దని కూడా పిలుపునిచ్చారు. సునీత ప్రెస్ మీట్ ఏపీ రాజకీయాల్లో సంచలనం అయింది. ఢిల్లీలో నిర్వహించిన ప్రెస్ మీట్‌లో సునీత ప్రజా తీర్పు, ప్రజల మద్దతు కావాలని అడిగారు. ప్రజల్లోకి వెళ్లేందుకు సిద్ధమయ్యానని తెలిపారు. అయితే ఏ రూపంలో వెళ్లాలో ఇంకా నిర్ణయించుకోలేదన్నారు. కానీ సునీత ఎన్నికల్లో పోటీ చేసే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది. షర్మిల ఏపీ పీసీసీ చీఫ్ బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆమె కూడా కాంగ్రెస్ లోకి వెళ్తారని అనుకున్నారు. ఈ దిశగా ఓ సారి చర్చలు కూడా జరిపారు. కానీ కాంగ్రెస్ లో చేరికపై ఎలాంటి సంకేతాలు ఇవ్వలేదు. ఎన్నికల్లో కాంగ్రెస్ తరపున పోటీ చేయడం కన్నా స్వతంత్రంగా పోటీ చేస్తే అందరి మద్దతు లభిస్తుందన్న అంచనాలో ఉన్నారని అటున్నారు. ఓ పార్టీ తరపున బరిలోకి దిగితే ఇతర పార్టీలు మద్దతు ఇవ్వవు. వివేకానందరెడ్డి హత్య విషయంలో జగన్మోహన్ రెడ్డి నిందితుల్ని కాపాడే ప్రయత్నం చేస్తున్నారని అన్ని పార్టీలు విమర్శిస్తున్నాయి. పైగా ప్రధాన నిందితుడిగా ఆరోపిస్తున్న అవినాష్ రెడ్డి ఎంపీగా బరిలోకి దిగే అవకాశం ఉంది. అందుకే సునీత లేదా ఆమె తల్లి అక్కడి నుంచి స్వతంత్రంగా పోటీ చేస్తే బాగుంటుందని అప్పుడు ప్రజలు నిందితుల వైపు లేరని.. బాధితుల వైపే ఉన్నారని అర్థమవు తుందని భావిస్తున్నారు. వైఎస్ వివేకానందరెడ్డి ఉన్నంత కాలం ఎప్పు?డూ వైఎస్ సునీత రాజకీయాల జోలికి రాలేదు. ఆమె వైద్యురాలు. హైదరాబాద్‌లో ఓ ప్రముఖ కార్పొరేట్ ఆస్పత్రిలో పని చేస్తూ ఉంటారు. తన వృత్తికే ఎక్కువ సమయం కేటాయిస్తారు. రాజకీయాల్లో ఎప్పుడూ ఆమె ప్రస్తావన రాలేదు. కానీ ఇటీవలి కాలం వరకూ రాలేదు. వివేకా హత్య నిందితులను.. రాజకీయం ద్వారా సొంత బంధువులే రక్షించాలనుకోవడంతో ఆమె ప్రజా మద్దతు కోరాలనుకుంటున్నారని అంటున్నారు. ఈ కేసు విషయంలో నిందితులు సునీతతో పాటు ఆమె తల్లిపైనా సోషల్ మీడియాలో పలు రకాల నిందలు వేశారు. ఈ క్రమంలో వారు పోరాటానికి దిగాలని నిర్ణయించుకున్నట్లుగా తెలుస్తోంది.

# ఏపీలో బీజేపీ ఒంటరి పోరా..

విజయవాడ : ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికలకు సమయం దగ్గర పడుతున్న వేళ రాజకీయాలు రసకందాయంలో పడుతున్నాయి. ఏపీ ఎన్నికల్లో బీజేపీ ఒంటరిగా పోటీ చేసే ఆలోచన చేస్తున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. హైదరాబాద్ శివార్లలో పార్టీ కీలక నేతలు సమావేశమై ఇందుకు సంబంధించి చర్చలు జరిపినట్లు తెలుస్తోంది. ఢిల్లీ నుంచి వచ్చిన కొంత మంది నేతలు.. ఏపీ బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరి సహా ఏపీకి చెందిన పలువురు నేతలను కలిసి ఈ అంశంపై చర్చించినట్లు సమాచారం. ఏపీలో బీజేపీ –టీడీపీ –జనసేన కలిసి పోటీ చేస్తాయని భావిస్తుండగా.. తాజా పరిణామం రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. టీడీపీ–జనసేన కలిసి పోటీ చేయాలని నిర్ణయించారు. ఉమ్మడి జాబితా విడుదల చేయడమే కాకుండా, ఉమ్మడిగా బహిరంగ సభలు కూడా నిర్వహిస్తున్నారు. మరోవైపు.. బీజేపీ కూడా తమతో కలిసి పనిచేస్తుందని జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ కొంత కాలంగా దీమాగా చెబుతూ వస్తున్నారు. అంతేకాదు, టీడీపీతో కలిసి పనిచేసేందుకు ఢిల్లీ పెద్దలను ఒప్పించడానికి తాను తిట్లు కూడా తినాల్సి వచ్చిందంటూ పరోక్షంగా వ్యాఖ్యలు చేశారు. ఇలాంటి పరిస్థితుల నేపథ్యంలో బీజేపీ ఒంటరిగా పోటీ చేయాలని భావించడం అటు జనసేనకు, ఇటు టీడీపీకి పెద్ద దెబ్బే అవుతుంది. అంతేకాదు.. టీడీపీ, జనసేన నుంచి వచ్చే నేతలను, టికెట్లు రాని వారిని తమ పార్టీలో చేర్చుకునేందుకు బీజేపీ సిద్ధమవుతున్నట్లు సమాచారం. ఏపీలో 175 అసెంబ్లీ స్థానాలకు 25 ఎంపీ స్థానాలకు పోటీ చేసే అభ్యర్థుల జాబితాను సిద్ధం చేయాలని రాష్ట్ర నాయకత్వానికి బీజేపీ అధిష్టానం సూచించినట్లు తెలుస్తోంది. ఇప్పటికే బీజేపీ పెద్దలతో చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ పొత్తుల అంశంపై పలుమార్లు చర్చించారు. ఈ చర్చలు ఓ కొలిక్కి రాకముందే జనసేన–టీడీపీ కలిసి 99 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించడం బీజేపీ అధిష్టానానికి ఆగ్రహం తెప్పించిందని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. బీజేపీ జాతీయ నేత శివప్రకాశ్‌జీ నేతృత్వంలో హైదరాబాద్ నగర శివార్లలో సమావేశం ఏర్పాటు చేసినట్లు సమాచారం. ఈ భేటీకి ఏపీ నుంచి 10 మంది ముఖ్య నేతలను మాత్రమే ఆహ్వానించినట్లు తెలుస్తోంది. ఏపీ ఎన్నికలకు సంబంధించి పొత్తులు సహా వివిధ ప్రత్యామ్నాయాలపై సమాలోచనలు జరుపుతున్నట్లు సమాచారం. పొత్తులే కాకుండా, సొంతంగా బలపడేందుకు వ్యూహాలను రచించాలని పార్టీ నేతలకు శివప్రకాశ్‌జీ సూచించినట్లు తెలుస్తోంది. పొత్తుకు బీజేపీ ఆశీస్సులు ఉన్నాయని పవన్ కళ్యాణ్ చెబుతూ వస్తున్నారు. ఒకవేళ బీజేపీ ఒంటరిగా పోటీ చేయాలని నిర్ణయం తీసుకుంటే.. టీడీపీ–జనసేన కూటమి పరిస్థితి ఏమిటి? పవన్ కళ్యాణ్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారు? బీజేపీ విడిగా పోటీ చేస్తే, అది ఎవరికి నష్టం? అనేవి చర్చనీయాంశాలుగా మారాయి. తెలుగు రాష్ట్రాల్లో ఏప్రిల్ మొదటి వారంలో సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ఉండనున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో పొత్తుల అంశంపై బీజేపీ త్వరలోనే ప్రకటన చేసే అవకాశం ఉంది.

# 6 నుంచి ప్రజల్లోకి సీబీఎన్

విజయవాడ : తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా చంద్రబాబు నాయుడు అహర్నిశలు శ్రమిస్తున్నారు. ఆరు పదుల వయసులోనూ విశ్రాంతి ఎరుగక పార్టీ కేడర్ ను ఎన్నికలకు సమాయత్తం చేస్తున్నారు. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 25 పార్లమెంటు నియోజకవర్గాల పరిధిలో రా కదలిరా పేరుతో సభలు నిర్వహిస్తున్న చంద్రబాబు.. ఈనెల ఆరో తేదీ నుంచి మరో సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నారు. ప్రజాగలం పేరుతో మళ్లీ ప్రజల్లోకి వెళ్లేందుకు ఆయన సిద్ధపడుతున్నారు. మార్చి ఆరో తేదీన ప్రారంభం కానున్న ఈ సభలు వరుసగా ఐదు రోజులుపాటు ఐదు ప్రాంతాల్లో భారీ ఎత్తున నిర్వహించేందుకు పార్టీ ఏర్పాటు చేస్తోంది. ప్రజాగలం పేరుతో చంద్రబాబు నాయుడు నిర్వహించనున్న ఈ సభల్లో ప్రజా సమస్యలను ఎలుగెత్తి చాటడంతోపాటు ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి పెద్ద ఎత్తున తీసుకెళ్లాలని తెలుగుదేశం పార్టీ నిర్ణయించింది. అందులో భాగంగానే ఐదు రోజులపాటు భారీ ఎత్తున ప్రజాగలం కార్యక్రమాన్ని అనేక ప్రాంతాల్లో నిర్వహించనున్నారు. ప్రజాగలం కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు వైసిపి బలంగా ఉన్న స్థానాల్లో ఏర్పాటు చేసేందుకు సిద్ధమవుతున్నారు. వైసీపీకి బలమైన స్థానాలను లక్ష్యంగా చేసుకొని ఈ సభలను ఏర్పాటు చేయడం ద్వారా అక్కడ ఉన్న తెలుగుదేశం పార్టీ కేడర్ ను ఉత్తేజితం చేయడమే లక్ష్యంగా చంద్రబాబు అడుగులు వేస్తున్నారు. ఇప్పటికే తెలుగుదేశం పార్టీ, జనసేన కూటమి ఆధ్వర్యంలో తాడేపల్లిగూడెంలో నిర్వహించిన సభ విజయవంతమైందని ఇరు పార్టీలు భావిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే చంద్రబాబు మరో వినూత్న కార్యక్రమం చేపట్టి ప్రజల్లోకి వెళ్లడం ద్వారా కూటమికి వస్తున్న ప్రజాధరనను కొనసాగించే ఉద్దేశంలో ఆయన ఉన్నట్లు చెబుతున్నారు. ఈ సభల్లో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కూడా పాలుపంచుకునేలా చంద్రబాబు వ్యూహరచన చేస్తున్నారు. బిజెపి కూడా కూటమిలో చేరితే ప్రజాగళం సభల్లో బిజెపి నాయకులు కూడా పాల్గొననున్నారు. ప్రస్తుతం తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు నిర్వహిస్తున్న రా కదలిరా సభలు ఈ నెల నాలుగో తేదీతో రాప్తాడులో ముగియనున్నాయి. ఒక్కరోజు విరామం తీసుకుని ఆరో తేదీ నుంచి ప్రజాగళం కార్యక్రమాలను ప్రారంభించనున్నారు. ఐదు రోజులపాటు ఈ కార్యక్రమాలు జరగనున్నాయి. ప్రజాగళం పేరుతో చంద్రబాబు నిర్వహిస్తున్న కార్యక్రమం కర్నూలు జిల్లా నంద్యాలలో తొలిరోజు ఏర్పాటు చేయబోతున్నారు. ఉదయం కర్నూలులో పూర్తయిన వెంటనే మధ్యాహ్నం మైదుకూరులో మరో కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమాలకు భారీ ఎత్తున ప్రజలు వచ్చేలా తగిన ఏర్పాట్లు చేయాల్సిందిగా పార్టీ కేడర్ కు ముఖ్య నాయకుల నుంచి సమాచారాన్ని అందిస్తున్నారు. ఇప్పటికే 25 పార్లమెంటు స్థానాల పరిధిలో నిర్వహించిన రా కదలిరా సభలు విజయవంతం కావడంతో.. ప్రజా గళం కార్యక్రమాన్ని కూడా అంతే స్థాయిలో విజయవంతం చేయడంపై పార్టీ నాయకులు దృష్టి సారించారు. ఇప్పటికే పలు స్థానాలకు అభ్యర్థులను ప్రకటించిన నేపథ్యంలో ఆయా అభ్యర్థులు భారీ ఎత్తున జనాలను సమీకరించేలా పార్టీ అధినాయకత్వం వారికి ఆదేశాలను జారీ చేసింది. ప్రజాగళం సభల తరువాత ఆయా ప్రాంతాల్లో పార్టీ మైలేజీ ఒక్కసారి పెరిగేలా వ్యూహరచన చేస్తున్నారు. ప్రతి సభల్లోను అక్కడ నెలకొన్న సమస్యలను ఎలుగెత్తి చాటడంతోపాటు తాము అధికారంలోకి వస్తే వాటిని ఎలా పరిష్కరిస్తామన్న విషయాలను కూడా చంద్రబాబు వివరించే అవకాశం ఉందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి

# చిత్తూరులో చావో, రేవో

తిరుపతి : చిత్తూరు జిల్లాలో సీట్ల పంచాయతీ టిడిపి హై కమాండ్‌కు సవాలుగా మారింది. అధినేత సొంత జిల్లా చిత్తూరులో 14 అసెంబ్లీ స్థానాలు ఉండగా ఇప్పటికే ప్రకటించిన స్థానాలతో పాటు భవిష్యత్తులో ప్రకటించబోయే నియోజకవర్గాల్లోనూ గందరగోళం నెలకొంది. ఇంకా 7 అసెంబ్లీ సెగ్మెంట్‌లతోపాటు 2 పార్లమెంట్ సీట్లను ప్రకటించాల్సిన టిడిపి హై కమాండ్ పొత్తుల అంశంతో కుస్తీలు పడుతోంది. ఇప్పటికే టిడిపి అధినేత చంద్రబాబు పోటీ చేయబోయే కుప్పంతో పాటు పలమనేరు, చిత్తూరు, గంగాధర నెల్లూరు, నగరి, తంబళ్లపల్లి, పీలేరు నియోజకవర్గాలకు అభ్యర్థులను ప్రకటించారు. చంద్రబాబు మిగతా చోట్ల ఎవరిని బరిలో దింపాలన్న దానిపై మేధోమధనం చేస్తున్నారు. తిరుపతితోపాటు శ్రీకాళహస్తి, సత్యవేడు, చంద్రగిరి, పూతలపట్టు, మదనపల్లి, పుంగనూరు అసెంబ్లీ స్థానాలే కాకుండా.. తిరుపతి, చిత్తూరు పార్లమెంటు స్థానాలకు బరిలో దింపే అభ్యర్థులు ఎవరన్న దానిపై క్లారిటీ ఇవ్వలేక పోతున్నారు. దీంతో పార్టీ ఇన్‌చార్జ్‌లు, ఆశావాహుల్లో గందరగోళం నెలకొంది. ఇప్పటికే ప్రకటించిన నగిరిలో టిడిపి ఇన్‌చార్జ్ గాలి భాను ప్రకాష్‌కు వ్యతిరేకంగా పార్టీ నేతలు కొందరు అసమతి రాగం వినిపిస్తున్నారు. ఇక చిత్తూరులోనూ ఇదే పరిస్తితి ఉంది. చిత్తూరు టిడిపి అభ్యర్థిగా గురజాల జగన్మోహన్‌ను ప్రకటించిన హై కమాండ్ నిర్ణయం బలిజ సామాజికవర్గాల్లో అసంతృప్తికి కారణమైంది. ఈ సామాజిక వర్గానికి చెందిన వైసీపీ సిట్టింగ్ ఎమ్మెల్యే అరణి శ్రీనివాసులుకు ఆ పార్టీ చెక్ పెడితే, బలిజ సామాజిక వర్గం ప్రభావితం చూపే చిత్తూరులో టిడిపి కూడా ఛాన్స్ ఇవ్వకపోవడంతో ఆ సామాజిక వర్గం రోడ్డు ఎక్కింది. ఇక శ్రీకాళహస్తిలో బొజ్జల సుధీర్‌కే టికెట్ అన్న ప్రచారం ఎన్నో రోజులుగా ఉంది. శ్రీకాళహస్తి టిడిపి ఇన్‌చార్జ్‌గా బొజ్జల సుధీర్ ఇప్పటికే జనంలో తిరుగుతూ ఎన్నికల ప్రచారాన్ని చేపట్టగా.. తొలి జాబితాలో ఆయన పేరు లేకపోవడంతో అయోమయం నెలకొంది. దీంతో ఆశావాహులు కొందరు తమకే ఛాన్స్ అన్న ప్రచారాన్ని తెర మీదికి తెస్తున్నారు. ఎవరికి వారు ప్రచారం చేసుకుంటున్నారు. శ్రీకాళహస్తి టికెట్‌పై ఆశలు పెట్టుకున్న మాజీ ఎమ్మెల్యే ౫అ౪ నాయుడు ఉండవల్లిలో ప్రయత్నిస్తుంటే, మరోవైపు పొత్తులో భాగంగా జనసేన, బిజెపిలు హడావిడి చేస్తున్నాయి. ఒక అడుగు ముందుకేసిన జనసేన ఇన్‌చార్జ్ వినూత పార్టీ అభ్యర్థిగా శ్రీకాళహస్తి నుంచి బరిలో ఉంటానని ఏకంగా ప్రచారం చేపట్టింది. మరోవైపు బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ బిజెపి టికెట్ కోసం తీవ్ర స్థాయిలో ప్రయత్నిస్తున్నారు. శ్రీకాళహస్తిలోనే కాదు సత్యవేడులోనూ ఇలాంటి పరిస్థితి నెలకొంది. సిట్టింగ్ ఎమ్మెల్యే ఆదిమూలం వైసీపీకి రాజీనామా చేసి టీడీపీ హై కమాండ్ టచ్‌లోకి వెళ్లడంతో ఇప్పటికే పార్టీ ఇన్‌చార్జ్‌గా ఉన్న హెలెన్ పరిస్థితి ప్రశ్నార్థకంగా మారింది. వైసీపీని వీడిన ఎమ్మెల్యే ఆదిమూలంకు అవకాశం ఇవ్వాలా లేక టిక్కెట్‌ను ఆశిస్తున్న జేడీ రాజశేఖర్, మాజీ ఎమ్మెల్యే తలారి ఆదిత్య లేదంటే మరొకరిని బరిలో దింపాలా అన్న దానిపై నిర్ణయం తీసుకోలేని డైలామాలో పడింది టిడిపి అధిష్టానం. ఇక తిరుపతి విషయం టిడిపికి పెద్ద టాస్క్‌గా మారింది. పొత్తులలో భాగంగా ఏ పార్టీ జెండా తిరుపతిలో ఉండాలో తేల్చకపోతోంది. తిరుపతి టికెట్ టిడిపికా లేక జతకట్టిన జనసేనకా లేదంటే పొత్తుకు సిద్ధమైన కమలం పార్టీకా అన్నది ఆ పార్టీకి కన్ఫ్యూజన్ గా మారింది

## సచివాలయంను,ఉపాధి పనులను తనిఖీ చేసిన ఎంపీడీఓ విజయలక్ష్మి

తుగ్గలి : తుగ్గలి మండలం పరిధిలోని రాంకొండ గ్రామ పంచాయతీలో గల గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని తుగ్గలి ఎంపీడీఓ అధికారిని విజయలక్ష్మి తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా సచివాలయ రికార్డులను పరిశీలించి సచివాలయ సిబ్బందితో వివరాలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా గ్రామ పంచాయతీలో చేపట్టిన మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ విజయలక్ష్మి మాట్లాడుతూ రాంకొండ పరిసర ప్రాంతాలలోని రైతులు ఉపాధి హామీ పనులకింద చేసుకున్నటువంటి హార్టికల్చర్ పండ్ల తోటల సాగును రైతులు సద్వినియోగం చేసుకోవాలని, గ్రామీణ ప్రాంతాలలో ఉన్న రైతులకు మరియు ఉపాధి కూలీలకు పనులను కల్పించి పనులకు తగ్గ వేతనాలను అందివ్వాలని ఎంపీడీఓ విజయలక్ష్మి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎపివో రామకృష్ణ యాదవ్, పంచాయతీ సెక్రటరీ అంకాలప్ప, టెక్నికల్ అసిస్టెంట్ జయరాం, రాంకొండ సీనియర్ మేటి కె చాణిక్య, రాంకొండ జూనియర్ మేటి ఎన్ భూపతి రాజు తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన ఇంచార్జి ఎంపీపీ సునీత అంధ్య నాయక్

మహేశ్వరం మార్చి 04, (ప్రజా కలం)

మహేశ్వరం నియోజకవర్గం కొత్వాల్ చెర్వు తండా గ్రామ పంచాయతీలో ఎన్ఆర్ఈజిఎస్ నిధులు 10 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు పనులు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఇంఛార్జి



ఎంపీపీ సునీత అంధ్య నాయక్‌హౌ మరియు మాజీ ఎంపీటీసీ జె. భద్రు నాయక్ ,మాజీ సర్పంచ్ మోతీలాల్ ,మాజీ ఉపసర్పంచ్ లక్ష్మణ్ నాయక్,మాజీ వార్డ్ మెంబెర్స్‌హౌ రవీందర్ నాయక్ , లాలూ నాయక్, రేద్య నాయక్, సూర్య నాయక్,రవి నాయక్ మరియు గ్రామ పెద్దలు మున్యా నాయక్, రాము ,లక్ష్మణ్, శశికాంత్ , రవి, రాజు, రమేష్, నరేష్, వినోద్,మహేష్, చంద్రకాంత్ ,శివ, నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## శివరాత్రి వేడుకలకు తీగల కృష్ణారెడ్డి ని ఆహ్వానించిన శివగంగా ఆలయ కమిటీ చైర్మన్ అల్లె కుమార్

మహేశ్వరం, మర్చి 04, (ప్రజా కలం)

మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం పట్టణంలోని శివరాత్రి సందర్భంగా శివగంగా దేవాలయ బ్రహ్మోత్సవాలకు మహేశ్వరం మాజీ శాసనసభ్యులు తీగల కృష్ణారెడ్డిని శివగంగా ఆలయ కమిటీ చైర్మన్ అల్లె



కుమార్ ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మహేశ్వరం మాజీ సర్పంచ్ కూన యాదయ్య, మాజీ ఉపసర్పంచ్ దోమ శ్రీనివాస్ రెడ్డి,హౌ శివగంగ దేవాలయం ధర్మకర్తలు ఏం రాజేష్, ఎస్ కన్నయ్యహౌ, కే జగన్, ఏ సాయిలు, కే శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## దావూద్ గూడ తండాలో సీతన్ సౌత్ వేడుకల్లో పాల్గొన్న మహేశ్వరం మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి

**మహేశ్వరం, మార్చి 04, (ప్రజా కలం)**

మహేశ్వరం నియోజకవర్గ కందుకూరు మండలం దావూద్ గూడ



తండాలో సీతన్ సౌత్ వేడుకల్లో మహేశ్వరం నియోజకవర్గ మాజీ శాసనసభ్యుడు తీగల కృష్ణారెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కందుకూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కృష్ణా నాయక్, దేవాలయం పూజారి రాత్లావత రుక్మన్ నాయక్, లతోపాటు కందుకూరు మాజీ జెడ్పీటిసి ఏనుగు జంగారెడ్డి, కందుకూరు మాజీ పిఎసిఎస్ చైర్మన్ మల్లేష్, సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ అంజయ్య గౌడ్, సంతోష్, విజయ, రాజు నాయక్, సర్పంచ్ కార్య నాయక్ ఎంపీటీసీ పాల్గొన్నారు.



## చికిత్స పొందుతూ గుర్తు తెలియని వ్యక్తి మృతి

వలిగొండ మార్చి 5 ప్రజాకలం:చికిత్స పొందుతూ గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలో చోటు చేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఫిబ్రవరి 25 వ తేదీన గుర్తు తెలియని వ్యక్తి సుమారుగా 65 నుండి 70 సంవత్సరాల వయస్సు గల వ్యక్తి సుంకిశాల సమీపంలో యాచకునిగా అడుక్కొని జీవిస్తుండేవాడు. అతనికి దాహం వేయడంతో ఆగ్రామ సమీపంలోని మెగా గ్యాస్ కంపెనీ పక్కన ఉన్న పొలాల వద్ద పొలానికి మందుకొట్టి పడవేసిన మందు డబ్బాలో మంచి నీళ్లు పట్టుకొని తాగి అస్వస్థతకు గురయ్యాడు. అది గమనించిన స్థానికులు చికిత్స నిమిత్తం అతడిని రామన్నపేట ఏరియా హాస్పిటల్ కి తరలించారు.మెరుగైన వైద్యం నిమిత్తం అతనిని నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.చికిత్స అందిస్తుండగా ఆవ్యక్తి చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందినాడు.కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మహేందర్ లాల్ తెలిపారు.

## రైతు ఉద్యమానికి సంఘీభావంగా తెలిపిన మహేశ్వరం కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇమ్మడి ప్రవీణ్ పటేల్




మహేశ్వరం, మర్చి 04, (ప్రజా కలం)

ఢిల్లీలో జరుగుతున్న రైతు ఉద్యమానికి సంఘీభావంగా తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో మహేశ్వరం కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇమ్మడి ప్రవీణ్ పటేల్ పాల్గొన్నారు. ఢిల్లీలో జరుగుతున్న రైతు ఉద్యమానికి సంఘీభావంగా తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఎల్బీ స్టేడియం నుండి నెక్లెస్ రోడ్ లోని ఇందిరా గాంధీ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. మోడీ రైతు వ్యతిరేక విధానాలు నశించాలని కిసాన్ కాంగ్రెస్ నాయకులు, రైతులు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఇమ్మడి ప్రవీణ్ పటేల్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజు గొల్లారి , మన్సాన్ పల్లి గ్రామ అధ్యక్షులు ఏర్పుల శ్రీశైలం , వివిధ జిల్లా నాయకులు రాష్ట్ర నాయకులు మరియు రైతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ శాసన మండలి పక్ష నాయకుడు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షుడు కోదండ రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు అవినాష్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కిసాన్ అధ్యక్షులు చల్లా శ్రీకాంత్ రెడ్డి, మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ ఏనుగు జంగారెడ్డి మరియు రైతులు ,కిసాన్ కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## నేత్రదానం చేసి మరో ఇద్దరి కి వెలుగు నింపిన మాతృమూర్తి- మృతురాలు వాకిట లక్ష్మమ్మ.



భూదాన్ పోచంపల్లి: (ప్రజా కలం)

తను చనిపోతూ మరో ఇద్దరి జీవితాలలో వెలుగు నింపిన ఘటన మండలంలోని గౌస్కొండ గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. ఆదివారం గోస్కొండ గ్రామానికి చెందిన వాకిట లక్ష్మమ్మ హైదరాబాద్ పని నిమిత్తం బస్సులో వెళ్లి హయత్ నగర్ లో రోడ్డు దాటుతుండగా బస్సు ప్రమాదానికి గురై తీవ్రంగా గాయపడింది వెంటనే ఆమెని హుటాహుటిన హైదరాబాద్ లోని కామినేని ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ సోమవారం ఉదయం మరణించింది. వారి కుమారుడైన వాకిట బాల్రెడ్డి జంగారెడ్డి తన మాతృమూర్తి మరణం ఊరికే వృధా కాకుండా మరొకరి జీవితాల్లో వెలుగు నింపే విధంగా మహిళల దినోత్సవం రోజు మరొక వారిద్దరికీ కళ్లకు వెలుగు కావాలని ఎల్వి ప్రసాద్ ఆసుపత్రి సిబ్బందికి ఫోన్ చేయడంతో వారు వచ్చి కుటుంబ సభ్యుల అంగీకారంతో లక్ష్మమ్మ కళ్ళు తొలగించి తీసుకెళ్లారు. తన మరణంతో మరొకరి జీవితాలు వెలిగి నింపిన లక్ష్మమ్మను అందరూ కొనియాడారు.

## తెలంగాణ ఉద్యమంలో చంద్రం చూపిన చొరవ మరవలేనిది

### : మాజీ ఎమ్మెల్యే పైళ్లశేఖర్ రెడ్డి

**దొడ్డమోని చంద్రం చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి**



**భూదాన్ పోచంపల్లి: (ప్రజా కలం)**

పురపాలక కేంద్రంలో సోమవారం జేవి ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన దొడ్డమోని చంద్రం యాదవ్ దశదినకర్మకు పైళ్ల శేఖర్ రెడ్డి హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వీరితోపాటు మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ హాజరై ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు. వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో తనదైన పాత్ర పోషించిన దొడ్డ మోని చంద్రం యాదవ్ దని వారు తెలిపారు.

ప్రజాక్షేత్రంలో నుండి అందరి మందలను పొందుతూ తనదైన ముద్ర వేసి వేసిన వ్యక్తి చంద్రం యాదవ్ అని వారు తెలిపారు. వీరితోపాటు ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి, వైస్ ఎంపీపీ పాక వెంకటేష్ యాదవ్, వైస్ చైర్మన్ బాత్క లింగస్వామి, పిఎసిఎస్ చైర్మన్ కాందాడి భూపాల్ రెడ్డి, బిఆర్ఎస్ జిల్లా నాయకులు కోట మల్లారెడ్డి, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు రావుల శేఖర్ రెడ్డి, అర్బన్ బ్యాంక్ మాజీ చైర్మన్ చిట్టిపోలు శ్రీనివాస్, బిఆర్ఎస్ మండల పట్టణ శాఖ అధ్యక్షులు పాటి సుధాకర్ రెడ్డి, సీత వెంకటేష్, జిల్లా యాదవ సంఘం నాయకులు అయోధ్య యాదవ్, కౌన్సిలర్లు సామల మల్లారెడ్డి, కర్నాటి రవీందర్ , దేవరాయకుమార్, మండల పట్టణ ప్రధాన కార్యదర్శి చిలువేరు బాల నరసింహ, గునిగంటి మల్లేష్ గౌడ్, నాయకులు బత్తుల శ్రీశైలం, అయితే రాజు బిక్షపతి, నోముల మాధవరెడ్డి, చింతకింది కిరణ్, తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధిగా పనిచేస్తుంది

### - డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు కళ్లెం రాఘవరెడ్డి

**భూదాన్ పోచంపల్లి: (ప్రజా కలం)**

మండలంలో పిల్లాయిపల్లి గ్రామంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఆరు హామీలలో ఇప్పటికే నాలుగు ప్రజలకు అందుబాటులో తీసుకొచ్చి 5 హామీ అమలు దిశగా పనిచేస్తుందని ఆయన అన్నారు. గత ప్రభుత్వం హాయాంలో పిలాయిపల్లి కాలువ పనులు చేయడంలో కానీ చేసిన పనిలో నాణ్యత ప్రమాణాలు పాటించకుండా కుంభకోణం చేశారని ఆయన ఆరోపించారు. జూలూరు



ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లోని 50 లక్షల అవినీతి జరిగిన గత పాలకులు అవినీతి చేసిన చైర్మన్ ని ఇంతవరకు ఏ విధంగా చర్యలు తీసుకోకుండా కాలాన్ని వెళ్ళబోచ్చు తున్నారని ఆయన అన్నారు. ఎనిమిది మంది డైరెక్టర్లు రాజీనామా చేసిన ఇంతవరకు చైర్మన్ పై మారకుండా ఎలాంటి చర్యలు తీసు కోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆయన అన్నారు. వెంటనే చైర్మన్ ని తొలగించి ప్రత్యేక అధికారి పాలను ఏర్పాటు చేసి జరిగిన అవినీతి సొమ్మును రికవరీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. జరగబోయే ఎన్నికలలో మరొకసారి కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించి అత్యధిక మెజార్టీ స్థానాలు గెలిపించాలని ఆయన కోరారు.

## మల్లన్న స్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి:బీర్ల ఐలయ్య

తుర్కపల్లి(ప్రజాకలం)

మల్లన్న స్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామంలోని



శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం ఆయన స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గుడిపాటి మధుసూదన్ రెడ్డి ,జిల్లా ఉపాధ్యక్షుడు ఏలగల రాజయ్య ,ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ధనావత్ శంకర్ నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి ఎంపీటీసీ మోహన్ బాబు గ్రామ శాఖ అధ్యక్షుడు బాలు యాదవ్, తుర్కపల్లి మాజీ సర్పంచ్ సోమోల వెంకటేష్ ,ములకలపల్లి మాజీ సర్పంచ్ ఇమ్మడి మల్లప్ప, యాదగిరిగుట్ట రూరల్ సిఐ కొండలరావు, తుర్కపల్లి ఎస్సై తక్యుద్దీన్ ఆలయ కమిటీ నిర్వాహకులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## కన్నులపండుగగా శ్రీ చెన్నకేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం

తుర్కపల్లి(ప్రజాకలం)

తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామ పరిధిలోని శ్రీ చెన్నకేశ్వర స్వామి వారి దేవస్థానం లో సోమవారం చెన్నకేశ్వర ఆలయ భక్త బృందం ఆధ్వర్యంలో శ్రీ చెన్నకేశర స్వామి కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం రుద్రాభిషేకం నిర్వహించి అనంతరం వేద బ్రాహ్మణులు వేద మంత్రం



చరణాలతో స్వామివారి కళ్యాణ తంతును కమనీయంగా నిర్వహించారు. అనంతరం భక్తులు అమ్మవారికి ఓడిబియ్యాన్ని సమర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. వేద బ్రాహ్మణులు అప్పల గోపాల శర్మ, అప్పల భవానంద శర్మ, సత్యం పంతులు అన్నదానాన్ని కొండ నరసింహులు, పలుగుల భాస్కర్, దొమ్మాట బాబు సహకారంతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పలుగుల నవీన్ కుమార్ ,మాజీ సర్పంచ్ పోగుల ఆంజనేయులు, గ్రామస్తులు పలుగుల లింగయ్య, పలుగుల నర్సింగరావు ,పలుగుల పవన్ కుమార్, పలుగుల శ్రవణ్, పలుగుల శ్యాంసుందర్, కొక్కొండ సత్తయ్య, సూరంపల్లి మురళి, పలుగుల ఆంజనేయులు, పలుకుల గోపాల్, పలుగుల రమణయ్య ,మహేందర్, గుజ్జ మనోహర్, చిక్కరాజు, జైని హరినాథ్, జైని రాజేశ్వర్, బిజెపి గోనే శ్రీనివాస్, వీర శ్రీకాంత్, గోనె శ్రీనివాస్ , గర్దాస్ అంజయ్య, పలుగుల రజిని కుమార్, పలుగుల రాజు ,పలుగుల సత్యం, కనుక నాగరాజు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## సీసీఐ గోదాంలో భారీ అగ్ని ప్రమాదం

వలిగొండ మార్చి 5 ప్రజాకలం: మండల పరిధిలోని టేకుల సొనరం గ్రామ శివారులో ఉన్న సీసీఐ పత్తి గోదాములో అకస్మాత్తుగా మంటలు వ్యాపించడంతో పత్తి దగ్ధం ఐన ఘటన చోటుచేసుకుంది. దీంతో చౌటుప్పల్ ఏసిపి పటోళ్ల మధుసూధన్ రెడ్డి తన సిబ్బందితో హుటాహుటిన అక్కడికి చేరుకొని అక్కడి పరిస్థితిని సమీక్షించారు. అగ్నిమాపక సిబ్బంది స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని టేకుల సోమారంలోని పత్తి గోదాములో సోమవారం రాత్రి సమయంలో ప్రమాద వశాత్తు భారీ అగ్ని ప్రమాదం సంభవించి ఉవ్వెత్తున మంటలు ఎగిసిపడుతున్నాయని. ప్రమాదాన్ని సిబ్బంది గమనించి పోలీసులకు,అగ్నిమాపక సిబ్బందికి. సమాచారం ఇవ్వడంతో హుటా హుటిన వారు భువనగిరి,రామన్నపేట, మోత్కూరు,యాదగిరిగుట్ట, ఆలేరు ప్రాంతాల నుండి మంటలు ఆర్పే యంత్రాలతో ఘటన స్థలానికి చేరుకొని మంటలు అర్పే ప్రయత్నం చేశారు. అనంతరం సీసీఐ గోదాం జనరల్ మేనేజర్ జయ కుమార్ అక్కడికి చేరుకొని పరిస్థితిని సమీక్షించి సుమారు 20 కోట్ల మేరకు అస్తి నష్టం వాటిల్లినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామన్నపేట సిఐ వెంకటేశ్వర్లు,జిల్లా అగ్నిమాపక అధికారి జయకృష్ణ,ఎస్ఐ మహేందర్,రెవెన్యూ సిబ్బంది,ఫైర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# సమంత తెల్ల చొక్కా వైబ్స్



సమంత రూత్ ప్రభు సోషల్ మీడియాల్లో భారీ ఫ్యాన్ ఫాలోయింగ్ ను ఆస్వాధిస్తోంది. లక్షలాదిగా అభిమానులు నిరంతరం తన నుంచి అప్ డేట్స్ కోసం వేచి చూస్తారు. ఇటీవల మలేషియా విహారం నుంచి అందమైన ఫోటోలను సమంత షేర్ చేయగా వైరల్ అయ్యాయి. ఇప్పుడు తన సోషల్ మీడియాలో మరోసారి వరుస ఫోటోగ్రాఫ్స్ ను షేర్ చేస్తోంది. అభిమానుల్లో పలువురు వీటిపై కామెంట్స్ చేయగా, కొందరు సామ్ లుక్ ని ప్రశంసించారు. ఇన్స్టాలో ఫోటోలను షేర్ చేసి 'బాధపడలేదు' అని క్యాప్షన్ ఇచ్చింది. ఈ ఫోటోలలో డెనిమ్ బ్లాక్ ఫ్యాంట్‌కి కాంబినేషన్ గా వైట్ కలర్ షర్ట్ ని ధరించి కనిపించింది. బోల్డ్ మేకప్‌కి భిన్నంగా మినిమలిస్టిక్ మేకప్‌తో కనిపించింది. ఈ లుక్ లో సామ్ చాలా అందంగా కనిపిస్తోంది. దీనికి అభిమానులు 'గార్జియస్ సూ హాట్' అంటూ ప్రశంసించారు. సమంతా రూత్ ప్రభు ఇటీవల మయోసైటిస్‌కి చికిత్స పొందుతోంది. కోలుకున్న క్రమంలోనే తిరిగి పనిని ప్రారంభిస్తున్నానని తెలిపారు. 'బ్యాక్ టు వర్క్..' అని ఇన్ స్టా వేదికగా ప్రకటించగానే అభిమానుల్లో చాలా ఉత్సాహం నెలకొంది. జూలై 2023లో సిటాడెల్ ఇండియా షూట్‌ను ముగించిన తర్వాత సమంత తన నటనకు విరామం ప్రకటించింది. ఆ తర్వాత తన ఆరోగ్యానికి ప్రాధాన్యతను ఇస్తానని తెలిపింది. ఎప్పుడూ నన్ను నేను వదులుకోకుండా.. మీరు గర్వపడేలా మంచి ప్రదర్శనలతో మీ ముందుకు వస్తాను అని వెల్లడించింది. సమంత చివరిసారిగా విజయ్ దేవరకొండతో తన రెండవ తెలుగు చిత్రం 'ఖుషి'లో కనిపించింది. మహానటి తర్వాత ఈ జంట కలయికలో రెండో చిత్రమిది. గతేడాది సెప్టెంబర్ 1న విడుదలైంది. తదుపరి రస్సో బ్రదర్స్ వెబ్ సిరీస్ సిటాడెల్ ఇండియన్ వెర్షన్ లో కనిపించనుంది. సిటాడెల్ ప్రమోషన్స్ లో పాల్గొనేందుకు సమంత రెడీ అవుతోందని సమాచారం. మరోవైపు సల్మాన్ ఖాన్ సరసన సమంత కథానాయికగా నటించే అవకాశం ఉందని కూడా కథనాలొస్తున్నాయి.





# బ్లాక్ లో మెరిస్తున్న బుట్టబొమ్మ

టాలీవుడ్ తో పాటు బాలీవుడ్ లో కూడా తనకంటూ గుర్తింపును దక్కించుకున్న ముద్దుగుమ్మ పూజా హెగ్డే. ఈ మధ్య కాలంలో పూజా హెగ్డే పెద్దగా సినిమా ఆఫర్లు దక్కించుకోలేక పోతుంది. అయినా కూడా ఆమెకు ఉన్న క్రేజ్ నేపథ్యంలో రెగ్యులర్ గా వార్తల్లో నిలుస్తూనే ఉంటుంది. తాజాగా మరోసారి అందాల ఫోటో షూట్ పిక్స్ తో సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఈసారి బ్లాక్ బ్యూటీ అంటూ చాలా మంది ఆమె అందానికి ఫిదా అవుతున్నారు. బ్లాక్ డ్రెస్ లేదా బ్లాక్ సారీ చాలా తక్కువ మందికి మాత్రమే సూట్ అవుతుంది. అందులో పూజా హెగ్డే ఒకరు అంటూ తాజా ఫోటో షూట్స్ తో నిరూపితం అయ్యింది. బ్లాక్ చీర కట్టు ఫోటోలను షేర్ చేసిన ముద్దుగుమ్మ పూజా హెగ్డే కవ్వించే చూపులతో మతి పోగొడుతుంది. ఈ స్థాయి అందాల ఆరబోత కేవలం పూజా హెగ్డే కు మాత్రమే సాధ్యం అంటూ ఆమె ఫ్యాన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఇంత అందంను ఫిల్మ్ మేకర్స్ పట్టించుకోవడం లేదని ఫ్యాన్స్ అసహనం వ్యక్తం చేస్తున్నారు. బుట్టబొమ్మ పూజా హెగ్డే అందాల ఆరబోత ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవ్వడం కొత్తేం కాదు. అయితే ఈసారి అంతకు మించి అన్నట్లుగా బ్లాక్ లో మెరుస్తూ వావ్ అనిపించేంత అందంగా కనిపించింది. ఆకట్టుకునే అందం తో పాటు మంచి ఫిజిక్ ఈమె సొంతం. అందుకే హీరోయిన్స్ లో ఎక్కువ శాతం ఫాలోయింగ్ ఈ బుట్టబొమ్మకు ఉంది. ప్రస్తుతం కాస్త డల్ గా ఉన్న పూజా హెగ్డే కెరీర్ మళ్లీ జోరు అందుకుంటుందని అంతా భావిస్తున్నారు. త్వరలోనే పూజా హెగ్డే తెలుగు సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. అంతే కాకుండా హిందీలో కూడా ఈమె చిత్రం చేయబోతుందట.

# బాడీషేమింగ్ గురించి సాయిపల్లవి కామెంట్!



హీరోయిన్ల బాడీషేమింగ్ గురించి నెట్టింట ఏ రేంజ్ లో ట్రోలింగ్ జరుగుతుంటుందో చెప్పాల్సిన పనిలేదు. హీరోయిన్ల రూపాన్ని ఉద్దేశించి రకరకాల అంశాలపై హీరోయిన్లు ట్రోలింగ్ కి గురవుతుంటారు. హీరోయిన్లు ఫేస్ సర్జరీలు చేయించుకున్నా? కొవ్వు సంబంధిత సర్జరీలు జరిగినా హీరోయిన్ల రూపంలో వచ్చే మార్పు ల్ని ఉద్దేశించి రకరకాల ట్రోలింగ్..కామెంట్లు తెరపైకి వస్తుంటాయి. వాటిని హీరోయిన్లు అంతే లైట్ తీసు కుంటారు. సినిమా..మోడలింగ్ రంగంలో ఇవన్నీ ఎంతో సహజమైనవిగా భావిస్తుంటారు. తాజాగా ఈ అంశంపై సాయి పల్లవి కూడా స్పందించింది. మన చుట్టూ ఉన్న ఆడవాళ్లే బాడీషేమింగ్ ని ఎదుర్కొం టున్నారు తప్ప మగవాళ్లు ఎక్కువగా దాని బారిన పడటం లేదంటే సమస్య ఎక్కడుందో అర్దం చేసుకోవచ్చు. రియాల్టీ షోల్లో పాల్గొన్నప్పుడు..సినిమాల్లోకి వచ్చినప్పుడు తొలి నాళ్లలో నా ముఖంపై మెటిమలు ఎక్కువగా ఉన్నప్పుడు నన్ను చాలా మంది ఏడిపించారు. నువ్వు నటించడానికి పనికి రావు అనేవారు. ప్రేమమ్ కి ముందు వరకూ చాలా ఆత్మన్యూనతతో బాధపడేదాన్ని. చాలా బాధగానూ అనిపించేది. అయినా సరే చాలా మంది మ్యాకప్ వేసుకోమని ఎంత మంది చెప్పినా వినేదాన్ని కాదు. కేవలం నేను వేసే పాత్ర మీద తప్ప మ్యాకప్ మీద ఏనాడు దృష్టి పెట్టలేదు. అందం కంటే ప్రతిభ మాత్రమే గొప్పదని బలంగా నమ్మి ముందుకెళ్లాను. విమర్శలు ఆరంభంలో బాధపెట్టినా తరువాత వాటిని అలవాటుగా మార్చుకున్నాను. అందం కంటే ప్రతిభ గొప్పదని నమ్మడం వల్లే సౌందర్య ఉత్ప త్తుల్ని బ్రాండింగ్ చేయలేదు. మహిళల కోసం కృషి చేసే ఎన్జీవోల కోసం డబ్బు తీసుకోకుండా ప్రచారం చేయడం ఎంతో ఆనందాన్ని ఇస్తుంది అని అంది. ఈ విషయంలో సాయి పల్లవి చాలా మందిలో స్ఫూర్తిని నింపుతుంది. మ్యాకప్ వేసుకునే భామల నుంచి సాయి పల్లవిని ఈ క్వాలిటీ వేరు చేస్తుంది. నేచురల్ బ్యూటీతోనే ఇప్పటికీ ప్రేక్షకుల్ని మెప్పిస్తుంది. ప్రస్తుతం సాయి పల్లవి కెరీర్ తెలుగులో దేదీప్యమానంగా సాగిపోతుంది. బాలీవుడ్ లో నూ ఇటీవలే ఓ ప్రతిష్టాత్మక చిత్రంలో ఛాన్స్ అందుకుంది.






# తెలుగులో చేయట్లేదేం?..

వెంకటేష్ హీరోగా నటించిన గురు సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ రితికా సింగ్. ఆమె రియల్ బాక్సర్ అవ్వడం తో గురూ సినిమాలోని తన పాత్రకు ప్రాణం పోసినట్టుగా నటించింది. ఆ తర్వాత తెలుగు లో అడపా దడపా సినిమాల్లో నటించింది. టాలీవుడ్ లో గురూ తర్వాత వచ్చిన ఆఫర్లు ఏవీ కూడా ఆమెకు హిట్ ను తెచ్చి పెట్టలేదు. దాంతో ఇతర భాషల సినిమాలతో రితికా సింగ్ బిజీ అయ్యే ప్రయత్నాలు చేస్తుంది. ప్రస్తుతం తమిళంలో వరుసగా రెండు మూడు సినిమాలు చేస్తున్న ఈ అమ్మడు తెలుగు లో ఎందుకు నటించడం లేదు అనే ప్రశ్నకు భలే సమాధానం ఇచ్చింది. రితికా తాజా చిత్రం 'వళరి' ట్రైలర్ లాంచ్ ఈవెంట్ జరిగింది. ఆ ఈవెంట్ లో రితికా మాట్లాడుతూ ఉండగా టాలీవుడ్ లో ఇతర భాషకు చెందిన హీరోయిన్స్ కు ప్రాముఖ్యత ఉంటుంది. కానీ మీకు ఎందుకు అక్కడ ఆఫర్లు రావడం లేదు అన్నట్లుగా ప్రశ్నించడం జరిగింది. అందుకు రితికా స్పందిస్తూ... నేను సినిమాలు ఒప్పుకునేందుకు కొన్ని నిబంధనలు ఉంటాయి. కథ మరియు పాత్ర మనస్ఫూర్తిగా నచ్చితేనే నేను సినిమాకు కమిట్ అవుతాను. ప్రస్తుతం నాకు ఇక్కడ మంచి ఆఫర్లు వస్తున్నాయి కనుక టాలీవుడ్ గురించి ఆలోచన లేదు అన్నట్లుగా చెప్పుకొచ్చింది. టాలీవుడ్ నుంచి ఆఫర్లు రాకున్నా కూడా రితికా మాత్రం తనకు మంచి కథ రాకపోవడం వల్ల సినిమాలు చేయడం లేదు అంటూ చెప్పడం విడ్డూరంగా ఉంది అంటూ కొందరు కామెంట్స్ చేస్తున్నారు. అయినా ఇలాంటి సమాధానం కాకుండా ఆఫర్లు రావడం లేదు అని ఎవరైనా చెప్తారా చెప్పండి అంటూ కొందరు నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు.

# ఘనంగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజ్ జన్మదిన వేడుకలు..

హనుమకొండ మార్చి 4 ప్రజా కలం ప్రతినిధి

వర్ధన్నపేట శాసనసభ్యులు కె ఆర్ నాగరాజు పుట్టినరోజు వేడుకలను గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్ 66వ డివిజన్లో హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు పింగళి వెంకట్రాంరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా ఎమ్మెల్యే కే



ఆర్ నాగరాజ్ బర్త్డే వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. అనంతరం కిసాన్ సం జిల్లా అధ్యక్షుడు పింగిలి వెంకట్రాంరెడ్డి మాట్లాడుతూ వర్ధన్నపేట శాసనసభ్యులు ఆయురారోగ్యాలతోనే ఉండాలని ఇలాంటి వేడుకలను 100 సంవత్సరాలు జరుపుకోవాలని మంత్రివర్గ విస్తరణలో ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుకు స్థానం కల్పించాలని అన్నారు. అనంతరం ఎర్రగట్టుగుట్ట క్రాస్ లోని శ్రీ వెంకటేశ్వర స్వామి టెంపుల్ లో రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగింది. సుమారుగా 200 మంది రక్తదాన శిబిరంలో పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ప్రెసిడెంట్ పోరెడ్డి మహేందర్ రెడ్డి, డివిజన్ ప్రెసిడెంట్ కనపర్తి కిరణ్, పల్లె దయాకర్, కనపర్తి రాజు,భరత్. బల్సుకురి శ్రీనివాస్, మేకల ఆనంద్, రవీందర్, రాజు. తదితరులు పాల్గొన్నారు.

# దుర్గమ్మకు ప్రత్యేక పూజలు

మెదక్ మార్చ్ 04(ప్రజాకలం ప్రతినిధి)కొల్చారం మండలం చిన్న ఘనపూర్ ఆనకట్ట వద్ద శ్రీశ్రీ దుర్గాదేవి అమ్మవారికి ముదిరాజ్ సంఘం సభ్యులు,సాంబశివ



శర్మ ప్రత్యేక పూజలు చేసి అభిషేకం హెూమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొల్చారం మండల యూత్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జి తాటి సాయిబాబా,ముదిరాజ్ సంఘం ఆలయ కమిటీ చైర్మన్ వెంకటపురం సిద్ధిరాములు,వైస్ చైర్మన్ అంకమ్మ నర్సింలు,ఆలయ కమిటీ డైరెక్టర్లు,ముదిరాజ్ సంఘం అధ్యక్షులు మొర లక్ష్మయ్య,సొసైటీ చైర్మన్ మంద నాగులు ,పుల్లబోయిన మల్లేశం,అనంబోయిన వెంకట్,అల్లిపురం మల్లేశం,మంద అశోక్,పుట్టి మల్లేశం,మంద నర్సింలు,పుల్ల బోయిన నాగరాజు,పుల్ల బోయిన రాజు,తాటి రాములు,వెంకటపురం నరసింహులు,మల్లేశం,బట్టిగారి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సిసి రోడ్ల నిర్మాణం.

సంస్థాన్ నారాయణపురం మార్చి 4. ప్రజా కలం.

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలంలోని మల్లారెడ్డిగూడెం, రాజన్న బావి,మహమ్మాదాబాద్ గ్రామాలలో ఎంపీటీసీ,



ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో చేపట్టిన సిసి రోడ్స్ నిర్మాణా పనులకు ఈరోజు ఎంపీపీ గుత్తా ఉమా ప్రేమ్ చందర్ రెడ్డి గారు స్థానిక ఎంపీటీసీ నర్రి పావని నర్సిమా తో కలిసి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రములో మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఏపూరి సతీష్, మండల సీనియర్ నాయకులు జింకల మారయ్య, మల్లేపల్లి ప్రముఖ రెడ్డి ,మునగాల రమణారెడ్డి, జక్కిడి చంద్రారెడ్డి, నల్లబోతు సురేష్, పందుల లింగస్వామి, మహేష్, బతరాజు అంజయ్య,మీనా రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ అంజయ్య , గోవర్ధన్ రెడ్డి, విజయ్, చంద్రయ్య, నర్సింహా, ఐలయ్య, గంట పరమేష్, మల్లమ్మ,

## ఎమ్మెల్యే సహకారంతో కొత్త ట్రాన్స్ఫారంఏర్పాటు.

సంస్థాన్ నారాయణపురం మార్చి 4. ప్రజా కలం.

ఓవర్ లోడ్ సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతు లు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, మునుగోడు శాసన సభ్యులు దృష్టికి తేవడంతో



వెంటనే స్పందించి 25 HP కేపాసిటి గల కొత్త ట్రాన్స్ఫార్మరను ఫిట్టింగ్ చేయడం జరిగింది. అట్టి ట్రాన్స్ఫార్మర్ ను సోమవారం ఎంపీపీ గుత్తా ఉమా ప్రేమ్ చందర్ రెడ్డి ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రములో మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఏపూరి సతీష్, మాజీ సర్పంచ్ మల్లేపల్లి సునీత ప్రముఖరెడ్డి, మరియు ముఖ్య నాయకులు మునగాల రమణ రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షులు నల్లబోథ్ సురేష్ యాదవ్, దంతిక నర్సింమా, మునగల గోవర్ధన్ రెడ్డి, రైతులు బైకని విజయ్, రాసమళ్ళ వీరేషం, నక్క రాములు, గుండమళ్ళ బిక్షపతి, కిష్టయ్య, కిష్టస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## మూడు చింతలపల్లి గ్రామంలో

# ఉచిత మెగా వైద్య శిబిరం

### -మెడిసిటీ హాస్పిటల్ వారు ఉచితంగా మందుల పంపిణీ



శామీర్ పేట, మార్చి 04 (ప్రజా కలం ప్రతినిధి ): గురువారం మేడ్చల్ జిల్లా మూడు చింతలపల్లి గ్రామ పంచాయతీ వద్ద మెడిసిటీ హాస్పిటల్ వారు ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు . ఈ వైద్య శిబిరంలో బీపీ, షుగర్ పరీక్షలు, కంటి పరీక్షలతో పాటు, చెవి, ముక్కు, గొంతు, వరిబీజము, బీజకుట్టు, గడ్డలు, కనతులు, థైరాయిడ్ గడ్డలు, గర్భ సంచికి సంబంధించిన సమస్యలు, కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు, చర్మ సమస్యలు, మోకాళ్ళ నొప్పులు, నడుము నొప్పులు, ఊపిరితిత్తుల సమస్యలు చూసి మందులు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ వైద్య శిబిరంలో 132 మందికి షుగర్, బీపీ, టెస్టులు చేయడం జరిగిందని అన్నారు. ఆపరేషన్ అవసరము ఉన్న వాళ్ళ 36 మందిని రిఫర్ రాయడం జరిగింది అన్నారు. వీరిని మెడిసిటీ హాస్పిటల్ కు తరలించి ఉచిత ఆపరేషన్లు చేయడం జరుగు తుందని అన్నారు. ఈ కార్యక్రమములో పంచాయతీ సెక్రటరీ రాజేశ్వరరెడ్డి, కారోబార్ భాను చందర్, గ్రామ ప్రజలు, డాక్టర్లు దేవిక , జాహ్నవి , కుషులు , మార్కెటింగ్ ఇంచార్జి కుమారస్వామి, నాగార్జున, సత్యనారాయణ, కవిత తదితరులు పాల్గొన్నారు.

# కీసరగుట్ట రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పూర్తి ఏర్పాట్లు చేయాలి.

### -మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ గౌతమ్




మేడ్చల్ జిల్లా, మార్చి 04 (ప్రజా కలం ప్రతినిధి ): కీసర గుట్ట రామలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలకు అధికారులందరూ సమన్వయము తో పని చేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తీ చేయాలని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ తెలిపారు. కీసర గుట్ట రామలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు ఈనెల 6 వ తేదీ నుంచి 11వ తేదీ వరకు జరగనున్న నేపథ్యంలో సోమవారం కీసర గుట్టకు వెళ్ళిన కలెక్టర్ గౌతమ్, జిల్లా పరిషత్ చైర్మన్ శరత్ చంద్ర రెడ్డి, డిసిపి పద్మజ, ఎంఎల్ ఏ మల్లారెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్లు అభిషేక్ అగస్త్య, విజయేందర్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ తటాకం నాగలింగం శర్మ, ఆలయ ఈవో నరేందర్ లతో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆలయ పండితులు పూర్ణ కుంభంతో కలెక్టర్ కు స్వాగతం పలికారు.

అనంతరం ఆలయ ప్రాంగణంలో గల సమావేశ మందిరంలో కలెక్టర్ మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు సౌకర్యవంతంగా ఉండేందుకు క్యూలైన్ లను పెంచాలన్నారు. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు ఎక్కువగా వచ్చే అవకాశం ఉన్నందున ఆర్టీసీ బస్సులు పెంచాలన్నారు. భద్రతా లోపం తలెత్తకుండా పోలీస్ శాఖ పటిష్ట బందోబస్తు నిర్వహించాలన్నారు. భక్తులకు అత్యవసర చికిత్సకై అవసరమైన వైద్య సిబ్బంది, మందులు అందుబాటులో ఉండాలన్నారు. బ్యారీకేడ్, దర్శనం క్యూ లైన్, పార్కింగ్కు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, ప్రస్తుతం ఎండలు పెరుగుతున్నాయని అందుకు జాతరలో భక్తులకు అందుబాటులో అవసరమైన అన్ని చోట్ల త్రాగునీటిని అందుబాటులో ఉంచాలని వాటర్ వర్క్స్ వారికీ తెలిపారు. జాతరలో పరిశుభ్రమైన వాతావరణం ఉండేలా చూడాలని అందుకు సంబంధించి ఎప్పటికప్పుడు శానిటేషన్ చేయాలని ఈ విషయంలో జిల్లా పంచాయతీ అధికారులు అవసరమైన ప్రత్యేక ఏర్పాట్లు చేయాల్సిందిగా కలెక్టర్ తెలిపారు. కీసర గుట్ట బ్రహ్మోత్సవాల జాతరలో పూజ సామాగ్రి , ఆహార పదార్థాల నుంచి మొదలుకొని అన్ని రకాల వస్తువుల విక్రయానికి సంబంధించి ధరలు భక్తులకు అందుబాటులో ఉండేలా చూడాలని, ఎక్కువ ధరలకు విక్రయించకుండా అవసరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత శాఖ అధికారులు వ్యాపారులకు తెలపాలన్నారు. జాతర రోజుల్లో ఆలయ పరిసరాల్లో అగ్నిమాపక సిబ్బందితో పాటు ఫైరింజన్ను అందుబాటులో ఉంచాలని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా కీసర ఆలయంకు సంబంధించి ఏమైనా ఇబ్బందులు, సమస్యలు ఉన్నట్లయితే తన దృష్టికి తీసుకురావాలని ఆలయ ఈవో, చైర్మన్ కు తెలిపారు. మహాశివరాత్రికి కీసరగుట్టలో రామలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలను అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి విజయవంతం చేయాలని కలెక్టర్ సమావేశంలో స్పష్టం చేశారు. ఈ సమీక్ష సమావేశంలో కీసర ఆర్డీవో ఉపేందర్ రెడ్డి, జడ్పీటీసీలు, ఆలయ కమిటీ సభ్యులు, జిల్లా అధికారులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ కిసాన్ సంఘ్ ఆవిర్భావ దినోత్సవం



శామీర్పేట, మార్చి 04 (ప్రజా కలం ప్రతినిధి ): రైతులను ఆదుకోవాడమే భారతీయ కిసాన్ సంఘ్ ముఖ్య ఉద్దేశ్యం అని సంఘ్ రాష్ట్ర కార్యదర్శి బౌరం పేట మల్లా రెడ్డి అన్నారు. సోమవారం భారతీయ కిసాన్ సంఘ ఆవిర్భావ దినోత్సవంలో భాగంగా శామీర్పేట మండలం, బాబా గూడ గ్రామంలో జెండా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర కార్యదర్శి బౌరంపేట మల్లారెడ్డికి ఘనంగా స్వాగతం పలికారు మండల రైతులు, అనంతరం ఆయన మాట్లాడుతూ... భారతీయ కిసాన్ సంఘ్ ఉత్తర భారత దేశంలో ప్రభుత్వాలను శాసించే స్థాయిలో ఉందన్నారు. దక్షిణ భారతదేశంలో కూడా భారతీయ కిసాన్ సంఘ్ గ్రామ గ్రామాన విస్తరించాలని అందుకు మనమందరం కృషి కృషి చేయాలన్నారు. రైతుకు ఏ కష్టం వచ్చినా భారతీయ కిసాన్ సంఘ్ ముందు వరుసలో ఉ ంటుందని తెలిపారు. రైతులను కాపాడుకుని ముందు తరాలకు మంచి దారులు వేయాలని అందుకోసం మనమందరం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కౌకుట్ల సురేందర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి పి సుదర్శన్ రెడ్డి, జిల్లా కోశాధికారి ఏ వెంకట్ రెడ్డి, సీనియర్ భారతీయ కిసాన్ సంఘ్ సభ్యులు ఎస్ ప్రభాకర్ రెడ్డి ఇతర జిల్లా కార్యకారిని, మండల బాధ్యులు ఇతర రైతులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

# కారు ఢీకొని వ్యక్తి మృతి

తుర్కపల్లి(ప్రజాకలం)

కారు ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన తుర్కపల్లి మండలం తిరుమలపూర్ గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన నాగపూరి సత్తయ్య (55) సోమవారం ఉదయం గ్రామం నుండి రోడ్డుపైన గల కొత్త ఇండ్లలకు టీవీఎస్ వాహనంపై వెళు ్తండగా జగదేవపూర్ నుండి భువనగిరికి వెళ్తున్న కారు టీవీఎస్ వాహనమును ఢీకొట్టడంతో నాగపురి సత్తయ్య అక్కడికక్కడే మృతి చెందాడు .సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తక్కుద్దీన్ తెలిపారు.





# రామోజీ గ్రూప్ సంస్థల చైర్మన్ రామోజీరావును కలిసిన రేవంత్ రెడ్డి.

హైదరాబాద్, మార్చి 4(ప్రజాకలం ప్రతినిధి):

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రామోజీ గ్రూప్ సంస్థల ఛైర్మన్ రామోజీరావును మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఆదిలాబాద్ పర్యటన ముగించుకొని హైదరాబాద్ కు చేరుకున్న సీఎం నేరుగా ఫిల్మ్ సిటీకి వెళ్లారు. గంటకుపైగా రామోజీతో వివిధ అంశాలను చర్చించారు. కొత్త ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత తెలంగాణలో అభివృద్ధి జరుగుతున్న తీరు, మారిన ప్రజాపాలన విధానాలపైనా మాట్లాడుకున్నారు. అటు దేశంలో నూ ఇటు రాష్ట్రంలోనూ సమకాలీన రాజకీయ పరిస్థితులను చర్చలు జరిపారు. లౌకికవాదాన్ని పరిరక్షించాల్సిన అవసరాన్ని, భవిష్యత్తులో అనుసరించాల్సిన వ్యూహాలు, పార్టీలు ప్రస్తుతం అనుసరిస్తున్న విధానాలపై తమ అభిప్రాయాలను పంచుకున్నారు. ఈ భేటీలో సీఎం వెంట ముఖ్యమంత్రి సలహాదారు వేం.నరేందర్ రెడ్డి,ఎమ్మెల్యే మల్ రెడ్డి.రంగారెడ్డి,ఈనాడు ఎండీ కిరణ్ ఉన్నారు.



# ప్రజావాణి కార్యక్రమానికి 98 ఆర్జీలు

మేడ్చల్ జిల్లా, మార్చి 04 (ప్రజా కలం ప్రతినిధి ): ప్రజావాణి కార్యక్రమానికి 98 ఆర్జీలు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయము లో నిర్వహించిన ప్రజావాణి



కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 98 అర్జీలను లా ఆఫీసర్ చంద్రావతి తో కలిసి డిఆర్ఓ హరిప్రియ స్వీకరించారు. అర్జీలను సంబంధిత శాఖల అధికారులకు అందజేస్తూ దరఖాస్తులను పెండింగ్ లో పెట్టకుండా వెంటనే సమస్యలను పరిష్కరించాలని డిఆర్ఓ సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ లక్ష్యం

తుర్కపల్లి(ప్రజాకలం)

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు. సోమవారం తుర్కపల్లి మండలం లోని వేల్పుపల్లి, దత్తాయపల్లి, ఇబ్రహీంపూర్, కోనాపూర్, వీరారెడ్డిపల్లి ,గంధ మల్ల, మంచిరోని మామిళ్ల గ్రామాల్లో జాతీయ ఉపాధి హామీ పథకం నిధుల క్రింద మంజూరైన



సీసీ రోడ్డులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అప్పుల తెలంగాణను అభివృద్ధి తెలంగాణగా మార్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని అన్నారు. ఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుండి ప్రతి గ్రామానికి 10 లక్షల రూపాయలతో సిసి రోడ్ల నిర్మాణం చేపట్టినట్టు తెలిపారు .ప్రభుత్వం మాట ఇచ్చిన ప్రకారం 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, 500 రూపాయల సిలిండర్ పథకాన్ని అమలు చేస్తున్నామని అన్నారు. రాబోవు కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అన్ని అమలు చేస్తామని అన్నారు .గంధ మల్ల రిజర్వాయర్ పై గ్రామస్తులు అధైర్య పడవద్దని అండగా ఉంటానని ఒక్క ఇల్లు గాని, ఒక్క గుంట జాగ కూడా అన్యాయం జరగనివ్వనని గ్రామస్తులకు తెలిపారు. రాబోవు కాలంలో కాంగ్రెస్ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి పార్లమెంటు అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుడిపాటి మధుసూదన్ రెడ్డి ,ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ధనావత్ శంకర్ నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీబాయి, ఎంపీటీసీలు మోహన్ బాబు నాయక్ ,గిద్దె కరుణాకర్, ఓ బి సి జిల్లా ప్రధాన కార్యదర్శి దేవరుప్పల ఐలయ్య, మండల ఉపాధ్యక్షుడు బొత్త రాములు, ఓ బి సి మండల అధ్యక్షుడు రామగొని వెంకటేష్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు దేవరుప్పల మల్లేష్, నాగయ్య పల్లి శివరాములు, జింకల ఎల్లేష్ యాదవ్, నాయకులు డొంకని వెంకటేష్, ఎరుకల వెంకటేష్ గౌడ్, అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## ఎలాంటి ఒత్తిడికిలోను కాకుండా విద్యార్థులు పరీక్షలు రాయాలి

### -కార్మిక నాయకులు వి శ్రీనివాస్ రెడ్డి

హైదరాబాద్,మార్చి04,(ప్రజా కలం ప్రతినిధి)

పరీక్షల సమయంలో విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి లోను కాకుండా పరీక్షలను రాయాలని కార్మిక నాయకులు,మాజీ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.బాగ్ లింగంపల్లి వి ఎస్ టి కార్మిక స్కూల్ లో పదవ తరగతి విద్యార్థులకు పరీక్షల సందర్భంగా హైదరాబాద్ లైన్స్ క్లబ్ వారి సహకారంతో అధ్యక్షులు నల్ల సంతోష్,మాజీ అధ్యక్షులు కల్పనలతో కలిసి



సోమవారం ఎగ్జామ్ ప్యాడ్,ఎగ్జామ్ మెటీరియల్ కిట్లను విద్యార్థులకు అందజేశారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పరీక్షలను విద్యార్థులు ఎలాంటి ఒత్తిడి లేకుండా రాయాలని అలాగే విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.లైన్స్ క్లబ్ వారు మాట్లాడుతూ పిల్లలకు ఎలాంటి సహాయం కావాలన్నా లైన్స్ క్లబ్ తరఫున అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు సిరిగిరి శ్యామ్,సిరిగిరి కిరణ్, సత్యనారాయణ,అరుణ్, వెంకటేష్,అమిత్,నర్సింగ్, సాలమ్మ,రేఖ,తిరుమల, అనురాధ,కార్మిక సంఘ నాయకులు ప్రభాకర్,నరేందర్ గౌడ్,రవి యాదవ్,రాములు, మల్లేష్,శంకర్, మధు,సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి

### -ఈటెల సతీమణి జమున

మల్కాజిగిరి,మార్చి04,(ప్రజా కలం ప్రతినిధి) కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని ఈసారి కేంద్రంలో బిజెపి 400 సీట్లు



సాధిస్తుందని మాజీ మంత్రి, బిజెపి నాయకులు ఈటెల రాజేందర్ సతీమణి జమున అన్నారు.సోమవారం మేడ్చల్ నియోజకవర్గం లోని నాగారం మున్సిపాలిటీ 4 వార్డు కౌన్సిలర్ శ్రీమతి బుద్ధవరం లక్ష్మీ వేణుగోపాల్ ఇంటికి జమున వెళ్లి కార్యకర్తలు, నాయకులతో సమావేశం అయ్యారు.ఈ సందర్భంగా వివిధ మహిళా సంఘాలు, నాయకులు కార్యకర్తలతో వారు మాట్లాడుతూ తెలంగాణ నుంచి అత్యధిక సీట్లు పార్లమెంటుకు గెలిచి మోడీని మరోసారి ప్రధానమంత్రి చేయాలని మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో ఈటెల రాజేందర్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.అలాగే ప్రతి యొక్క కార్యకర్త రాబోయే ఎన్నికల్లో ప్రతి ఇంటికి వెళ్లి ప్రతి ఓటరును కలిసి నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకు వచ్చిన సంక్షేమ పథకాలను తెలియజెప్పాలన్నారు.

## బాలాజీ లేఅవుట్ క్రికెట్ ప్రీమియం లీగ్ సీజన్ వన్ లో ట్రోఫీలను అందజేత

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్

బాలాజీ లేఅవుట్ క్రికెట్ ప్రీమియం లీగ్ సీజన్ వన్ లో ట్రోఫీలను ఎస్ పి ఆర్ గ్లోబల్ స్కూల్ చైర్మన్ సొంటిరెడ్డి పున్నారెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...విద్యార్థులకు విద్యాబుద్ధులతో పాటు




ఆట పాటలు కూడా ఎంతో ముఖ్యమన్నారు. విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని నింపుతూ క్రీడలను ప్రోత్సహిస్తుందన్నారు. ఇంత పెద్ద ఈవెంట్ ని ప్రోత్సహించిన బాలాజీ లేఅవుట్ సభ్యులకి ముఖ్యంగా ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లిన కృష్ణకి అభినందనలు తెలిపారు. కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలో ఇలాంటి క్రికెట్ లీగ్స్ ని ప్రారంభించి క్రీడలను ప్రోత్సహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు, విద్యార్థులు, బాలాజీ లేఅవుట్ సంక్షేమ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు పరీక్షలకు కావలసిన మెటీరియల్ అందజేత

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్

ప్రభుత్వ పాఠశాల చదువుకుంటున్న పేద విద్యార్థులకు పరీక్షలకు కావలసిన మెటీరియల్ హెల్పింగ్ హార్ట్స్ సొసైటీ అందజేశారు. సిద్ధనోళ్ల అనిత సంజీవరెడ్డి ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, గాజులరామారం పాఠశాలలో పదో తరగతి సింగల్ పేరెంట్స్ 12 మంది విద్యార్థులకు పరీక్షల కిట్ హెల్పింగ్ హార్ట్స్ సొసైటీ



అధ్యక్షులు తూటే విజయ్ కుమార్ అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు తాము చేసే సాయం చంద్రునికి నూలు పోగు వంటిదన్నారు. విద్యార్థులు మానసికంగా కుంగిపోగుకుండా శ్రద్ధగా చదివి పాఠశాలకు, తల్లి తండ్రులకు పేరు తేవాలని సూచించారు. ఈకార్యక్రమంలో దాత సిద్ధాంనోళ్ల సంజీవ రెడ్డికి సంస్థ అధ్యక్షులు విజయ్ కుమార్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సంజీవ రెడ్డికి వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సామాజిక వేత్త మధుబాబు చికిలే, సిద్దనోళ్ల అనిత సంజీవరెడ్డి , మణికంఠ, లాయక్, ప్రధానోపాధ్యాయులు అశోక్ రెడ్డి , ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.




## జగద్గిరిగుట్టలో ట్రాఫిక్ సమస్యలు తొలగించండి: సిపిఐ

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్

జగద్గిరిగుట్టలో నెలకొన్న ట్రాఫిక్ సమస్యలను వెంటనే తొలగించాలని సిపిఐ రాష్ట్ర నాయకులు కే.ఏసురత్నం అధికారులను డిమాండ్ చేశారు. సోమవారం CPI పార్టీ ఆధ్వర్యంలో జగద్గిరిగుట్ట చకలి ఐలమ్మ చౌరస్తా జగద్గిరిగుట్ట ఏరియాలో ట్రాఫిక్ సమస్య రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ సమస్య పరిష్కారం కొరకు రోడ్లు వెడల్పు చేయకుండా, గాజులరామారం సర్కిల్ మున్సిపల్ అధికారులు పట్టించుకోవడంలేదని ప్రజావాణిలో నిరసన తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... జగద్గిరిగుట్ట బస్టాండు మార్కెటు, ఇందిరమ్మ విగ్రహం, ఇరువైపులా దుకాణదారులు షాపుల ముందు షెడ్లు ఏర్పాటు చేసుకొని రోడ్డను కబ్జా చేసి వ్యాపారం కొనసాగించడంతో పాదాచార్యులు ఉదయం, సాయంకాలం సమయంలో ట్రాఫిక్ జామ్ తో వాహనదారులు చాలా ఇబ్బందులకు గురైతున్నారు. జగద్గిరిగుట్ట చివరి బస్టాండ్ లో గతంలో ట్రాఫిక్ జాము వల్ల జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ కు సంబంధించిన ఒక మహిళా కానిస్టేబుల్ రోడ్డు ప్రమాదంలోనే మరణించడం జరిగిందని గుర్తు చేశారు. చాలామంది పాదాచారులు ప్రమాదాల గురై గాయాలు పాలైన ఎవరికి చెప్పుకోవాలనో తెలియక రోడ్డుపైకి రావాలంటేనే భయపడుతున్నారన్నారు. ఇప్పటికైనా అధికారులు కళ్ళు తెరిచి రోడ్డుకు అడ్డంగా ఉన్న అక్రమాలు తొలగించి ప్రమాదాలు నుండి ట్రాఫిక్ సమస్యల ప్రజలను కాపాడాలని డిమాండ్ చేశారు. వారం రోజుల్లో వాటిని తొలగించి ఈసమస్యను పరిష్కరించకపోతే మున్సిపల్ ఆఫీసు ముందు నిరాహార దీక్ష చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో మేడ్చల్ జిల్లా మున్సిపల్ AITUC అధ్యక్షులు చర్లపల్లి రాములు, మేడ్చల్ జిల్లా AITUC సెక్రెటరీ వి.శ్రీనివాసులు, డి.బాబు, ఎండి. ఇమామ్ తదితరులు పాల్గొన్నారు.

## పేదింటి బిడ్డకు పెద్ద గౌరవం

### ప్రభుత్వం చేతుల మీదుగా నియామకం గురుకుల ఉపాధ్యాయురాలిగా జోగు నిర్మల

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్

పేదింటి బిడ్డకు పెద్ద గౌరవం సంతరించుకుంది. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గురుకుల నియామకాలలో ఆమె పడిన కష్టం విజయాన్ని వరించింది. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వం ఇటీవల నిరుద్యోగుల జీవితాలలో వెలుగులు నింపే దిశగా చేపట్టిన గురుకుల నియామకాలలో టిజిటి తెలుగు ఉపాధ్యాయురాలిగా, మేడ్చెల్ జిల్లా, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్టకు చెందిన జోగు నిర్మల, వైఫ్ఆఫ్ వెంకట నరసయ్య తన ప్రతిభను మెచ్చిన ప్రభుత్వం, సోమవారం ఎల్బీ స్టేడియంలో జోగు నిర్మలకు నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... నేను పడ్డ కష్టానికి ప్రతిఫలం దక్కిందని కాంగ్రెస్ ప్రభుత్వానికి రుణపడి ఉంటామని తెలిపారు. తన వంతు బాధ్యతగా గురుకులలో మంచి ఫలితాలు వచ్చే విధంగా చదువు నేర్పుతానని తెలిపారు.



## ఘనంగా సిరిపురం యాదయ్య కు నివాళులు అర్పించిన బీ సి మహాపాద యాత్ర యాత్రికులు



మహేశ్వరం మర్చి 04, (ప్రజా కలం)

బీ సి లు చట్ట సభలలో బీసీ వాటా సాధించే వరకు విశ్రామించ వద్దని పండుగ సాయాన్న స్మృతి స్థలం మిరగోని పల్లి నుండి సర్దార్ పాపన్న కీలా షాపూర్ వరకు జరుగుతున్న మహా పాద యాత్ర నాగారం లోని తెలంగాణ ఉద్యమ అమర వీరుడు సిరిపురం యాదయ్య సమాధిని సందర్శించి ఘనంగా నివాళులు అర్పిస్తున్న సందర్భంగా రాష్ట్ర బీ సీ నాయకులు సర్దార్ పుటం పురుషోత్తం రావు పటేల్ మాట్లాడుతూ సిరిపురం యాదయ్య లాంటి ఎందరో అమర వీరుల త్యాగలతో ఏర్పాటు అయినా తెలంగాణ సామాజిక తెలంగాణ గా మారలన్నారు. మహేశ్వరం మండల కేంద్రం కోళ్ల పడకల్ నుండి శంషాబాద్ వరకు పాద యాత్ర సాగుతుంది పాదయాత్రకు.... అమీర్ పేట మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు వాడికెల పాండు పటేల్ నాయకత్వం లో ఆవుల యాదయ్య పటేల్, ఇమ్మడి ప్రవీణ్ పటేల్, శంకరాయ్య పటేల్ లు రాజు గోల్లూరి స్వాగతం పలికారు పాద యాత్రలో తెలంగాణ హిందూ బీ సి మహా సభ అధ్యక్షులు బత్తుల సిద్దేశ్వర్ పటేల్, తెలంగాణ బీ సి సంక్షేమ సంఘం అధ్యక్షులు మేక పోతుల నరేందర్ గౌడ్, జాతీయ జె ఏ సి అధ్యక్షులు సాయిని నరేందర్ పులిగిరి క్షేత్రియ ఆవుల రామారావు పటేల్, తెప్ప అరుణ పటేల్,సింగారపు అరుణ, వెలుగు వనిత, ఘడిశే విమల, వనజ, వెలుగు వెన్నెల తదితరులు పాదయాత్ర లో పాల్గొన్నారు.

## దేవాలయ కమిటీ ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో పాల్గొన్న మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి



మహేశ్వరం, మార్చి 04, (ప్రజా కలం)

మహేశ్వరం నియోజకవర్గ పరిధిలో బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాలాపూర్ లోని శివాలయంలో నూతన కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, కార్పొరేటర్లు బండారి మనోహర్, నేనావత్ బాలు నాయక్, బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, ఎర్ర జైహింద్, బాలింగని జంగయ్య, నూతన కమిటీ సభ్యులు ఛైర్మన్ టేకుల శశిధర్ రెడ్డి, డైరెక్టర్లు ఇక్కే మాధవి శ్రీనివాస్, కళ్లెం శ్రీధర్ రెడ్డి, కొలన్ శ్రీనివాస్ రెడ్డి, పగడాల ఉమేశ్ నాయకులు పన్నాల రాజేందర్ రెడ్డి, టేకుల సుధాకర్ రెడ్డి, నరహరి గౌడ్, గండికోట యాదయ్య, లింగం, జి వెంకటాచరి తదితరులు పాల్గొన్నారు.



## నాణ్యతతో కూడిన రోడ్లను వేయాలి:రావుల శేషగిరి

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్

నాణ్యతతో కూడిన సిసి రోడ్లను వేయాలని గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి అన్నారు. సోమవారం కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం పరిధి భవానినగర్ లో నూతన సిసి రోడ్డు పనులను ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... అభివృద్ధి విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని, కొత్తదారులు అధికారులు సమన్వయంతో ముందుకు సాగాలని తెలిపారు. గాజులరామారం ప్రాంతంలో మురికివాడలే ఎక్కువగా ఉన్నాయని వాటిలో భవాని నగర్ సిసి రోడ్డు డ్రైనేజీ పనులు త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో టిఆర్ఎస్ డివిజన్ కార్యదర్శి నవాబ్ భాయ్, భవాని నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు గోపాలకృష్ణ, శేఖర్, వెంకట్ సాయి, కుమార్ స్వామీ, అలీ, శ్రీకాంత్ రెడ్డి, సంక్షేమ సంఘం కమిటీ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం గాజులరామారం భవానినగర్ పరిధిలో అనారోగ్యానికి గురైన జనరల్ సెక్రెటరీ దేవగౌడ్, ఫుడ్ ఇన్ఫెక్షన్ ఐన ఆదిశేషను ఆయన పరామర్శించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ జనరల్ సెక్రటరీ నవాబ్ బాయ్, గోపాలకృష్ణలు పాల్గొన్నారు.



## కండ్లకోయ IT పార్క్ శంకుస్థాపన వేదిక పరిశీలన

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్

మార్చి 9న కండ్లకోయ ఐటి పార్కును శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరవుతున్నారు. అక్కడ ఏర్పాట్లను



కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి జిల్లా అధ్యక్షుడు హర్షవర్ధన్ రెడ్డితో కలిసి పరిశీలించారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం, మేడ్చల్ నియోజకవర్గం కండ్లకోయలో బహుళ ప్రయోజనాలతో ఐటీ పార్కు శంఖుస్థాపన వేదిక ఏర్పాట్లను పరిశీలించారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి, అధికారులకు పలు సూచనలు చేశారు. ఈకార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు నర్సారెడ్డి భూపతి రెడ్డి, పున్నారెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ మలిపెద్ది శరత్ చంద్రారెడ్డి మరియు జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సాంప్రదాయాలను ప్రతి ఒక్కరు గౌరవించాలి

### అలా ఎలా అభివృద్ధికి తమ వంతు కృషి: పొన్నం ప్రభాకర్

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్

తెలంగాణ, సంస్కృతి సాంప్రదాయాలను ప్రతి ఒక్కరు గౌరవించాలని, ఆలయాల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ బహదూర్ పల్లి లో సోమవారం శ్రీ భ్రమరాంబ మల్లికార్జున కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రులు పొన్నం ప్రభాకర్, తీన్మార్ మల్లన్న లు విచ్చేసి స్వామివారి ప్రత్యేక



పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... టిఆర్ఎస్ నాయకులు చేస్తున్న దుష్ప్రచారలను కార్యకర్తలు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలకు కట్టుబడి ముందుకు సాగుతుందని వివరించారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ కార్యకర్తలు కష్టపడి ఇష్టంగా గెలుపు దిశగా ప్రయత్నించాలని సూచించారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్, OBC అధ్యక్షులు కుమార్ యాదవ్, AR సాధుయాదవ్ పొంగునూరు కిషోర్ రెడ్డి, D. రాహుల్, శ్రావణ్ కుమార్ కిరణ్ కుమార్, గ్రామ ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జంట సర్కిల్ పరిధిలో ప్రజావాణి కి సమస్యలు వెలువ

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్

ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సమస్యలతో పాటు టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్, పారిశుద్ధ సమస్యలపై ఫిర్యాదులు అందాయి. గాజులరామారం సర్కిల్ పరిధిలో 11 సమస్యలు వచ్చాయి. కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలో తొమ్మిది సమస్యలు ఫిర్యాదులు వచ్చాయి. ఇంజనీరింగ్ మూడు సమస్యలు, టౌన్ ప్లానింగ్ మూడు సమస్యలు వీధిలైట్లు ఏర్పాటుకై, భూగర్భ డ్రైనేజీ సమస్యపై ఫిర్యాదుల అందినట్లు గాజులరామారం కుత్బుల్లాపూర్ ఉప కమిషనర్లు తెలిపారు.




Printed, Published and owned by **Kalakonda Ramakrishna**, Printed at M/s. Swetha Offset Printers, H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State and Published from H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State, Editor: **Kalakonda Ramakrishna**, RNI. Regn.No. TELTEL/2010/33275, Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com